మార్గదర్శకులు
రూ॥ 120/-
పేజీలు: 130


నవచేతన పబ్లిషింగ్ హౌస్
ప్రతులకు:
నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ(నాగోల్),
హైదరాబాద్-68, ఫోన్: 29884454/53
Email ID: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
అబిడ్స్, బండ్లగూడ,
హిమాయత్‌నగర్ (హైదరాబాద్)
హన్మకొండ.

www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★★★★



మా ప్రభుత్వ రెండేళ్ల పాలనపై తీర్పు

03

సంపుటి 09, సంచిక: 23 | శుక్రవారం | 19-12-2025 | ఖమ్మం

Published from: Khammam, Hyderabad, Karimnagar, Mahabubnagar

పేజీలు: 12+8 | వెల రూ. 5.00



ప్రజాపక్షం
శుక్రవారం, 19 డిసెంబరు

# కాంగ్రెస్‌కు పల్లెల బాసట

గ్రామపంచాయతీ ఎన్నికల ఫలితాలు అధికార కాంగ్రెస్ పార్టీకి నవ్వోత్సాహాన్ని అందించాయి. శాసనసభ ఎన్నికల నుంచి మొదలైన కాంగ్రెస్ జైత్రయాత్ర లోక్‌సభ ఎన్నికలు, ఉప ఎన్నికల మీదుగా పల్లెసీమలకు చేరింది. మొత్తం 12,728 గ్రామపంచాయతీలకు నోటిఫికేషన్ విడుదలవగా, కోర్టు స్టే, నామినేషన్లు దాఖలు కాకపోవడం తదితర కారణాలతో సుమారు 33 గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవులకు ఎన్నికలు నిర్వహించలేదు. రాష్ట్రంలో మూడు దశలుగా జరిగిన ఎన్నికల్లో బుధవారం తుదిదశ ఫలితాలు వెలువడే సరికి పల్లె రాజకీయ ముఖచిత్రం స్పష్టమైంది. నిజానికి ఈ ఎన్నికలు పార్టీ రహితంగా, రాజకీయ పార్టీల ఎన్నికల చిహ్నాలు లేకుండా జరుగుతాయి. పచ్చటి గ్రామాలలో రాజకీయ చిచ్చు రగిలి, గ్రామాభివృద్ధికి ఆటంకాలు కలగవొద్దనే సదుద్దేశ్యంతో ఈ విధానాన్ని అమలు చేస్తున్నారు. ఆచరణలో మాత్రం పల్లె ఎన్నికలు సైతం రాజకీయ రంగు పులుముకున్నవి. పేరుకే పార్టీలకు అతీతమైనప్పటికీ, ఆయా పార్టీలు తమ పార్టీ తరఫున అభ్యర్థులను బరిలో పెట్టి, వారికి మద్దతుగా ప్రచారం చేస్తాయి. దీంతో ఏ అభ్యర్థి ఏ పార్టీయో ఊరందరికీ తెలిసిందే. ఆ లెక్కన చూస్తే సర్పంచ్‌గా ఎన్నికైన వారిలో కాంగ్రెస్ పార్టీ మద్దతుదారుల సంఖ్య 7 వేలు దాటింది. దానికి ఆ పార్టీ రెబెల్స్‌ను కలుపుకుంటే 8వేలకు దగ్గరలో ఉంది. ప్రతిపక్ష బిఆర్‌ఎస్ సమర్థించిన వారి సంఖ్య అందులో సగం అంటే 3500లుగా తేలింది. రాష్ట్రంలో తామే ప్రత్యామ్నాయమని హోరెత్తించిన బిజెపి 700 సంఖ్య దరిదాపుల్లోనే నిలిచిపోయింది.

ఫలితాలను పరికిస్తే కాంగ్రెస్ పార్టీ సగానికిపైగా(65 శాతం) సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకొని స్పష్టమైన ఆధిక్యతను ప్రదర్శించింది. రెండేళ్ల కాంగ్రెస్ పరిపాలనకు గ్రామీణ తెలంగాణ ఆమోదముద్ర లభించినట్లయింది. అంతకుముందు పదేళ్ల క్రితం కింది స్థాయి వరకు నాటి అధికార పక్షం బిఆర్‌ఎస్ ఒలుచుకొని పోయిన గాయాలతో విలవిలలాడిన కాంగ్రెస్ పార్టీకి తాజా ఎన్నికల ఫలితాలు క్షేత్రస్థాయిలో జవసత్వాలు ఇచ్చాయి. పునాదిస్థాయి వరకు పదవులు దక్కడం ద్వారా పార్టీకి నిర్మాణాన్ని ఏర్పరిచాయి ఈ ఎన్నికలు. అన్నిటికి మించి ప్రభుత్వానికి నేతృత్వం వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని సుస్థిరపరచడమే కాకుండా, పార్టీలో, ప్రభుత్వంలో ఆయన పట్టును మరింత పెంచాయి. సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం తరువాత అన్ని ఎన్నికల్లో గణనీయమైన విజయాలను నమోదు చేసుకుంటూ ముందుకు సాగుతోంది. లోక్‌సభ ఎన్నికల్లో సగం స్థానాలు, ఎంఎల్‌సి ఎన్నికల్లో విజయాలు, సికిందరాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో గెలుపు, అన్నిటికి మించి తాజాగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో 51 శాతంతో ఘన విజయం సాధించింది హస్తం పార్టీ. ఆ వెలుతురులోనే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సైతం మంచి విజయాన్ని దక్కించుకుంది. ఒక దశలో గ్రామాలలో తీవ్ర వ్యతిరేకత ఉందని ప్రతిపక్షం చేసిన సోషల్ మీడియా ప్రచారం నిజమేమోనని సందేహాలు ఫలితాలు పటాపంచలు చేశాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అందించిన మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 2 లక్షల రైతు రుణమాఫీ, రైతు భరోసా పెంపు, సన్నబియ్యంకు రూ.500 బోనస్, రేషన్ కార్డులపై ఉచితంగా సన్నబియ్యం వంటి సంక్షేమ పథకాలు సామాన్యులు గుర్తించారు. అందుకే గ్రామసీమలో ఓట్ల వర్షం కురిపించారు. ఈ ప్రభుత్వం మిగిలిన హామీలను కూడా అమలు చేస్తుందనే విశ్వాసం కలిగించటంతో పాటు, ప్రభుత్వంపై బాధ్యతను మోపిన ఫలితాలివి.

బిఆర్‌ఎస్ విషయానికి వస్తే మొత్తం పల్లెల్లో పావు వంతుకు కొంచెం ఎక్కువ సర్పంచ్ స్థానాలను దక్కించుకుంది. ఇది మంచి విజయమే. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షానికి సముచిత స్థానం ముందొలనే ఓటరు మహాశయుని ఆకాంక్ష ఇందులో వ్యక్తమైంది. అయితే, కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ సర్పంచ్ సీట్లు రావడాన్ని గుర్తించ నిరాకరిస్తుంది బిఆర్‌ఎస్. పంచాయతీ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీ పతనానికి నాంది పలికాయని బుకాయిస్తున్న బిఆర్‌ఎస్ ముఖ్య నేతల తీరు విడ్డూరంగా ఉంది. దశాబ్దకాలం అధికారాన్ని అనుభవించిన పార్టీ అతిశయోక్తితనం సహేతుకం కాదు. లోక్‌సభ ఎన్నికల్లో ఒక్క సీటు దక్కక ప్రతిపక్ష పాత్రను బిజెపికి కోల్పోతుందేమోనని సందేహాలు ముప్పిరిగొన్నాయి. తదనుగుణంగా ఎంఎల్‌సి ఎన్నికల్లో పోటీ చేయపోవడం, రెండు అసెంబ్లీ స్థానాలను కోల్పోవడంతో బిఆర్‌ఎస్ శ్రేణుల స్థయిర్యాన్ని దెబ్బతీసాయి. పంచాయతీ ఎన్నికల్లో ఆ పార్టీ రెండవ స్థానం దక్కించుకోవడమే కాకుండా, అన్ని జిల్లాల్లో క్యాడర్‌ను నిలుపుకున్న దాఖలాలు కనిపించాయి. గులాబీ పార్టీకి ఇది సానుకూల పరిణామమే. ఆ పార్టీ ద్వితీయ స్థానానికి ప్రస్తుతానికి ఢోకాలేదని పల్లె ఓటరు తీర్పు చెబుతోంది.

తామే ప్రత్యామ్నాయమంటూ హడావుడి చేసిన బిజెపికి పంచాయతీ ఎన్నికల్లో ఆశాజనక ఫలితాలేమి కనిపించలేదు. లోక్‌సభ ఎన్నికల్లో 8 స్థానాలు దక్కించుకోవడమే కాకుండా, గ్రాడ్యుయేట్, టీచర్ ఎంఎల్‌సి సీట్లలో విజయం సాధించి జోరు మీదున్న ఆ పార్టీని గ్రామీణులు ఆదరించలేదు. బిజెపి పట్టణ ప్రాంత పార్టీనే అనే నానుడిని రుజువు చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్నప్పటికీ రాష్ట్రానికి గుర్తించే స్థాయిలో పెద్దగా చేసిందేమి లేదనే భావన బిజెపిపై ప్రజల్లో నెలకొంది. దానికి తోడు ఆ పార్టీ అంతర్గత విభేదాలతో, పాత, కొత్త నాయకుల మధ్య సమన్వయ లేమితో కొట్టుమిట్టాడుతుంది. ఇటీవల తెలంగాణ బిజెపి ఎంపిలతో ఢిల్లీలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వారి తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు వార్తలొచ్చాయి. 1982లో పుట్టిన బిజెపికి, ఆ తరవాత వచ్చిన మొదటి ఎన్నికల్లో కేవలం రెండు చోట్ల విజయం దక్కిందని, అందులో గుజరాత్‌లోని ఒకటి, తెలంగాణలోని హన్మకొండ మరొకటని ఆయన గుర్తు చేశారు. ఇప్పుడు గుజరాత్‌లో బిజెపి ఎలాగుంది? తెలంగాణలో పరిస్థితి ఎలా ఉంది? ప్రశ్నించినట్లు వార్తలు వచ్చాయి. కేవలం మతాన్ని నమ్ముకొనే ఎన్నికల్లో విజయం సాధించాలనుకుంటే తెలంగాణలో సాధ్యం కాదని ఓటర్లు స్పష్టం చేశారు.

ఇక వామపక్షాల విషయానికొస్తే, సిపిఐ గతం కంటే ఈసారి తన సంఖ్యాబలాన్ని మెరుగుపరుచుకుంది. దాదాపు 90 సర్పంచ్ స్థానాలలో విజయబావుటాను ఎగురవేసింది. కాంగ్రెస్‌తో మిత్రపక్షంగా ఉన్నప్పటికీ, గెలిచిన అనేక చోట్ల ఆ పార్టీ వారే ప్రత్యర్థులుగా ఉన్నారు. అనేక స్థానాలలో సొంత బలం మీదనే గెలుపొందింది సిపిఐ. మరో వామపక్ష పార్టీ కొన్ని చోట్ల బిఆర్‌ఎస్ సహకారంతో పోటీ చేసిన సిపిఐ(ఎం) 80కిపైగా సీట్లలో, సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ 16 చోట్ల విజయం సాధించినట్లు ఆ పార్టీలు ప్రకటించుకున్నాయి. రాజకీయంగా ఈ సంఖ్య తక్కువే. ఏది ఏమైనప్పటికీ సర్పంచ్ ఎన్నికలకు ఒక అభ్యర్థి రూ.17 కోట్లు ఖర్చు చేశారని, ఒక ఓటు ఓటరుకు రూ.35వేలు చొప్పున పంచారని అనే వార్తల మధ్య ఇవి చీకట్లో చిరుదీపాలే. ధనం, మద్యం తీవ్ర ప్రభావంతో జరిగిన ఎన్నికల్లో వామపక్షాలు మిణుగురులా మిణమిణుకుమంటూ మెరిసాయి.

# నియంత్రణ కోల్పోయిన ప్రజాస్వామ్యం

మన దేశంలో ప్రస్తుతం నెలకొన్న ఎన్నికల సంస్కరణల చర్చ ఒక బృహత్తర సందిగ్ధతకు దారితీస్తోంది. 'ఒకే దేశం–ఒకే ఎన్నిక' వంటి పరిపాలన సంస్కరణలు ఒకవైపు; ఎన్నికల్లో క్రిమినల్ నేపథ్యం ఉన్నవారు, కార్పొరేట్ ధన బలం పెరుగుతున్న ఆధిపత్యంపై చట్టపరమైన చర్యల ఆవశ్యకత మరోవైపు ఈ రెండు కీలక అంశాలపై కేంద్రం తీసుకుంటున్న, తీసుకోవాల్సిన నిర్ణయాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రాంతీయ పార్టీలు, సామాన్య పౌరుల్లో తీవ్ర ఆందోళన, గందరగోళం నెలకొంది. కేంద్ర ప్రభుత్వం ముందుకు తెస్తున్న 'ఒకే దేశం–ఒకే ఎన్నిక' ప్రతిపాదనకు ప్రధానంగా వ్యతిరేకత వస్తున్నది దాని లక్ష్యం గురించి కాదు, అది అమలు చేయబోయే విధానంపైనే. దేశం యొక్క ఫెడరల్ నిర్మాణాన్ని, సమాఖ్య స్ఫూర్తిని ఈ సంస్కరణ ఏ విధంగా ప్రభావితం చేస్తుందనే విషయంలో రాష్ట్రాలు, ముఖ్యంగా ప్రాంతీయ పార్టీలు పాలక పక్షంపై విశ్వాసం ఉంచలేకపోతున్నాయి. ఒకవైపు ఈ సంస్కరణను సమర్థంగా అమలు చేయాలంటే రాజ్యాంగంలోని అధికరణ 368 ప్రకారం కనీసం సగం రాష్ట్రాల అసెంబ్లీల ఆమోద తీర్మానం తప్పనిసరి అని రాజ్యాంగ నిపుణులు వాదిస్తుండగా, కేంద్రం మాత్రం రాష్ట్రాల పాత్రను తగ్గించి, కేవలం పార్లమెంటరీ మార్గంలోనే ముందుకు వెళ్లాలని చూస్తుండటం గమనార్హం. దీనితో తమ హక్కులకు భంగం వాటిల్లే అవకాశం ఉందని, రాష్ట్రాల నమ్మిక లేని ఈ మార్పు నియంతృత్వ పోకడలకు దారి తీసే అవకాశం ఉందని విపక్ష పాలిత రాష్ట్రాలు భయపడుతున్నాయి. మరో వైపు, దేశ ఆర్థిక, సామాజిక విధానాలను శాసిస్తున్న మరో ప్రమాదం రాజకీయాల్లో క్రిమినల్, కార్పొరేట్ శక్తుల జోక్యం. క్రిమినల్ నేపథ్యం ఉన్న వ్యక్తులను ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధించే విషయంలో కోర్టు కఠిన చట్టాలను కోరినా, రాజకీయ పార్టీల అవశ్యకత ఉన్నప్పటికీ, కేవలం శిక్ష పడిన వారికి మాత్రమే అనర్హత విధించే ప్రస్తుత చట్టాన్ని మార్చడంలో పాలక పక్షాలు చిత్తశుద్ధిపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

పేటెంట్ పార్టీ, కార్పొరేట్ ధనబలం ప్రభావం కారణంగా దేశ ఆర్థిక విధానాలు కేవలం అగ్రశ్రేణి కంపెనీలకు అనుకూలంగా మారుతున్నాయనే భావన మెజారిటీ పౌరుల్లో బలంగా ఉంది. అజ్ఞాత ఎలక్టోరల్ బాండ్స్ ద్వారా నిధుల ప్రవాహంపై పూర్తి పారదర్శకత లేకపోవడం, మరియు కంపెనీల విరాళాలపై సరైన పరిమితులు లేకపోవడం వలన, సామాన్య ప్రజల సమస్యలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం పట్ల ప్రభుత్వాల దృష్టి సారించడం లేదనే ఆందోళన ఉంది. ఎన్నికల ప్రక్రియలో ధనబలం, క్రిమినల్ బలం రాజ్యమేలడం వలన, విధాన నిర్ణయాలు సామాన్య పౌరుడికి ప్రయోజనం చేకూర్చడానికి బదులుగా, కేవలం అగ్రశ్రేణి వర్గాల ప్రయోజనాలను మాత్రమే పరిరక్షించే విధంగా వక్రీకరించబడుతున్నాయి. ప్రజలకు అనుకూలమైన చట్టాలు రూపొందించాల్సిన చట్టసభలు, తమ నేర నేపథ్యాన్ని దాచుకోవడానికి లేదా కార్పొరేట్ లాభాలను పెంచడానికి ఉపయోగపడే వేదికలుగా మారితే, ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజల విశ్వాసం పూర్తిగా సన్నగిల్లుతుంది. సామాన్య పౌరుల నుంచి, క్షేత్రస్థాయి నుంచి వచ్చిన నాయకులకు చట్టసభల్లో స్థానం కల్పించడం దాదాపు అసాధ్యమయ్యే పరిస్థితులు నెలకొంటున్నాయి. సరైన అధ్యయనం జరిగి, సమ్మిళిత అభివృద్ధికి మార్గం సుగమం అయ్యేందుకు పారదర్శక ఎన్నికల వ్యవస్థ అవసరమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. 'ఒకే దేశం ఒకే ఎన్నిక' అనే పరిపాలనాపరమైన చర్చకే పరిమితం కాకుండా, క్రిమినల్, కార్పొరేట్ శక్తుల ప్రభావానికి వ్యతిరేకంగా పటిష్టమైన చట్టాన్ని తీసుకురావడం ద్వారా దేశంలో నిజమైన రాజకీయ శుద్ధికి మార్గం సుగమం చేయాలనే ఒత్తిడి పెరుగుతోంది.

వి.బి

# పల్లెపై పట్టు బిగించిన రేవంత్ రెడ్డి !



ఎస్.కె.జకీర్

'పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పుతో కాంగ్రెస్ పార్టీ పతనం ప్రారంభమైంది అన్నారు. కాంగ్రెస్ పార్టీ రానున్న ప్రతి ఎన్నికల్లో మరింత పతనం కాక తప్పదు'' అని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ డిసెంబర్ 17న అన్నారు. అలా అనకపోతే ఆశ్చర్యపోవాలి. అంటే ఆశ్చర్యమేముంది? గ్రామపంచాయతీలకు మూడు దశ ల్లో జరిగిన ఎన్నికల్లో 64 శాతానికి పైగా కాంగ్రెస్ పార్టీ గెల్చుకున్నది. 7093 పంచాయతీలను కాంగ్రెస్, 3488 పంచాయతీలను బిఆర్‌ఎస్, 699 బిజెపి, 90 సిపిఐ,75 సిపిఎం,1264 పంచాయితీలను ఇండిపెండెంట్ అభ్యర్థులు గెల్చుకున్నారు. వారిలో 80 శాతానికి పైగా తమ పార్టీ రెబెల్స్ ఉన్నట్టు కాంగ్రెస్ పార్టీ చెబుతున్నది. ఇక కాంగ్రెస్ పార్టీ పతనానికి సంబంధించిన సంకేతాలు ఎక్కడున్నాయో కెటిఆర్‌కు మాత్రమే తెలిసి ఉండాలి. 7093 పంచాయితీలు కాంగ్రెస్ కైవసం చేసుకోవడంతో ఆ పార్టీ పతనం ప్రారంభమైనట్లు ఎలా నిర్ధారణకు రాగలం.

ఏనాటికైనా తెలంగాణ ప్రజల పక్షాన నిలబడి కొట్లాడేది భారత రాష్ట్ర సమితినే. కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగాన్ని, బల ప్రయోగాన్ని, హింసను ఎదుర్కొని భారీగా పంచాయతీలను మా పార్టీకి కట్టపెట్టారు. ఇది సామాన్య విజయం కాదు. చరిత్రలో నిలిచిపోయే పోరాటం అని కెటిఆర్ పేర్కొన్నారు. ''పంచాయతీ ఫలితాల తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ముచ్చెమటలు పట్టాయి. పంచాయతీ ఎన్నికలు అధికార పక్షానికి ఏకపక్షంగా ఉంటాయి. ముఖ్యమంత్రి కాలికి బలపం కట్టుకుని తిరిగినా, మంత్రులు మోహరించినా సగం సీట్లు సాధించడానికి కాంగ్రెస్ తంటాలు పడింది. అధికార పార్టీ ఇంత తక్కువ స్థానాలకు పరిమితం కావడం, ప్రధాన ప్రతిపక్షం ఇన్ని పంచాయతీలు గెలవడం చరిత్రలో లేదు. ఇది కాంగ్రెస్ పార్టీ మోసాలు, వైఫల్యాలపై తెలంగాణ పల్లె మోగించిన జంగ్ సైరన్ అని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నారు. 3488 గ్రామ పంచాయితీ లు బిఆర్‌ఎస్ గెల్చుకోవడంతో రేవంత్ రెడ్డికి ముచ్చెమటలు పట్టడం ఏమిటో అర్థం కాదు.

కెటిఆర్ నియోజకవర్గం ఉన్న సిరిసిల్ల జిల్లాలో బిఆర్‌ఎస్ పార్టీ ఆధిక్యత సాధించింది. తొలి,మలి దశ ఎన్నికల్లో కాంగ్రెస్ ఆధిక్యంలో ఉన్న సంగతి తెలిసిందే. మూడో విడతకు వచ్చేసరికి బిఆర్‌ఎస్ ఎక్కువ సీట్లు గెలుచుకుంది. మూడో విడతలో బిఆర్‌ఎస్ ఎక్కువగా సీట్లు గెలుచుకున్న జిల్లాల్లో ఆదిలాబాద్, మెదక్, గద్వాల జిల్లాలున్నాయు. కెసిఆర్, హరీశ్ ప్రాతినిధ్యం వహిస్తున్న సిద్దిపేట జిల్లాలో తొలి రెండు విడతల్లో బిఆర్‌ఎస్ ఆధిక్యాన్ని ప్రదర్శించింది. మూడో విడతలో మాత్రం కాంగ్రెస్ ఆధిక్యం సాధించింది. పంచాయతీ ఎన్నికలను సిఎం రేవంత్‌రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులూ ఈ ఎన్నికలపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టి పనిచేశారు. పంచాయతీలు ఏకగ్రీవం కావడంలోనూ అభ్యర్థులకు అన్ని రకాలుగా సహకరించారు. సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు సరిగా చేరాలంటే అధికార పార్టీ అభ్యర్థి గెలిస్తేనే మంచిదన్న ప్రచారం గ్రామాల్లో జోరుగా నడిచింది. అంతిమంగా కాంగ్రెస్ వ్యూహం ఫలించి అత్యధిక స్థానాలను దక్కించుకోగలిగింది. ఇటీవలి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు, తాజాగా పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయాలతో సిఎం రేవంత్ గ్రాఫ్ పెరిగి పోయింది.

అధికార కాంగ్రెస్ పార్టీ కంటే చాలా తక్కువ సీట్లే వచ్చినా పంచాయతీ ఎన్నికలు బిఆర్‌ఎస్‌కు ఊరటను కలిగించాయి. 2023 అసెంబ్లీ ఎన్నికల నుంచి వరుసగా ఎన్నికల్లో ఓటమిపాలవుతూ వస్తున్న బిఆర్‌ఎస్‌కు ఉపశమనం లభించినట్లయింది. కెసిఆర్ కుటుంబ కలహాలు పరాకాష్టకు చేరుకున్న నేపథ్యంలోనూ పంచాయితీ ఫలితాలు ఆ పార్టీకి ఆత్మ విశ్వాసాన్ని నింపాయి. లోక్‌సభ ఎన్నికల్లో సున్నా సీట్లు వచ్చి, ఉప ఎన్నికల్లో సిట్టింగ్ సీట్లు కోల్పోయిన నేపథ్యంలో పంచాయతీ ఎన్నికల్లో 27.4 శాతం సీట్లను గెలుచుకోవడం గొప్ప విషయమే. క్షేత్రస్థాయిలో బిఆర్‌ఎస్ తన ఉనికిని చాటుకున్నట్టయింది. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధానంగా గ్రామీణ నియోజకవర్గాల్లోనే దెబ్బతిన్న బిఆర్‌ఎస్ పార్టీ ఆశించిన రీతిలో ఇంకా గ్రామాల్లో పుంజుకోలేదని పంచాయతీ ఎన్నికల ఫలితాలు నిరూపిస్తున్నాయి. బిజెపి..మూడు విడతల్లోనూ కలిపి 5.5శాతం సీట్లను దక్కించుకుంది.

సన్నబియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, మహిళల ఉచిత ప్రయాణం వంటి కార్యక్రమాలు ఇప్పటికే రేవంత్ రెడ్డి ఖాతాలో చేరిపోయాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్‌ఎస్, బిజెపిలకు ఎలాంటి అస్త్రాలూ లేవు. నిరాయుధంగానే ఆ రెండు పార్టీలు రేవంత్‌తో తలపడినట్లు కనిపించింది. కాంగ్రెస్ ప్రభుత్వం పైనా, సిఎం.రేవంత్ రెడ్డి పైనా 'వ్యతిరేకత' ఉన్నట్టుగా కెసిఆర్ పార్టీ చేస్తున్న ప్రచారానికి ఎలాంటి మైలేజీ రాకపోగా చాలా ప్రాంతాల్లో పరిస్థితులు రివర్స్‌లో ఉన్నాయి. ఏమి చెప్పుకొని ప్రజల ఓట్లు అడగాలో బిఆర్‌ఎస్ పండితులకు తోచడం లేదు. రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా జరిపే ప్రచారమే తమ ప్రధాన ఆయుధంగా ఆ పార్టీ భావిస్తోంది. వాస్తవంగా చూస్తే అది వర్కవుట్ అయ్యేలా లేదు. పలు వ్యవహారాల్లో 'తప్పటడుగులు' వేస్తూ, నకిలీ ప్రచారం చేస్తూ, కోర్టులకు వెడుతున్న దృశ్యాలు చూస్తున్నాం. కెసిఆర్ పార్టీపై రేవంత్ రెడ్డి కనిపించని 'ముష్టిఘాతాలు' కురిపిస్తున్నారు. గాయాలు కనిపించడం లేదు కానీ నొప్పి భరింపరాకుండా ఉన్నది. బయటకు కక్కలేరు. లోపలికి మింగలేరు. రేవంత్ రెడ్డికి ఉన్న జనాకర్షణ, పార్టీ ఓటు బ్యాంకు, సంక్షేమ కార్యక్రమాల ఓటు బ్యాంకుతో పాటు, ఆయన ఎత్తుగడలు, వ్యూహరచన స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం లభించడానికి కారణాలుగా విశ్లేషణలు వస్తున్నాయి.

''ఎవరైనా గొప్ప వ్యక్తి అడుగుజాడల్లో నడవవద్దు. అతన్ని అధిగమించాలంటే మీరు రెండింతలు కష్టపడాలి. పైగా ఎంత చెమటోడ్చినా చివరకు అనుకరణ అంటారు. గొప్ప పేరు సాధించడానికి కొత్త పుంతలు తొక్కాలి. అది అరుదైన నైపుణ్యం. మీరు ప్రత్యేక గుర్తింపు పొందాలంటే కొత్త దారుల్లో నడవండి. అదివరకు ఆ దారుల్లో ఎవరూ ప్రయాణించి ఉండకపోవచ్చు. అనువుగా లేకపోయినా కొత్త మార్గాలు అన్వేషించి వాటిలో ప్రయాణించడమే మేలు'' అని 1601–1658 కాలానికి చెందిన తత్వవేత్త బాలస్తర్ గ్రేషియన్ అన్నాడు. సరిగా ఆయన చెప్పినట్టుగానే సాహసోపేతమైన, సంక్లిష్ట దారుల్లో ప్రయాణించడానికి సిద్ధపడినట్టుగా రేవంత్ రెడ్డి కార్యకలాపాలు కనిపిస్తున్నవి. ఫ్యూచర్ సిటీ, హైడ్రా,మూసీ ప్రాజెక్టులు, స్కిల్ యూనివర్సిటీ, ఉద్యోగాల భర్తీ వంటి నిర్ణయాలన్నీ తక్షణ ఫలితాలు ఇవ్వకపోవచ్చు. హైడ్రా వంటి అంశాల్లో వ్యతిరేకతను కూడా ఎదుర్కొన్నారు. అయినా ముఖ్యమంత్రి అడ్డంకులను లెక్కచేయకుండా ముందుకు వెడుతున్నట్టు ఆయన వైఖరి కనిపిస్తున్నది. అలాగే తెలంగాణ ప్రజలు దిగ్భ్రాంతికి గురయ్యేలా గ్లోబల్ సమ్మిట్ నిర్వహించి 6 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులపై ఒప్పందాలు చేసుకోవడం రేవంత్ సక్సెస్ గ్రాఫ్‌ను పెంచుతున్నది.






'స్కిల్ యూనివర్సిటీ', 'సామాజిక న్యాయం' ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక బ్రాండ్ ఇమేజ్ తీసుకువచ్చే అవకాశాలున్నట్టు పరిశీలకులు భావిస్తున్నారు. మొదట్లో హైడ్రా, మూసీ సుందరీకరణ, ఇతర అనేక విషయాలు తెరపైకి వచ్చినా 'కులగణన'తో ప్రతిపక్షాలను ఆత్మరక్షణలో పడవేశారు. ''మాజిక న్యాయం' ఆయన బ్రాండ్ అవుతుందని పరిశీలకులు అంటున్నారు. ఎందుకంటే ఇదేమి ఆషామాషీ వ్యవహారం కాదు. ఒక తేనె తుట్టెను కదిపి సంచలనం సృష్టించారు. రెడ్డి సామాజికవర్గ ముఖ్యమంత్రి ఇలాంటి ఎత్తుగడ వేస్తారని సహజంగా ఎవరూ ఊహించరు. కేంద్రమంత్రి బండి సంజయ్ ఆరోపిస్తున్నట్టు 'అర్బన్ నక్సల్స్' సలహాలు ఏవైనా రేవంత్ తీసుకుంటున్నారేమో మనకు తెలియదు. అయితే సామాజిక న్యాయం అన్నది ముమ్మాటికీ 'క్షిపణి'. ఇక 'స్కిల్ యూనివర్సిటీ' ఏర్పాటు సృజనాత్మక ఆలోచన. ఇది కార్యరూపం దాల్చితే, తప్పనిసరిగా దేశానికి రోల్ మోడల్ అయ్యే చాన్సు ఉన్నది. కొత్తగూడెంలో మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరిట ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడం రేవంత్ ఖాతాలో మరచిపోరానిది. తెలుగు రాష్ట్రాలలో ఎన్టీఆర్, చంద్రబాబు, వై.ఎస్, కెసిఆర్ తర్వాత ఆ స్థాయి బ్రాండ్ ఇమేజ్ కోసం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ప్రజా నాయకుడిగా ఎన్టీఆర్, పాలనదక్షునిగా చంద్రబాబు, మాస్ లీడర్‌గా డాక్టర్ వైఎస్, తెలంగాణ నిర్మాతగా కెసిఆర్ గుర్తింపు పొందారు. ఎవరి ఇమేజ్ వారు సొంతం చేసుకున్నారు. ఎవరి పాలనా శైలి వారిదే. ఆ నలుగురిలో అందరూ బలశాలులే.

కెసిఆర్ హయాంలో లక్షలాది ఎకరాల భూములను నాటి అధికార పార్టీ నాయకుల అండదండలతో స్వాహా చేసిన ఆరోపణలు వెల్లువెత్తుతున్నవి. ఈ ఆరోపణలను బిఆర్‌ఎస్ బహిష్కృత నాయకురాలు కవిత గట్టిగా సమర్థిస్తున్నారు. తమ పార్టీ అధికారంలో ఉన్న కాలంలో బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు జరిపిన అవినీతి, భూ దందాలన్నీ ఆమె బయటపెడుతున్నారు. కెసిఆర్ హయాంలో 'ధరణి' పేరిట జరిగిన లూటీ అంతులేనిది. ''చెరువుల భూముల కబ్జాదారులను వదిలేది లేదు. మా కుటుంబ సభ్యులైనా, సొంత పార్టీ వారైనా, విఐపిలయినా ఎఫ్.టి.ఎల్ లేదా బఫర్ జోన్‌లో కట్టడాలు నిర్మిస్తే కూల్చక తప్పదు'' అని హైడ్రా ఏర్పాటు ప్రకటన వేళ సి.ఎం.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ''భగవద్గీత స్ఫూర్తితో నేను ఈ కార్యక్రమానికి పూనుకున్నా'' అని కూడా సిఎం అన్నారు.

''బిఆర్‌ఎస్ పార్టీకి చరిత్ర ఉంది గానీ భవిష్యత్తు లేదు'' అని సిఎం రేవంత్ రెడ్డి ఒక సందర్భంలో వ్యాఖ్యానించారు. అయితే అందరూ ఊహించినట్టుగా బిఆర్‌ఎస్ పార్టీ ఓటమి షాక్ నుంచి తేరుకున్నట్టు కనిపిస్తోంది. ప్రజల్లో కెసిఆర్ హయాంలో అమలైన సంక్షేమ కార్యక్రమాలు బలంగా పాతుకుపోయాయి. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి, అప్పులు, ప్రతి నెలా 6,500 కోట్ల వడ్డీ కింద చెల్లించవలసి రావడం... ఇవేవీ జనానికి అవసరం లేని విషయాలు. తమకు ఇదివరకు అందించిన పథకాలు తమకు రావలసిందేనన్నది జనం టాక్.

# విపక్షాల గొంతునొక్కి.. 'గాంధీ' పేరు తీసివేసి..



చాడ వెంకటరెడ్డి
సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు

విపక్షాల గొంతు నొక్కి పార్లమెంటులో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి పేరు మార్చి బిల్లును ఆమోదింప చేసుకున్నది బిజెపి ఎన్‌డిఎ ప్రభుత్వం. ప్రతిపక్షాల పట్ల ఎన్‌డిఎ ప్రభుత్వానికి ఉన్న గౌరవాన్ని పార్లమెంట్ సాక్షిగా అద్దం పడుతున్నది. వామ పక్షాలు, రైతు కూలి సంఘాలు పోరాటాలు చేసి ఆనాడు 2005 సంవత్సరంలో గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యుపిఎ 1 కాలంలో అమలు చేయడం జరిగింది. దీనివలన గ్రామీణ ప్రాంతంలో ఉన్న వ్యవసాయ కూలీలకు కనీసం వంద రోజులు పని కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నది. ఈ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి 2009 సంవత్సరంలో జాతిపిత మహాత్మా గాంధీ పేరును పెట్టి చట్టం చేశారు. ఆనాటి నుండి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అని పిలవడం జరుగుతుంది.

బిజెపి మహాత్మా గాంధీ మీద ఉన్న కోపంతో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి వికసిత భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ అండ్ ఆజీవికా మిషన్ గ్రామీణ్ బిల్లును తీసుకురావడం జరిగింది. బిజెపి ప్రభుత్వంలో ఉన్న ఎన్‌డిఎ భాగస్వామ్య పక్షాలు అందరూ మహాత్మా గాంధీ పేరు నచ్చని వారు కాదు. నరేంద్ర మోదీ అనుసరిస్తున్న విధానాలను, మహాత్మా గాంధీ పట్ల ఉన్న వ్యతిరేకతను వారు ఖండించాల్సింది. ప్రభుత్వంలో ఉన్న భాగస్వామ్యులు ప్రజా ఉద్యమాల కోసం పోరాడుతున్న ప్రతిపక్షాల పట్ల కూడా ఆలోచన చేయాలి. మహాత్మా గాంధీ అంటే భారతదేశంలో అభిమానించేవారు ఉన్నారు. ఆయనను ఒక దేవుడులా కొలిచే వారు ఉన్నారు. ప్రపంచ దేశాలలో మహాత్మా గాంధీ పేరు తెలియని వారు లేరు. అయితే మహాత్మా గాంధీ పేరు చరిత్రలో నిలిచిపోవడం బిజెపికి ఇష్టంలేదు. మహాత్మా గాంధీని చంపిన గాడ్సేను కీర్తిస్తున్నారు.

ఈ పథకం కింద 15.99 కోట్లమంది దేశవ్యాప్తంగా ఉపాధి పొందుతున్నారు. కేంద్ర ప్రభుత్వం 2024 సంవత్సరానికి రూ. 86,000 కోట్లు కేటాయించింది. 2014 సంవత్సరంలో, అప్పటి కాంగ్రెస్ నేతృత్వంలోని యుపిఎ ప్రభుత్వం హయాంలో ఈ పథకానికి రూ.34వేల కోట్లు కేటాయించింది. 4.36 కోట్ల మంది గ్రామీణ కూలీలు పని చేశారు. పెరుగుతున్న దేశ ద్రవ్య సూచిక ప్రకారం ఇప్పుడు ఇంకా ఎక్కువ కేటాయించవలసి ఉండేది. అయితే కేటాయించిన నిధులు ఖర్చు చేయడం లేదనేది మరో వాదన. జనాభా పెరుగుదలకు అనుగుణం గా పథకానికి నిధులు కేటాయించకపోగా పనిముట్లు, వసతులలో కోతలు విధించారు.

కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన ఈ చట్టంలో వంద రోజులు పని కల్పించినప్పుడు 90 శాతం ఖర్చు కేంద్ర భరించే విధంగా 10 శాతం ఖర్చు రాష్ట్ర ప్రభుత్వాలు భరించేదిగా ఉంది. పని కల్పించే రోజులను 125 రోజులు పెంచినట్టయితే అందులో కేంద్రం 60 శాతం ఖర్చు భరిస్తే రాష్ట్రాలు 40 శాతం భరించాలంట! అంటే, కేంద్రం ఈ పథకంపై ఖర్చులు పెట్టకుండా రాష్ట్రాలపై మోపే చర్యగా భావించవచ్చు. ఇప్పటికే గ్రామీణ ఉపాధి హామీ పథకం బిజెపి ఎన్‌డిఎ ప్రభుత్వం అధికారంలో వచ్చిన నాటి నుండి అరకొర నిధులు కేటాయిస్తూ పథకాన్ని నీరుగారుస్తుంది. అసలు విషయం పేరు మార్చడం కాదు ఆ పథకాన్ని మార్చే పద్ధతులలో కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తుంది. అనేక రోడ్లు, రైల్వే స్టేషన్‌లు, వీధుల పేర్లు మార్చేశారు.

ఎన్‌డిఎ ప్రభుత్వం వచ్చిన తర్వాత దేశంలో వివిధ కంపెనీలకు పారుబకాయల కింద మాఫీ చేసిన రుణాలు కంటే ఉపాధి హామీ పథకానికి కేటాయించిన నిధులు చాలా తక్కువ. మెజారిటీ ఉందని బిజెపి అహంభావంతో గ్రామీణ ప్రాంత పేద ప్రజల పొట్ట కొట్టవద్దు.


పని కల్పించే బాధ్యత నుండి కేంద్ర ప్రభుత్వం తప్పు కోవడానికి కొత్త బిల్లును తెచ్చారు. వంద రోజుల నుండి 125 రోజులకు పని దినాలు పెంచుతున్నామంటూనే ఇప్పటివరకు 90 శాతం నిధులు ఇస్తున్న కేంద్ర ప్రభుత్వం 60 శాతం నిధులు ఇస్తే రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులను ఇవ్వాలని ప్రతిపాదించడం కేంద్రం తన బాధ్యతల నుండి తప్పు కోవడం తప్ప మరొకటి కాదు. గ్రామీణ ప్రాంతాలలో భూస్వాములకు తలొగ్గి వ్యవసాయ పనులు ముమ్మరంగా ఉన్న కాలంలో 60 రోజులు పనిని పెట్టకుండా వాయిదా వేస్తామని ప్రతిపాదించడం జాబ్ కార్డు కలిగిన వ్యక్తి ఎప్పుడు పని అడిగిన ఇవ్వాలి అనే చట్టం మౌలిక డైరెక్షనకు తూట్లు పొడవటమే అవుతుంది. నిరుద్యోగ భృతి వేతనాలు చెల్లింపు ఆలస్యం అయితే రాష్ట్ర ప్రభుత్వా లదే బాధ్యత అని ప్రతిపాదించడం అత్యంత దుర్మార్గమైన విషయం. ఇప్పటికే సకాలంలో కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వకపోవడం వలన గత సంవత్సరం చేసిన పనికి వేతనాలు రాక కూలీలు ఎదురు చూస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం మాట వినలేదని పశ్చిమ బెంగాల్లో ఉపాధి హామీ పనిని పెట్టకుండా ఎత్తివేశారు.

డిజిటలైజేషన్, కేవైసీ అప్డేట్, ఆధార్ కార్డు బ్యాంకు ఎకౌంటు ఉపాధి జాబ్ కార్డు లింక్ పేరుతో బిజెపి ఏతర రాష్ట్రాలలో లక్షలాది మంది జాబు కార్డులను తొలగించారు. కోట్లాదిమంది పేదలను పనికి దూరంగా నెట్టారు. మెటీరియల్ కాంపోనెంట్ పేరుతో 22 శాతంగా ఉన్న నిధులను 49 శాతానికి పెంచి కాంట్రాక్టర్లకు పనులను అప్పగించారు. ఉన్న కొద్దిపాటి నిధులను కూడా పేదలకు దక్కకుండా గ్రామీణ ప్రాంత భూస్వాములు, కాంట్రాక్టర్లకు అప్పగించడం కోసం బిజెపి ప్రభుత్వం కొత్త బిల్లును తీసుకొచ్చింది. తక్షణమే దీన్ని రద్దు చేయాలి.ప్రజాస్వామ్యవాదులు, ప్రగతిశీల శక్తులు, ప్రజా సంఘాలు, వామపక్ష పార్టీలు పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టి మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించే విధంగా కేంద్ర ప్రభుత్వం మెడలు వంచాలి

# సంచార్ సాథి యాప్ వివాదం..

కొత్త స్మార్ట్‌ఫోన్లలో సంచార్ సాథి అనే ప్రభుత్వ సైబర్ సెక్యూరిటీ యాప్ను తప్పనిసరిగా ప్రీ ఇన్‌స్టాల్ చేయాలనే కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వెనక్కి వెళ్లింది. గోప్యతా భయం, ప్రభుత్వ నిఘా ఆందోళన, ప్రతిపక్ష వ్యతిరేకత టెక్ కంపెనీల అసంతృప్తిని ఎదుర్కొన్న తర్వాత ఈ అరుదైన విధాన మార్పు చోటుచేసుకుంది. సంచా ర్ సాథి యాప్ ఏమి చేస్తుంది అని స్మార్ట్ ఫోన్ వినియోగదారులు తెలుసుకోవాల్సిన విషయం. రెండు సంవత్సరాల క్రితం ప్రారంభించబడిన సంచార్ సాథి, ప్రజల కోసం రూపొందించిన టెలికాం సెక్యూరిటీ యాప్‌గా ప్రభుత్వం పేర్కొంటుంది. ఈ యాప్ ద్వారా వినియోగదారులు తమ మొబైల్ ఫోన్లు పోయినప్పుడు లేదా దొంగిలించబడినప్పుడు ఐయంఇఐ ఆధారంగా ట్రాక్ చేసి బ్లాక్ చేయవచ్చు. తమ పేరుతో ఎన్ని మొబైల్ కనెక్షన్లు నమోదయ్యాయని తెలుసుకోవచ్చు, మోసపూరిత నంబర్లను గుర్తించి రద్దు చేయవచ్చు, అనుమానాస్పద కాల్స్‌ను రిపోర్ట్ చేయవచ్చు, అలాగే వాడిన ఫోన్లు కొనుగోలు చేసే ముందు అవి నిజమైనవేనా అని ధృవీకరించవచ్చు.

ఇప్పటివరకు ఈ యాప్ 1.4 కోట్ల సార్లు డౌన్‌లోడ్ చేయబడిందని, 42 లక్షలకుపైగా దొంగిలించబడిన ఫోన్లను బ్లాక్ చేయడంలో, 3 కోట్లకు పైగా మోసపూరిత మొబైల్ కనెక్షన్లు నిలిపివేయడంలో సహాయపడిందని ప్రభుత్వం చెబుతోంది. నవంబర్ 28న జారీ చేసిన ఆదేశం ప్రకారం ఆపిల్, శాంసంగ్, షియోమీ వంటి కంపెనీలు భారత్‌లో అమ్మే ప్రతి కొత్త ఫోనులో ఈ యాప్‌ను తప్పనిసరిగా ప్రీఇన్‌స్టాల్ చేయాలి. ఈ యాప్ మొదటిసారిగా ఫోన్ ఆన్ చేసేటప్పుడు కనిపించాలి, పనిచేయాలి, మరియు వినియోగదారులు దీన్ని తొలగించలేనట్లుగా ఉండాలని ఆదేశించింది. ఇప్పటికే తయారైన ఫోన్లకూ సాఫ్ట్‌వేర్ అప్ డేట్ల ద్వారా యాప్‌ను చేరవేయాలని సూచించారు.




ఐయంఇఐ టాంపరింగ్ పెరుగుతుండటం తో నేరస్థుల గుర్తింపు కష్టమవుతుందని ప్రభుత్వం ఈ నిర్ణయా న్ని సమర్థించింది ఈ ఆదేశాలు వివాదాస్పదంగా తయారయ్యాయి. ఈ ఆదేశం బహిర్గతం కావడంతో గోప్యతా నిపుణులు, సివిల్ సొసైటీ సంస్థలు, ప్రతిపక్ష పార్టీలు తీవ్రంగా స్పందించాయి.

ఐటి నిపుణులు ఇది నిఘాకు మార్గం సుగమం చేస్తుందని హెచ్చరించారు. ఆపిల్ గోప్యతా సమస్యల కారణంగా ఈ ఆదేశానికి అనుగుణంగా వ్యవహరించబోమని సంకేతాలు ఇచ్చింది. ఇదే సమయంలో కొత్త టెలికాం సైబర్ సెక్యూరి టీ నిబంధనల కింద వాట్సాప్ వంటి ప్లాట్ ఫార్మ్‌లపై కొత్త పరిమితుల కారణంగా ప్రభుత్వం మరింత విమర్శలను ఎదుర్కొంటోంది. ఇంటర్నెట్ ఫ్రీడమ్ ఫౌండేషన్ వంటి సంస్థలు ఈ ఆదేశాన్ని పారదర్శకతలేని, అధిక జోక్యంతో కూడిన చర్యగా పేర్కొన్నాయి. ఆందోళనలు తీవ్రమవుతున్న నేపథ్యంలో కమ్యూనికేషన్స్ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా పార్లమెంటులో మాట్లాడుతూ స్నూపింగ్ అసాధ్యం, ఎప్పటికీ జరగదు అని అన్నారు.

యాప్ ప్రజలను సైబర్ మోసాల నుంచి రక్షించడానికి ఉద్దేశించబడిందని ఆయన తెలిపారు. ప్రజల అభిప్రాయం మేరకు నిర్ణయాన్ని పునర్ విమర్శించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని సూచించారు. బుధవారం సాయంత్రానికి డిఓటి ఆదేశాన్ని అధికారికంగా వెనక్కి తీసుకుంది. స్వచ్ఛందంగా యాప్ డౌన్లోడ్లు ఒక్కరోజులోనే 6 లక్షలకు పెరగడంతో బలవంతపు ప్రీలోడ్ అవసరం లేదని డిఓటి పేర్కొంది.

ఇదే సమయంలో భారత నియంత్రణ వ్యవస్థలో అనిశ్చితి పెరుగుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. గత ఏడాది ల్యాప్టాప్ దిగుమతుల లైసెన్సింగ్ విధానాన్ని పరిశ్రమ వ్యతిరేకత నేపథ్యంలో ప్రభుత్వం ఉపసంహరించుకోవడం తరువాత ఇది రెండవ ప్రధాన అంశం వెనక్కి వెళ్లడం. ప్రభావం పై సరైన విశ్లేషణ లేకుండా ఈ విధమైన నిర్ణయా లు తీసుకోవడం ఆందోళనకరమని నిపుణులు చెబుతున్నారు. ప్రీఇన్స్టాలేషన్ ఆదేశం ఉపసంహరించుకున్నప్పటి కీ, కొత్త టెలికాం సైబర్ సెక్యూరిటీ నిబంధనల కింద డిఓటి అధికారాల పరిమితి, ఎఐ అండ్ డిజిటల్ ఇంటెలిజెన్స్ యూనిట్ పాత్ర, మరియు భద్రతగోప్యత మధ్య సమతుల్యత వంటి సమస్యలపై చర్చ కొనసాగుతోంది.

సంచార్ సాథి వివాదం, పౌరుల ఫోన్లలో తప్పనిసరి ప్రభుత్వ యాప్‌లపై ప్రజల ప్రతిఘటనకు ఒక ముఖ్య ఉదాహరణగా నిలిచింది. ఈ వివాదం ఇక్కడితో ముగిసిందా అన్న ఆలోచన వినియోగదారులను ఇంకా సంకోచస్థితికి చేరుస్తోంది.

డా. ముచ్చుకోట సురేష్ బాబు

మార్గదర్శకులు
రూ॥ 120/-
పేజీలు: 130




ప్రతులకు:
నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ(నాగోల్),
హైదరాబాద్-68, ఫోన్: 29884454/53
Email ID: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
అబిడ్స్, బండ్లగూడ,
హిమాయత్‌నగర్ (హైదరాబాద్)
హన్మకొండ.



www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★★★★



కార్మిక ఆధారిత ఎగుమతులపై సుంకాలు రద్దు 05

విపక్షాల గొంతునొక్కి.. 'గాంధీ' పేరు తీసివేసి.. 02



సంపుటి 09, సంచిక: 23 | శుక్రవారం | 19-12-2025 | ఖమ్మం | Published from: Khammam, Hyderabad, Karimnagar, Mahabubnagar | పేజీలు: 12+8 | వెల రూ. 5.00





# ఉపాధికి పాతర



- 'విబి జి రామ్ జి' బిల్లుకు లోక్‌సభ ఆమోదం
- ప్రతిపక్ష ఎంపిల నుంచి తీవ్ర నిరసన
- సభలో గందరగోళం
- కొత్త బిల్లు ప్రతులను చించేసిన సభ్యులు
- స్పీకర్ వెల్ వద్ద బైఠాయింపు
- మూజువాణి ఓటుతో బిల్లు ఆమోదం పొందినట్లు స్పీకర్ ప్రకటన

**న్యూఢిల్లీ:** ప్రతిపక్షాలు ముక్త కంఠంతో వ్యతిరేకించినప్పటికీ కేంద్రంలోని మోదీసర్కారు ఉపాధిహామీ చట్టానికి పాతరేసింది. ప్రతిపక్షాల భారీ నిరసనలు, నినాదాల మధ్య గ్రామీణ పేదలకు ఆసరాగా నిలిచిన 'మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం' స్థానంలో తీసుకొచ్చిన 'వికసిత్ భారత్ జి రామ్ జి' బిల్లు – 2025ను లోక్‌సభలో ఆమోదింపచేసుకుంది. ఈ బిల్లుపై చర్చ సందర్భంగా విపక్షాలు పెద్దఎత్తున నిరసన వ్యక్తంచేశాయి. వారి ఆందోళన మధ్య స్పీకర్ మూజువాణి ఓటింగ్ నిర్వహించి... బిల్లుకు ఆమోదం లభించిందని ప్రకటించారు. ఈ సమయంలో ప్రతిపక్ష ఎంపిలు వెల్‌లోకి వచ్చి నిరసన చేపట్టాయి. కొందరు ప్రతిపక్ష నేతలు 'విబి జి రామ్ జి' బిల్లు ప్రతులను చించి గాల్లోకి విసిరేశారు. ఈ గందరగోళం నేపథ్యంలో లోక్‌సభ శుక్రవారానికి వాయిదా పడింది. ఈ బిల్లును పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి పంపించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. అయితే, ఇప్పటికే దీనిపై సుదీర్ఘ చర్చ జరిగిందని స్పీకర్ ఓం బిర్లా పేర్కొనడంతో ప్రతిపక్ష ఎంపిలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే వెల్‌లోకి దూసుకెళ్లి.. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేక నినాదాలు చేస్తూ బిల్లు కాపీలను చింపి గాలిలోకి విసిరారు. దీనిపై స్పందించిన స్పీకర్ ఓం బిర్లా.. కాగితాలు చింపడానికి ప్రజలు ఓట్లు వేసి గెలిపించి ఇక్కడికి పంపించలేదని ఎంపిలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. లోక్‌సభలో ఏం జరుగుతోందో దేశ ప్రజలు గమనిస్తున్నారని మందలించారు. అనంతరం గందరగోళం మధ్యే వికసిత్ భారత్ జి రామ్ జి బిల్లుకు ఆమోదం లభించింది. కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీ వాద్రా, డిఎంకె నేత టిఆర్ బాలు, ఎస్‌పి ఎంపి తరువాయి 6లో

మూడింట రెండవ వంతు మెజారిటీతో 2029లో కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి వస్తుంది

## మా ప్రభుత్వ రెండేళ్ల

# పాలనపై తీర్పు

## 2029 ఎన్నికల్లోనూ ఇవే పునరావృతం

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయబావుటాపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హర్షం



- బిఆర్‌ఎస్ కోరుకుంటున్నట్లే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇదే అద్భుతం జరగనుంది
- ప్రతిపక్ష నేతలకు ఇంకా అహంకారం తగ్గలేదు.. ఇప్పటికైనా ప్రజాతీర్పును గౌరవించాలి
- గోదావరి జలాలపై తెలంగాణ హక్కులకు సంబంధించి శాసనసభలో చర్చించేందుకు సిద్ధం
- మీడియా సమావేశంలో మంత్రులతో కలిసి సిఎం ఉద్ఘాటన

### అసెంబ్లీలో చర్చించి స్థానికం, మున్సిపల్‌పై ముందుకెళ్తాం

ప్రజాపక్షం/హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో మూడు దశల్లో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అద్భుతమైన ఫలితాలను సాధించిందని, 2029 అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇవే ఫలితాలు పునరావృతమవుతాయని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. "గ్రామ పంచాయతీ ఎన్నికల ఫలితాలను చూసి బిఆర్‌ఎస్ నేతలు అద్భుతం అంటున్నారు. సంతోషం. బిఆర్‌ఎస్ కోరుకున్నట్టే ఈ అద్భుతం 2029లో కూడా జరుగుతుంది. మూడింట రెండవ వంతు మెజారిటీతో 2029లో కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి వస్తుంది. మూడింట ఒకటవ వంతు బిఆర్‌ఎస్ ఉండగా, మూడింట రెండవ వంతు మెజారిటీతో కాంగ్రెస్ ఉంటుంది. ఈ తీర్పు 2029లో తరువాయి 6లో

సాహెబ్‌నగర్ – గుర్రంగూడ

## అటవీ భూమిపై రాష్ట్రానికే హక్కు

సుప్రీంకోర్టు సంచలన తీర్పు

రూ.15 వేల కోట్ల విలువైన భూమిని కాపాడిన వైనం



ప్రజాపక్షం/హైదరాబాద్

రంగారెడ్డి జిల్లా సాహెబ్‌నగర్ కలాన్ గ్రామ పరిధిలోని గుర్రంగూడ రిజర్వ్ ఫారెస్ట్‌కు సంబంధించిన కీలక కేసులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ఊరటనిచ్చింది. ఈ భూమిపై తరువాయి 12లో

## సుక్మాలో ఎన్‌కౌంటర్

ముగ్గురు మావోయిస్టుల మృతి

**చింతూరు:** చత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో మరోసారి తుపాకుల మోత మోగింది. భద్రతా దళాల కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మతి చెందారు. మృతుల్లో మహిళ ఉన్నారు. మరికొందరు మావోయిస్టులు గాయపడినట్లు తెలుస్తోంది. భద్రతాదళాలు, మావోయిస్టుల మధ్య గురువారం ఎదురుకాల్పులు జరిగాయి. గొల్లపల్లి అటవీప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. కాగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సరిహద్దు చత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ తరువాయి 6లో

# సేవకుడిగా ఉండండి

- అప్పుడే సివిల్ సర్వీసెస్ హోదాకు న్యాయం
- నిజాయితీతో సేవచేస్తూ ధైర్యంగా నిర్ణయాలు తీసుకోండి
- శిక్షణ పూర్తిచేసుకున్న సివిల్ సర్వీసెస్ అధికారులకు ఉపముఖ్యమంత్రి భట్టి సూచన
- పాలనలో ప్రజల భాగస్వామ్యం పెరిగినప్పుడే 'గుడ్‌గవర్నెన్స్' : మంత్రి శ్రీధర్ బాబు



ప్రజాపక్షం/హైదరాబాద్

అధికారిగానే కాకుండా ప్రజా సేవకుడిగా మన్ననలను పొందినప్పుడే సివిల్ సర్వీసెస్ హోదాకు న్యాయం చేసినవారిగా గుర్తింపు పొందుతారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మానవత్వంతో వ్యవహరిస్తూ .. నిజాయితీతో సేవ చేస్తూ ధైర్యంగా నిర్ణయాలు తీసుకుని నాయకత్వంతో తరువాయి 12లో

## పుస్తకాల పండుగొచ్చింది

- నేడు ప్రారంభించనున్న మంత్రి జూపల్లి
- 368 స్టాళ్ల ఏర్పాటు
- విద్యార్థులకు ఉచిత ప్రవేశం

ప్రజాపక్షం/హైదరాబాద్

హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద గల ఎన్‌టిఆర్ స్టేడియంలో బుక్ ఫెయిర్ (పుస్తకాల పండుగ) ప్రాంగణం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్యఅతిథిగా విచ్చేసి 38 హైదరాబాద్ బుక్ ఫెయిర్‌ను నేడు ప్రారంభిస్తారని బుక్ ఫెయిర్ సొసైటీ సభ్యులు వెల్లడించారు. ఈ మేరకు గురువారం ఎన్‌టిఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సొసైటీ అధ్యక్షులు కవి యాకూబ్, ప్రధాన కార్యదర్శి ఆర్.వాసు, ఉపాధ్యక్షులు బాల్‌రెడ్డి, బి.శోభన్ బాబు, కార్యదర్శి ఆర్. శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శులు కె. సూరిబాబు, పి.నారాయణ రెడ్డి, కోశాధికారి నారాయణరెడ్డి మాట్లాడారు. నేటి నుంచి ఈ నెల 29వ తేదీ వరకు తరువాయి 12లో





## కాంగ్రెస్ ర్యాలీ | ఉద్రిక్తం

ప్రజాపక్షం /హైదరాబాద్

న్యాయం గెలవడానికి సమయం పట్టొచ్చు. కానీ చివరికి గెలిచేది న్యాయమే గెలుస్తుందని టిపిసిసి అధ్యక్షులు బి. మహేశ్ కుమార్, ఎఐసిసి రాష్ట్ర ఇంఛార్జీ మీనాక్షి నటరాజన్ అన్నారు. నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై ఇడి తప్పుడు కేసులను పెట్టిందని దీనిని నిరసిస్తూ దేశ వ్యాప్తంగా బిజెపి కార్యాలయాల ముందు నిరసన వ్యక్తం చేయాలన్న ఎఐసిసి పిలుపు మేరకు గురువారం గాంధీభవన్ నుంచి టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఎఐసిసి ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తో పాటు వందలాది మంది కాంగ్రెస్ నాయకులు, తరువాయి 12లో

# ఓటు ధర ఘనం



- పంచాయతీ ఎన్నికల్లో విచ్చలవిడి ఖర్చు
- పంపిణీపై పట్టింపులేని అధికారులు
- గెలుపొచ్చింది.. మరి ఖర్చు సంగతి ఏమిటంటూ సందిగ్ధంలో కొత్త సర్పంచ్‌లు

ప్రజాపక్షం/ఖమ్మం

పంచాయతీ ఎన్నికల పుణ్యమా అని ఓటు ధర గణనీయంగా పెరిగింది. ఎంతగా పెరిగిందంటే సామాన్యుడే కాదు ఎగువ మధ్యతరగతి ప్రజలు సైతం ఎన్నికలకు దూరం జరగాల్సిన పరిస్థితి దాపురించింది. లక్షల్లో ఖర్చు చేస్తే తప్ప బరిలో నిలవని పరిస్థితి. ఇక ఓట్ల విషయానికి వస్తే ఆర్థిక సూత్రం పల్లెల్లో బాగా పనిచేసింది. డిమాండ్‌ను బట్టి ఓటు ధర అమాంతంగా పెరగడంతో పాటు ఎంతో కొంత చెల్లింపు లేకుండా పోలైన ఓట్ల శాతం అతి స్వల్పం. మూడు దశాబ్దాలుగా ఓటు అంగడి సరుకుగా మారుతూ వచ్చి ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల పుణ్యమా అని దాదాపు గరిష్ట ధరకు చేరింది. ఇందులో ఏ పార్టీకి చెందని తటస్థ ఓట్ల ధర తరువాయి 6లో






# జనరల్
STATE & REGIONAL NEWS

## ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే పంచాయతీలు నిర్వీర్యం

మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

**ప్రజాపక్షం/హైదరాబాద్:** సకాలంలో స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించకపోవడం ప్రభుత్వ అసమర్థత అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. పంచాయతీ ఎన్నికలను ఆలస్యం చేయడంతో గ్రామ పంచాయతీలు నిర్వీర్యమయ్యాయన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే పంచాయతీలు నిర్వీర్యమయ్యాయని ఆరోపించారు. ప్రభుత్వ పనితీరు బాగుంటే ప్రజలు బ్రహ్మరథం పడతారని, కానీ ప్రజలు ప్రభుత్వం పట్ల తీవ్ర అసహనం, అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఓటు ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పారని నిరంజన్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.
అధికార పార్టీ ఎన్ని అరాచకాలకు, దౌర్జన్యాలకు, ప్రలోభాలకు, మాయమాటలకు పాల్పడినప్పటికీ ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని, బిఆర్ఎస్ ఎక్కడుందని, పార్టీని బొందపెట్టామని చెప్పిన వారికి బిఆర్ఎస్ విజయం చెంపపెట్టులాంటిదని అన్నారు.

### ప్రభుత్వ ఒప్పందం ప్రకారం...

# హమాలీ రేట్లు పెంచాలి

తెలంగాణ స్టేట్ సివిల్ సప్లయిస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) రాష్ట్ర సమితి డిమాండ్



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత 2 సంవత్సరాల క్రితం జరిగిన ఒప్పందం ప్రకారం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా హమాలీ రేట్లు పెంచాలని తెలంగాణ స్టేట్ సివిల్ సప్లయిస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) రాష్ట్ర సమితి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. హైదరాబాద్ హిమాయత్‌నగర్‌లోని ఎఐటియుసి రాష్ట్ర కార్యాలయంలో గుంపల్లి మునీశ్వర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సివిల్ సప్లయిస్ హమాలీస్ యూనియన్, ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్ మాట్లాడుతూ హమాలీ రేట్లు ప్రతి క్వింటాలుకు ఎగుమతి, దిగుమతికి రూ.38లకు పెంచి అమలు చేయాలని, ప్రతి సంవత్సరం దసరా పండుగ సందర్భంగా ఇచ్చే స్వీటుకు రూ.1200లు చెల్లించాలని కమిషనర్, మేనేజింగ్ డైరెక్టర్‌ను కోరారు. హమాలీ కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చి నెలలు గడుస్తున్నా, నేటికీ కల్పించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్వాతంత్ర్యం అనంతరం పోరాడి సాధించుకున్న ఇఎస్ఐ చట్టాన్ని అమలు చేయాల్సివుండగా, ప్రభుత్వం తాత్సార్యం చేయటాన్ని తప్పుబట్టారు. ప్రతి సంవత్సరం బోనస్ (ఇన్సెంటీవ్) చెల్లిస్తున్న దానిని రూ.10వేలకు పెంచడంతో పాటు అన్ని గోడౌన్లలో పనిచేస్తున్న స్వీపర్లకు సమాన పనికి సమాన వేతనం చట్టం ప్రకారం కనీసం నెలకు రూ.12వేలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. హమాలీ కార్మికులకు ప్రావిడెంట్ ఫండ్(పిఎఫ్) సౌకర్యం కల్పిస్తున్న అధికారులు రిటైర్ అయిన హమాలీ కార్మికులకు పెన్షన్ అమలు చేయకుండా కేవలం రిటైర్మెంట్ బెనిఫిట్ ప్రావిడెండ్ ఫండ్ అమౌంట్ మాత్రమే చెల్లిస్తున్నారన్నారు.

**హమాలీ కార్మికులను 4వ తరగతి ఉద్యోగులుగా నియమించాలి..**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువకులకు ఉద్యోగాలు ఇస్తున్నట్లు ప్రకటిస్తున్నందున సివిల్ సప్లయిస్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న అర్హులైన హమాలీ కార్మికులను 4వ తరగతి ఉద్యోగులుగా నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. యూనిఫాం, కుట్టుకూలి రూ.2వేలకు పెంచి చెల్లించాలని, అన్ని గోడౌన్లలో అవసరాన్ని బట్టి కార్మికులను నియమించుకునే అవకాశం హమాలీలకే ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# కొత్తగూడెంలో తిరుగులేని శక్తిగా సిపిఐ

అధిక ఓట్లు రాబట్టిన కమ్యూనిస్టు పార్టీ
ద్వితీయ స్థానంతో సరిపెట్టుకున్న కాంగ్రెస్
47 సర్పంచ్ స్థానాల్లో ఎర్రజెండా రెపరెపలు



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** కొత్తగూడెం నియోజకవర్గంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)కి తిరుగులేదని మరోసారి రుజువైంది. తాజాగా జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపిఐ వరుస విజయాలను సొంతం చేసుకోగా, ఆయా గ్రామపంచాయతీల్లో ఎర్రజెండా రెపరెపలాడుతోంది. కొత్తగూడెం నియోజకవర్గ పరిధికి సంబంధించిన రెండు, మూడో విడతల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో ఓటర్లు సిపిఐకి బ్రహ్మరథం పట్టడంతో అధికార కాంగ్రెస్ పార్టీకి మంచి ఓట్లను రాబట్టగలిగింది. ఎన్నికల ప్రక్రియలో భాగంగా అత్యధిక స్థానాల్లో సిపిఐ ఒంటరి పోరుకు దిగింది. అక్కడక్కడా కాంగ్రెస్‌కు సిపిఐ మద్దతు పలికినప్పటికీ కాంగ్రెస్ మాత్రం సిపిఐకి ఏ మాత్రం సంధి అవకాశాన్ని ఇవ్వలేదు. అయినప్పటికీ ప్రజా ఆశీర్వాదం బలంగా ఉందని నేతలు నమ్మడంతో అత్యధిక స్థానాల్లో ఒంటరిపోరుకు దిగి మేజర్ గ్రామ పంచాయతీలను సైతం సిపిఐ కైవసం చేసుకుంది. కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని చుంచుపల్లి మండలంలో సిపిఐ 14313 ఓట్లను రాబట్టగా అధికార కాంగ్రెస్ పార్టీ 8550 ఓట్లతో సరిపెట్టుకుంది. అదేవిధంగా పాల్వంచ మండలంలో సిపిఐకి 9652 ఓట్లు, కాంగ్రెస్‌కు 9478 ఓట్లు, లక్ష్మీదేవిపల్లి మండలంలో సిపిఐకి 10727, కాంగెస్‌కు 12509 ఓట్లు పోలయ్యాయి. సుజాతనగర్ మండలంలో సిపిఐ 4313 ఓట్లు పడగా, 6824 ఓట్లు కాంగ్రెస్‌కు పడ్డాయి. మొత్తంగా కొత్తగూడెం నియోజకవర్గంలో సిపిఐ 39005 ఓట్లతో అగ్రభాగన నిలవగా, కాంగ్రెస్ 37361 ఓట్లతో ద్వితీయ స్థానంతో సరిపెట్టుకుంది. అదేవిధంగా చుంచుపల్లి మండలంలో 8, పాల్వంచ మండలంలో 14, లక్ష్మీదేవిపల్లి మండలంలో 12, సుజాతనగర్ మండలంలో 3 సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకోవడంతో పాటు జిల్లాలోని చర్ల మండలంలో 2, దుమ్ముగూడెం మండలంలో 4, మణుగూరు మండలంలో 2, ఆళ్లపల్లి మండలంలో 1,చంద్రుగొండ మండలంలో 1 సర్పంచ్ స్థానాలను దక్కించుకుంది. మొత్తంగా జిల్లా వ్యాప్తంగా 47 సర్పంచ్ స్థానాల్లో సిపిఐ విజయకేతనాన్ని ఎగురవేయడంతో ఆయా స్థానాల్లో ఎర్రజెండా రెపరెపలాడుతోంది.

**ఎత్తులను చిత్తు చేసుకుంటూ :**

అధికార కాంగ్రెస్ పార్టీ సిపిఐని నిలువరించాలనే దురుద్దేశ్యంతో ముందు నుండీ ఎత్తు గడలు ప్రదర్శించింది. అక్కడక్కడా సిపిఐ కాంగ్రెస్ మద్దతు పలికినప్పటికీ, సిపిఐ మాత్రం అత్యధిక స్థానాల్లో ఒంటరి పోరు చేసింది. చావోరేవో తేల్చుకునేందుకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎంఎల్‌ఎ కూనంనేని సాంబశివరావు ప్రత్యర్థుల ఎత్తులను చిత్తు చేస్తూ రాజకీయ చాణిక్యునిలా పనిచేసి దిశా నిర్దేశం చేశారు.

# రాష్ట్రం మరిన్ని సంస్కరణలతో ముందుకు వెళ్లాలి

ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రం మరిన్ని సంస్కరణలు, ప్రణాళికలతో ముందుకు వెళ్లాలని ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానాలను ఆయన ప్రశంసించారు. డియుడిఎస్ చట్టాన్ని నోటిఫై చేయాలని ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. ఆర్‌బిఐ బోర్డ్ మీటింగ్‌కు హాజరయ్యేందుకు హైదరాబాద్‌కు వచ్చిన నేపథ్యంలో గురువారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో సంజయ్ మల్హోత్రా మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన సంస్కరణలను ఆర్‌బిఐ గవర్నర్‌కు సిఎం వివరించారు. విద్యుత్ రంగంలో సంస్కరణలు, మూడో డిస్కమ్ ఏర్పాటుపై ఆర్‌బిఐ గవర్నర్‌కు వెల్లడించారు. సోలార్ విద్యుత్ వినియోగం పెంచే దిశగా చర్యలు చేపట్టినట్లు సిఎం తెలిపారు. యూనిఫైడ్ లెండింగ్ ఇంటర్ ఫేజ్ (యుఎల్ఐ) విషయంలో ఆర్‌బిఐ తీసుకుంటున్న చొరవను సిఎంకు ఆర్‌బిఐ వివరించారు. ప్రభుత్వ, ప్రైవేటు డిపాజిట్స్ క్లెయిమ్ క్యాంపెయినింగ్‌పై సిఎంకు గవర్నర్ సంజయ్ మల్హోత్రా తెలిపారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, సిఎం ప్రిన్సిపల్ సెక్రటరీ వి.శేషాద్రి, ఫైనాన్స్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఆర్‌బిఐ హైదరాబాద్ రీజనల్ డైరెక్టర్ చిన్మోయ్ కుమార్, జనరల్ మేనేజర్స్ మేజర్ యశ్వాల్ చరణ్, ఎస్.పాణిగ్రహి తదితరులు పాల్గొన్నారు.

## 20న ఎల్‌బి స్టేడియంలో క్రిస్టమస్ వేడుకలు

ఏర్పాట్లను సమీక్షించిన రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజహరుద్దీన్



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే క్రిస్టమస్ పండుగ విందు కార్యక్రమ ఏర్పాట్లను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మొహమ్మద్ అజాహరుద్దీన్ అధికారులను ఆదేశించారు. ఎల్‌బి స్టేడియంలో గురువారం ఉన్నతాధికారులతో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశంలో క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్, మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి షఫీ ఉల్లా, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ క్రాంతి వెస్లీ, డైరెక్టర్ సిఇడిఎం శుకూర్, ఈడి వాటర్ వర్క్స్ మయాంక్ మిథల్‌లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం అధికారికంగా ఈనెల 20న ఎల్‌బి స్టేడియం నందు క్రిస్టమస్ పండుగ సందర్భంగా విందు కార్యక్రమాన్ని చేపట్టనున్నందున అధికారులు గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని, సమన్వయంతో కలిసి పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రజా ప్రతినిధులు, క్రైస్తవ సోదరులు దాదాపు పదివేలకు వరకు పాల్గొనడం జరుగుతుందని తెలిపారు. అలాగే ప్రోటోకాల్ తప్పక పాటించాలని సంబంధిత అధికారులను ఆదేశిస్తూ పోలీసుల పాత్ర కీలకమని వచ్చే అతిథులు ఇబ్బంది పడకుండా వారికి కేటాయించిన గ్యాలరీలలోకి పంపించాలని సూచించారు .

## 'బయోమెట్రిక్ ఫేషియల్ రికగ్నిషన్ యాప్'ను ఏర్పాటు చేయాలి : మంత్రి తుమ్మల



**ప్రజాపక్షం/హైదరాబాద్:** వ్యవసాయ శాఖ, అనుబంధ శాఖలు, కార్పొరేషన్ల కార్యాలయాల్లో డివిజన్ లెవెల్ ఉద్యోగుల వరకు హాజరుపై నిర్లక్ష్యం ఉండకుండా 'బయోమెట్రిక్ ఫేషియల్ రికగ్నిషన్ యాప్'ను ఏర్పాటు చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఆదేశించారు. ఇటీవల పలు హెచ్ ఒడి కార్యాలయాలను మంత్రి తుమ్మల ఆకస్మిక తనిఖీలు నిర్వహించగా,ఉద్యోగులు ఆలస్యంగా విధులకు హాజరవుతున్నట్టు గుర్తించారు. విధులు పట్ల నిర్లక్ష్యంగా ఉన్న ఉద్యోగులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేందర్ మోహన్‌ను మంత్రి తుమ్మల ఆదేశించారు.
ప్రజా పాలనలో రైతాంగ సంక్షేమానికి సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా ఉద్యోగులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు సూచించారు. కొందరు ఉద్యోగులు వల్ల అందరికీ చెడ్డ పేరు వస్తుందని ఉద్యోగులు విధుల విషయంలో జవాబుదారిగా ఉండాలన్నారు. వ్యవసాయ శాఖ పరిధిలోని అనుబంధ కార్పొరేషన్ల కార్యాలయాల్లో ఉద్యోగుల హాజరుపై ఆన్‌లైన్ లో సమాచారం ఉండే విధంగా డ్యాష్ బోర్డు పని చేయాలని, ఈ బాధ్యతలను ఐటి డిపార్ట్ మెంట్‌కు అప్పగించాలన్నారు.ద్కొద

**కొద్ది రోజుల్లో ప్రక్షాళన దిశగా చర్యలు : సురేందర్ మోహన్**

కొద్ది రోజుల్లో వ్యవసాయ శాఖ,అనుబంధ కార్పొరేషన్ల కార్యాలయాల్లో పూర్తిస్థాయిలో ప్రక్షాళన దిశగా చర్యలు తీసుకుంటున్నామని వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేందర్ మోహన్ వెల్లడించారు. మంత్రి ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ పరిధిలోని అనుబంధ శాఖలు, కార్పొరేషన్ల కార్యాలయాల్లో ఉద్యోగుల హాజరుపై బయో మెట్రిక్ ఫేషియల్ రికగ్నిషన్ యాప్‌ను ఏర్పాటు చేయాలని హెచ్ ఒడిలకు సురేందర్ మోహన్ ఆదేశించారు. విధులకు ఆలస్యంగా హాజరయ్యే ఉద్యోగుల పట్ల తీసుకున్న యాక్షన్ రిపోర్టు లులను కూడా తమకు సమర్పించాలని సురేందర్ మోహన్ సూచించారు.

## రాజ్యాంగ, ప్రజాస్వామ్య పరిరక్షణ' పోరాటాలను నిర్వహించండి

ఐప్సో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.నాగేశ్వర రావు




**ప్రజాపక్షం/హైదరాబాద్ :** భారతదేశంలోని ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్ర వ్యాప్తంగా భారత రాజ్యాంగం,ప్రజాస్వామ్య పరిరక్షణ పోరాటాలు చాలా బలంగా నిర్వహించాలని అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం(ఐప్సో) రాష్ట్ర కౌన్సిల్ సమావేశం పిలుపునిచ్చింది. ఐప్సో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.నాగేశ్వర రావు అధ్యక్షతన హైదరాబాద్, హిమాయత్ నగర్‌లోని రాష్ట్ర కార్యాలయంలో అఖిలభారత శాంతి సంఘీభావ సంఘం రాష్ట్ర కౌన్సిల్ సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంఎల్‌సి యాదవరెడ్డి, జాతీయ అధ్యక్షవర్గ సభ్యులు డాక్టర్ డి. సుధాకర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతర్జాతీయంగా యుద్ధోన్మాద విధానాలు ప్రమాదకరంగా, శాంతికి భంగంగా పరిణమించాయని, భారతదేశం అలీన విధానం నుండి తప్పుకుంటుందని, రాజ్యాంగం ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రమాద అంచుల్లోకి వెళ్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రశ్నించేతత్వాన్ని, బావ ప్రకటన స్వేచ్ఛను కేంద్రంలోని పాలకులు సహించడం లేదని, ప్రశ్నించినవారిపైన కేసులు నమోదు చేసి, జైలులో పెడుతున్నారని దుయ్యబట్టారు. కాగర్ ఆపరేషన్, ఆదివాసీలను , ఉద్యమకారులను చంపడం రాజ్యాంగ వ్యతిరేక, అప్రజాస్వామిక చర్యలకు పాల్పడడమేనని మండిపడ్డారు. అఖిలభారత శాంతి సంఘీభావ సంఘం సమన్వయ ప్రధాన కార్యదర్శి కెవిఎల్ ఐప్సో ఆధ్వర్యంలో రాష్ట్రంలో నిర్వహించిన కార్యక్రమాల రిపోర్టును ప్రవేశపెట్టారు అన్ని జిల్లాల్లో అఖిలభారత శాంతి సంఘీభావ సంఘం ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు నిర్వహించామన్నారు. శాంతి ఉద్యమ ప్రాధాన్యతను తెలియజేస్తూ సంఘం బలోపేతానికి, నిర్మాణానికి పునాది అయిన సభ్యత్వ నమోదును చేపట్టాలని, సమావేశాలను నిర్వహించాలని సూచించారు. వచ్చే నూతన సంవత్సరంలో జనవరి 26 రిపబ్లిక్ డే సందర్భంగా కళాశాలలు, పాఠశాలలో వివిధ రూపాల్లో విస్తృతంగా సమావేశాలను, సెమినార్లను నిర్వహించాలన్నారు.
రాష్ట్ర అధ్యక్ష వర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని మారుస్తూ, జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాన్ని తుంగలో తొక్కె ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. మతపరమైన ఆలోచనలతో పాలన విధానాలను కొనసాగిస్తున్నారన్నారు. ఐప్సో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.నాగేశ్వరరావు, తిప్పర్తి యాదయ్య మాట్లాడుతూ దేశంలో ప్రజలంతా యుద్ధాలకు వ్యతిరేకంగా ఐక్యంగా నిలబడాలని, మానవజాతిని కాపాడుకోవాలని కోరారు. అధ్యక్ష వర్గ సభ్యులు ఎంఆర్ జి వినోద్ రెడ్డి, డాక్టర్ సమత రోషిని మాట్లాడుతూ రాజకీయ పార్టీలకతీతంగా ఐప్సో కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు.
వివిధ జిల్లాల నుండి వచ్చిన జిల్లా నాయకులు ఉదయ భాస్కర్, కోటంరాజు, డాక్టర్ ప్రశాంతి, గురు బచ్చన్ సింగ్ ,జె.కె.శ్రీనివాస్, గురు బచ్చన్ సింగ్, పోలగాని రవి కిషోర్ ,తిప్పర్తి మహేష్, పల్లె కుమార్, వెంకట్రాంరెడ్డి, ప్రేమపావని, కమలా రెడ్డి, కరుణ, లెనిన్, రాజమౌళి, రామ్ రెడ్డి,, రామ్ నారాయణ, అమరేందర్ రెడ్డి, సుభాష్ యాదవ్, డి.జి. నరేంద్ర ప్రసాద్, సుధావన్, వెంకటేశ్వర్లు, నాగసేనారెడ్డి, ఎస్.ఎన్ .శెట్టి, జగన్మోహన్, బాలయ్య, శివయ్య, పల్లె వెంకన్న, చిత్రం సైదులు నగేష్ అప్ప, జావేద్, అజీమ్, రాకేష్ తదితరులు చర్చల్లో పాల్గొన్నారు.

## ఎసిబి వలలో కారేపల్లి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్



**ప్రజాపక్షం/కారేపల్లి :** కారేపల్లి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ దౌలూరి శుభకామేశ్వరి దేవి ఎసిబి వలలో చిక్కారు. కారేపల్లి మండలానికి చెందిన ఓ వ్యక్తి దగ్గర ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ ఇచ్చేందుకు పదివేల రూపాయలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండ్‌గా దొరికిపోయింది. ఎసిబి డిఎస్పీ వై రమేష్ ఆధ్వర్యంలో కారేపల్లిలోని ఆమె ఇంటి వద్ద వలవేసి దాడులు నిర్వహించి పట్టుకున్నారు. ఈసందర్భంగా ఎసిబి డీఎస్పీ వై రమేష్ మాట్లాడుతూ ప్రజల పనుల కోసం అధికారులు లంచం అడిగితే వెంటనే ఎసిబికి సమాచారం అందించాలని తెలిపారు.

## 10 మంది సిపిఐ(ఎం.ఎల్) మాస్‌లైన్ అభ్యర్థులు గెలుపు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** స్థానిక సంస్థల ఎన్నికల్లో తాము బలపర్చిన 16 మంది సర్పంచ్‌లు, పది మంది ఉప సర్పంచ్‌లు గెలిచారని, రెండు స్థానాల్లో న్యూడెమోక్రసి బలపర్చిన అభ్యర్థులు గెలిచారని, వంద వార్డులలో వార్డు సభ్యులు గెలిచారని సిపిఐ(ఎం.ఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు తెలిపారు. వామపక్ష అభ్యర్థులను గెలిపించినందుకు ఆయన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. గెలుపొందిన అభ్యర్థులను అభినందించారు. ఎన్నికలలో గెలుపు, ఓటములు సహజమని, అయినప్పటికీ ఎన్నికలను పారదర్శకంగా ,నిజాయితీ,స్వేచ్ఛగా , స్వచ్ఛందంగా జరిగేలా రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద వర్గాలు, ప్రజాస్వామిక శక్తులు పోరాడాల్సిన అవసరం ఉందని ఆయన గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# కేంద్రం కుట్రలను ప్రతి ఒక్కరూ తిప్పికొట్టాలి

సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ




**ప్రజాపక్షం/హైదరాబాద్ :** కేంద్రం ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని ఒక పథకంగా మార్చి నిర్వీర్యం చేసే కుట్రను ప్రతి ఒక్కరూ తిప్పికొట్టాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ పిలుపునిచ్చారు. మహాత్మాగాంధీ పేరుతో ఉన్న నరేగా పేరును విబి జీరామ్‌జీ గా మార్చడమంటే, గాంధీని అవమానపర్చడమేనని అన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగిస్తూ, మరిన్ని నిధులను పెంచాలని, 200ల పనిదినాలను చేయాలని డిమాండ్ చేశారు. చట్టంపరిరక్షణకు ఐక్య పోరాటాలు చేస్తామన్నారు. విబి జీరామ్‌జీ బిల్లును కేంద్రం వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, ఆ బిల్లును వ్యతిరేకిస్తూ హైదరాబాద్, ఆర్‌టిసి క్రాస్ రోడ్‌లో బిల్లు ప్రతులను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి.సాగర్, రాష్ట్ర నాయకులు వెంక్రటాములు, భూపాల్, బి.ప్రసాద్, ఆశయ్య, శ్రీరామ్ నాయక్, ఉడుత రవీందర్, ఎం.శ్రీనివాస్, బాబూరావు, కోట రమేశ్, విజయ్, పద్మ, ప్రజాసంఘాల నాయకులు, నగర కార్యదర్శి వెంకటేష్ తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాన్ వెస్లీ మాట్లాడుతూ బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో వికసిత్ భారత్ రోజ్‌గార్ , ఆజీవికా మిషన్ (గ్రామీణ్) బిల్లు 2025 ను తీసుకురావాలనే దుర్మార్గ చర్యను ప్రతిఒక్కరూ ఖండించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం 90 శాతం ఉన్న తన వాటాను 60 శాతానికి కుదించడం అంటే చట్టాన్ని నిర్వీర్యం చేయడమేనని విమర్శించారు. ఒక వైపు రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక వనరులను దెబ్బతీస్తూనే మరోవైపు 40 శాతం నిధులను రాష్ట్ర ప్రభుత్వాలే భరించాలని కేంద్రం ముసాయిదా బిల్లులో పెట్టడం దుర్మార్గమన్నారు.


### ప్రభుత్వ – స్టార్టప్ భాగస్వామ్యంతో

# దివ్యాంగుల జీవితాల్లో కొత్త వెలుగు

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** సంక్షేమంతో పాటు దివ్యాంగులు స్వతంత్రంగా, గౌరవప్రదమైన జీవనం సాగించాలన్నదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సాంఘిక సంక్షేమ,ఎస్‌సి, ఎస్‌టి, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని అలీన్ ఇనోవేషన్ కార్యాలయంలో గురువారం దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా నిర్వహించిన అసిస్టివ్ టెక్నాలజీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దృష్టిలోపం ఉన్న దివ్యాంగుల కోసం రూపొందించిన అసిస్టివ్ టెక్ పరికరాలను 20 మందికి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా మంత్రిమాట్లాడుతూ దివ్యాంగులు కేవలం సహాయం పొందే వర్గం కాదని, అవకాశం ఇస్తే తమ కాళ్లపై తామే నిలబడి ఆత్మవిశ్వాసంతో జీవించగల సామర్థ్యం ఉన్న పౌరులని పేర్కొన్నారు. ఇదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టమైన దృక్పథమని తెలిపారు. అందుకే తెలంగాణ ప్రభుత్వం పింఛన్లకే పరిమితం కాకుండా విద్య, ఉపాధి, ఉద్యోగ రిజర్వేషన్, టెక్నాలజీ, స్వయం ఉపాధి అన్నీ కలిసేలా సమగ్ర విధానంతో పథకాలను అమలు చేస్తోందని చెప్పారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు దివ్యాంగుల పెన్షన్లు వారి చేతికి చేరేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. అలాగే చదువుతున్న దివ్యాంగ విద్యార్థి ఎక్కడా ఆగిపోకుండా స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో దివ్యాంగులకు ఉన్న రిజర్వేషన్ కాగితాల్లోనే కాకుండా వాస్తవంగా ఉద్యోగాల్లో కనిపించాలన్నదే సిఎం స్పష్టమైన ఆదేశమని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టిజిఐసి సీఈఓ మిరాజ్, యునిసెఫ్ (ఆంధ్రప్రదేశ్, తెలంగాణ) ఫీల్డ్ ఆఫీసర్ జెలామియాలి, ఎల్.వి. ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ ప్రతినిధి ప్రదీప్‌తో పాటు నెట్‌వర్క్ మోడల్‌పై పనిచేస్తున్న పలు ప్రముఖ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



# జాతీయం
NATIONAL & GENERAL NEWS

## ప్రఖ్యాత శిల్పి రామ్ సుతార్ కన్నుమూత



**నోయిడా:** ప్రఖ్యాత శిల్పి రామ్ సుతార్(100) బుధవారం అర్ధరాత్రి నోయిడాలోని తన నివాసంలో వద్ధాప్య సంబంధిత అనారోగ్యాలతో కన్నుమూశారు. గుజరాత్‌లో సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం ఏర్పాటు చేయడం ద్వారా 'స్టాట్యూ ఆఫ్ యూనిటీ' రూపకర్తగా ఆయన ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారు. 1925 ఫిబ్రవరి 19న మహారాష్ట్రలోని ధూలే జిల్లా గోండూర్ గ్రామంలో జన్మించిన సుతార్... చిన్ననాటి నుంచే శిల్పకళపై ఆసక్తి చూపారు. ముంబై జేజే స్కూల్ ఆఫ్ ఆర్ట్‌లో గోల్డ్ మెడలిస్ట్‌గా నిలిచారు. పార్లమెంట్ ప్రాంగణంలో ఉన్న ధ్యాన భంగిమలోని మహాత్మాగాంధీ విగ్రహం, గుర్రంపై ఉన్న ఛత్రపతి శివాజీ విగ్రహం ఆయన రూపొందించిన ప్రముఖ శిల్పాలు. దేశ తొలి ఉప ప్రధాని సర్దార్ పటేల్ విగ్రహం 'స్టాట్యూ ఆఫ్ యూనిటీ'తో ఆయన ప్రతిభను మరోసారి చాటి చెప్పారు. రామ్ సుతార్‌కు పద్మశ్రీ (1999), పద్మభూషణ్ (2016) పురస్కారాలు అందుకున్నారు.

## గ్రామ జనాభా 1,500...
## 27,000కుపైగా జననాలు!



**ముంబయి:** మహారాష్ట్రలోని యావత్మల్ జిల్లా అర్ని తహసీల్‌లోని షెందురుసాని గ్రామ పంచాయతీ జనాభా కేవలం 1,500. అయితే ఈ ఏడాది సెప్టెంబరు నుంచి నవంబరు మధ్య కేవలం మూడు నెలల్లోనే 27,397 జననాలు ఆ గ్రామంలో నమోదయ్యాయి. కాగా, ఈ విషయం తెలిసి జిల్లా ఆరోగ్యశాఖ అధికారులు షాక్ అయ్యారు. ఆ గ్రామాన్ని సందర్శించారు. అసాధారణ రీతిలో నమోదైన జననాల ధృవీకరణ కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. దీంతో అతిపెద్ద జనన ధృవీకరణ పత్రాల కుంభకోణం బయటపడింది. జనన, మరణ నమోదు వ్యవస్థ (సివిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్)ను సైబర్ నేరగాళ్లు హ్యాక్ చేసినట్లు గుర్తించారు. పంచాయతీ సీఆర్ఎస్ లాగిన్ ఐడీ ముంబైకి మ్యాప్ అయ్యిందని తెలుసుకుని అధికారులు షాక్ అయ్యారు. మరోవైపు జిల్లా పరిషత్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కూడా పంచాయతీ శాఖ డిప్యూటీ సీఈవో అధ్వర్యంలో విచారణ కమిటీ ఏర్పాటు చేశారు. మూడు నెలల్లో నమోదైన 27,397 జననాలు, ఏడు మరణాలు పంచాయతీ పరిధికి వెలుపల ఉన్నట్లు ఆ కమిటీ నిర్ధారించింది. ఈ నేపథ్యంలో జిల్లా ఆరోగ్య అధికారి ఈ స్కామ్‌పై యావత్మల్ నగర పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో ఐటీ చట్టంతోపాటు వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బీజేపీ సీనియర్ నేత కిరీట్ సోమయ్య ఆ గ్రామాన్ని సందర్శించారు. అక్కడ నమోదైన జననాల్లో 99 శాతం పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్‌కు చెందిన వ్యక్తులవేనని తెలిపారు. ఈ నేపథ్యంలో సీఎం దేవేంద్ర ఫడ్నవిస్‌తో మాట్లాడినట్లు చెప్పారు. ఈ జననాల నమోదులన్నీ రద్దు చేయాలని డిమాండ్ చేసినట్లు ఆయన వెల్లడించారు.

## ఎయిరిండియా విమానానికి తప్పిన ముప్పు

**కొచ్చి:** ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ విమానం కొచ్చి అంతర్జాతీయ విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండ్ అయినట్లు ఓ అధికారి గురువారం తెలిపారు. 160 మంది ప్రయాణికులతో జెడ్డా నుండి కోజికోడ్ బయలుదేరిన విమానంలో ల్యాండింగ్ గేర్, టైర్ వైఫల్యమైనట్లు వెల్లడించారు. అత్యవసర పరిస్థితుల్లో గురువారం ఉదయం 9.07 గంటలకు విమానాన్ని కొచ్చిలో సురక్షితంగా దించినట్లు ఆ అధికారి ప్రకటించారు. జెడ్డా నుండి కోజికోడ్‌కు బయలుదేరిన ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ విమానం ఐఎక్స్ 398ను అత్యవసరంగా సురక్షితంగా ల్యాండింగ్ చేయడంలో తాము విజయం సాధించినట్లు కొచ్చి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ ఒక ప్రకటన విడుదల చేసింది. కుడివైపు ప్రధాన ల్యాండి ంగ్ గేర్, టైర్ వైఫల్యం చెందడంతో విమానంలో సాంకేతిక సమస్య ఎదురైందని, దీంతో అత్యవసరంగా ఈ విమానాన్ని కొచ్చికి మళ్లించినట్లు ఆ ప్రకటన తెలిపింది.

## కార్మిక ఆధారిత ఎగుమతులపై
# సుంకాలు రద్దు



- భారత్–ఒమన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై సంతకాలు
- వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి అమలు

**మస్కట్:** భారత్–మస్కట్ దేశాలమధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరింది. కార్మికుల ఆధారిత కీలకరంగాల ఉత్పత్తులపై సుంకాలు లేకుండా భారత్ ఎగుమతులను ఒమన్ దేశం అంగీకరించడం ఈ ఒప్పందంలో ప్రధానాంశం. ఈ ఒప్పందాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ చరిత్రాత్మకమై నిర్ణయంగా పేర్కొన్నారు. ఒమన్ ఈ అవకాశం ఇవ్వడంతో భారత్ కూడా కొన్ని సుంకాల రాయితీలు ఇచ్చింది. అమెరికాకు భారత్ ఎగుమతులపై ట్రంప్ యాభైశాతం సుంకాల భారం మోపడంవల్ల కలిగిన నష్టంతో సమస్యలో ఉన్న ఎగుమతిదారులకు ఈ ఒప్పందం ఊరట కలిగిస్తుంది. రత్నాలు, ఆభరణాలు, వస్త్రాలు, తోలు ఉత్పత్తులు, చెప్పులు, క్రీడా వస్తువులు, ప్లాస్టిక్స్, గృహోపకరణాలు, వ్యవసాయ ఉత్పత్తులు, ఇంజనీరింగ్ ఉత్పత్తులు, ఫార్మాస్యూటికల్స్, వైద్యరంగానికి సంబంధించిన పరికరాలు, ఆటోమొబైల్స్ వంటి అన్ని వస్తువులను మస్కట్ దేశం దిగుమతి చేసుకున్న తర్వాత ఒక్క రూపాయి కూడా సుంకాలను వసూలు చేయదు. ప్రస్తుతం ఈ వస్తువులపై ఒమన్ దేశం 5–100 వరకూ సుంకాలు వసూలు చేస్తోంది. ఈ ఒప్పందం ప్రకారం ఒమన్ ప్రధానమంత్రి, సుల్తాన్ హైతమ్ బిన్ తారిక్ ఆహ్వానం మేరకు గురువారం ఒమన్‌లో పర్యటించిన ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఘన స్వాగతం లభించింది. రాజధాని మస్కట్‌లో ప్రధామంత్రి బిన్ తారిక్‌తో మోదీ చర్చల అనంతరం వారిద్దరి సమక్షంలో భారత వాణిజ్య మంత్రి పీయూశ్ గోయల్, ఒమన్ వాణిజ్య,పరిశ్రమలు,పెట్టుబడుల ప్రోత్సాహకమంత్రి క్వాజీ బిన్ మొహ్మద్ అల్ యూసెఫ్‌లు సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం (సిఇపిఎ)పై సంతకాలు చేశారు. వచ్చే ఏడాది (2026) ఆర్థికసంవత్సరం తొలి త్రైమాసికం నుండి ఈ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అమలులోకి వచ్చే అవకాశం ఉంది. ఒమన్‌దేశం పూర్తిగా సుంకాలు రద్దుచేసిన నేపథ్యంలో భారత ప్రభుత్వం కూడా మొత్తం టారిఫ్ లైన్స్‌లో 77.79 శాతం మేరకు ఆ దేశ ఉత్పత్తులకు సుంకాల రాయితీలు ఇచ్చింది. కాగా ఒమన్‌లో నరేంద్రమోదీ భారత్–ఒమన్ వ్యాపార వేదిక సమావేశంలో ప్రసంగించారు. ఒమన్‌తో ద్వైపాక్షిక ఒప్పందంవల్ల పెట్టుబడులకు కొత్త శక్తి సామర్థ్యాలు సమకూరుతాయన్నారు. ఇరుదేశాల వృద్ధికి గొప్ప అవకాశాలను సృష్టించుకోవచ్చునన్నారు. ఈనాడు ఈ ఒప్పందం ద్వారా ఒక చరిత్రాత్మకమైన నిర్ణయం తీసుకున్నామని , రాబోయే దశాబ్దాలపై దీని ప్రభావం కనిపిస్తుందన్నారు. ఈ సిఇపిఎ ఒప్పందం రెండు దేశబూల భాగస్వామ్యానికి కొత్త విశ్వాసాన్ని ఇస్తుందని, 21వ శతాబ్దంలో కొత్త శక్తిని ఇస్తుందన్నారు. భారత ఎగుమతిదారులకు ఈ వాణిజ్య ఒప్పందం గొప్ప అవకాశాలను ఇస్తుందని మంత్రి పీయూశ్ గోయల్ అన్నారు. సూక్ష్మ ,చిన్న,మధ్యతరగతి పరిశ్రమలకు ఈ ఒప్పందం ఎంతో ముఖ్యమైనదని, దేశ ప్రయోజనాలను కాపాడుతుందన్నారు. బ్రిటన్‌తో కూడా భారతదేశం గడచిన జులై నెలలో సమగ్ర వాణిజ్య ఒప్పందంపై సంతకాలు చేసింది. మధ్యాసియాలో కూడా భారతదేశం ఇప్పుడు తన ఉనికిని విస్తరించుకుంటున్నది. 2022 మే నెలలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌తో భారతదేశం ఒప్పందాన్ని అమలు చేసింది. ఖతార్ దేశంతో కూడా త్వరలో వాణిజ్య ఒప్పందంపై చర్చలు ప్రారంభం కానున్నాయి.

### ప్రవాస భారతీయులలో మోదీ

21వ శతాబ్దపు భారతదేశం 'పెద్ద','వేగవంతమైన' నిర్ణయాలు తీసుకుంటుందని, పెద్ద లక్ష్యాలను నిర్దేశించుకుని, నిర్దిష్ట కాలపరిమితిలో ఫలితాలను సాధిస్తూ ముందుకు సాగుతోందని ప్రధానమ ంత్రి నరేంద్ర మోదీ అన్నారు. రెండు రోజుల ఒమన్ దేశ పర్యటనలో ఉన్న మోదీ గురువారం మ స్కట్‌లో భారతీయ విద్యార్థులు, ప్రవాసభారతీయులతో నిర్వహించిన సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు. సహజీవనం, సహకారం భారతీయ ప్రవాసుల ప్రత్యేక లక్షణంగా ఉందని ప్రధానమంత్రి నొక్కి చెప్పారు. భారతదేశం పరివర్తనాత్మక వృద్ధి అభివృద్ధి, మార్పు వేగం, స్థాయి, దాని ఆర్థిక వ్యవస్థ బలాన్ని వివరిస్తూ గత త్రైమాసికంలో ఎనిమిది శాతానికి పైగా వృద్ధిని సాధించడాన్ని మో దీ ఉదహరించారు. అధిక వృద్ధి రేటుతో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల లో ఒకటిగా మారే దిశగా భారతదేశం స్థిరంగా పయనిస్తోందని, ప్రపంచం సవాళ్లతో సతమతమవుతున్న సమయంలో ఇది జరిగిందని ఆయన అన్నారు.'మైత్రి పర్వ్' పేరుతో నిర్వహించిన ఈ కా ర్యక్రమంలో, వివిధ భారతీయ పాఠశాలల నుండి 700 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సంవత్సరం ఒమన్‌లోని భారతీయ పాఠశాలలకు ప్రత్యేక ప్రాముఖ్యతను కలిగి ఉందని, ఆ దే శంలో వాటిని స్థాపించి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్నాయని న్యూఢిల్లీలోని ప్రధానమంత్రి కా ర్యాలయం తెలిపింది. అంతరిక్షం భారతదేశం, ఒమన్ మధ్య సహకారంలో ఒక ముఖ్యమైన భాగమని మోదీ అన్నారు. మస్కట్‌తో అంతరిక్ష సహకార ఒప్పందం కింద ఇస్రో ఇండియాఒమన్ స్పే స్ పోర్టల్‌ను అభివృద్ధి చేసిందని పేర్కొన్నారు.

## క్షమాపణ చెప్పకపోతే చంపేస్తాం
### నితీశ్ కుమార్‌కు పాక్ గాంగ్‌స్టర్ బెదిరింపు



**పట్నా:** హిజాబ్ వివాదంలో చిక్కుకున్న బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌కు వచ్చిన బెదిరింపు వీడియో సంచలనంగా మారింది. ఇప్పటికే ఈ సంఘటపై కాంగ్రెస్, ఆర్జేడీ తీవ్రంగా స్పందించాయి. నితీశ్ రాజీనామా చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేయగా, నితీశ్ మానసిక స్థితిపై ఆర్జేడీ అనుమానం వ్యక్తం చేసింది. బీహార్ సీఎం వెంటనే ఆ మహిళకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని నటి జైరా వసీం డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే. తాజాగా నితీష్ కుమార్‌కు పాకిస్థాన్‌కు చెందిన ఒక గ్యాంగ్‌స్టర్ ద్వారా సోషల్ మీడియాలో బెదిరింపులు వచ్చాయి. ఈ సంఘటనపై క్షమాపణ చెప్పాలని సీఎంను గ్యాంగ్‌స్టర్ షాజాద్ భట్టి డిమాండ్ చేసినట్టు తెలుస్తోంది. ముస్లిం మహిళతో నితీశ్ ప్రవర్తించిన తీరును ప్రస్తావిస్తూ ఆ మహిళకు క్షమాపణ చెప్పకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని భట్టి హెచ్చరించాడు. బాధ్యతా యుతమైన పదవిలో ఉండి ఇలా ప్రవర్తించడం తగదని వ్యాఖ్యానించినట్టు సమాచారం. ఈ వీడియోపై ఎలాంటి ధవీకరణ లేనప్పటికీ, బీహార్ డీజీపీ వినయ్‌కుమార్ స్పందించారు. ఈ విషయాన్ని పరిశీలించమని పట్నా ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌ను కోరినట్లు చెప్పారు. ఇంతకుమించి ప్రస్తుతానికి వివరాలేమీ లేవంటూ... తదుపరి వ్యాఖ్యానించడానికి ఆయన నిరాకరించారు, ఈ వీడియోపై అధికారిక విచారణ అనంతరం బెదిరింపులను పరిశీలిస్తామన్నారు.


## శబరిమల బంగారం
## చోరీ కేసులో పురోగతి

**తిరువనంతపురం:** శబరిమల బంగారం చోరీ కేసులో ప్రత్యేక దర్యాప్తు బందం (సిట్) కొంత పురోగతి సాధించింది. దీనికి సంబంధించి ఓ ప్రవాస వ్యాపారి వాంగ్మూం నమోదు చేయగలిగింది. పండలం స్థానికుడైన ప్రవాస వ్యాపారి నుంచి వివరణాత్మక వాంగ్మూలం సేకరించింది. ఆ సమాచారాన్ని ప్రవాస దర్యాప్తు బందంతో పంచుకున్నది. ఆ వాంగ్మూలం ఆధారంగా సిట్ తదుపరి దర్యాప్తుకు సిద్ధమవుతోంది. ఇటీవల, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రమేష్ చెన్నితాల శబరిమల బంగారు దోపిడీ వెనుక అంతర్జాతీయ పురాతన వస్తువుల స్మగ్లింగ్ ముఠా ఉన్నట్లు తనకు సమాచారం అందిందని ఆరోపణలు, ఫిర్యాదులు చేసిన సంగతి తెలిసిందే. ఆయన ఫిర్యాదులో నిందితుడిగా ఉన్న దుబాయ్ వ్యాపారవేత్త నుంచి సిట్ గతంలో వాంగ్మూలం నమోదు చేసింది. దోపిడీలో పాల్గొన్న ఒకరితో తనకున్న వ్యక్తిగత అనుభవాల గురించి ఆ వ్యాపారవేత్త చెప్పాడు. కానీ అందుకు సంబంధించి ఎటువంటి పత్రాలను ఇంతవరకు అతడు సమర్పించలేదు.

## జెడ్‌పి ఎన్నికల్లో ఆప్ హవా

**చండీగఢ్:** పంజాబ్‌లోని జిల్లా పరిషత్ ఎన్నికల్లో పాలక ఆమ్ ఆద్మీ పార్టీ విజయం సాధించింది. ఇప్పటివరకు అందిన సమాచారం ప్రకారం... పంచాయతీ సమితిలోని మెజారిటీ జోన్‌లలో ఆధిక్యంలో కొనసాగుతున్నట్లు అధికారులు గురువారం తెలిపారు. బ్యాలెట్ పేపర్ల లెక్కింపు కొనసాగుతోందని, మరికొన్ని గంటల్లో తుది ఫలితాలు వెల్లడికానున్నాయని అన్నారు. జిల్లా పరిషత్‌లో ఇప్పటివరకు వెలువడిన 317 జోన్‌ల ఫలితాల్లో 201 జోన్‌లలో ఆప్ విజయం సాధించింది. కాంగ్రెస్ 60 జోన్‌లతో రెండవ స్థానంలో, శిరోమణి అకాలీదళ్ (ఎస్ఏడీ) 39 జోన్‌లతో మూడవ స్థానంలో, బీజేపీ 4, బీఎస్పీ 3, స్వతంత్రులు 10 మంది విజయం సాధించారు. పంచాయతీ సమితి ఎన్నికల్లో మెజారిటీ జోన్‌లలో ఆప్ ఆధిక్యంలో ఉన్నట్లు అధికారులు తెలిపారు.

## ఎస్ఐఆర్ గణన ఫారాల సమర్పణ
## గడువు పొడిగించండి: 'సుప్రీం'



**న్యూఢిల్లీ:** ఎస్ఐఆర్ గణన ఫారాల సమర్పణ తేదీని పొడిగించాలని భారత ఎన్నికల సంఘం (ఈసీఐ)ని సుప్రీంకోర్టు గురువారం ఆదేశించింది. ఉత్తరప్రదేశ్, కేరళ సహా వివిధ రాష్ట్రాల్లోని వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని... ఎస్ఐఆర్ 2026 ఓటర్ల జాబితా కింద గణన ఫారాల సమర్పణ తేదీ పొడిగించాలన్న అభ్యర్థనలపై సానుభూతి దక్పథంతో నిర్ణయం తీసుకోవాలని ఈసీఐని సుప్రీంకోర్టు కోరింది. ఎస్ఐఆర్ రాజ్యాంగబద్ధతపై విచారణను 2026 జనవరి 6కి వాయిదా వేస్తున్నట్లు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోమాల్య బాగ్చితో కూడిన ధర్మాసనం పేర్కొంది. కేరళ షెడ్యూల్‌ను ముందుగా సవరించారు. గణన గడువును డిసెంబర్ 18కి వాయిదా వేశారు. అలాగే ముసాయిదా ఓటరు జాబితాను డిసెంబర్ 23న ఈసీఐ ప్రచురించనుంది. అయితే ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి వస్తే... సవరించిన తుది గడువు డిసెంబర్ 26తో ముగియనుంది. ఈ అంశాలను సీనియర్ న్యాయవాదులు సుప్రీంకోర్టులో లేవనెత్తారు. 2027లో యూపీ అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉండగా... ఇంతముందుగా ఈ ప్రక్రియను ఎందుకు నిర్వహించారని బారాబంకి ఎంపీ తనుజ్ పూనియా సహా యూపీ ఎస్ఐఆర్‌ను సవాలు చేస్తున్న పిటిషనర్ల తరపున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా ప్రశ్నించారు. ముసాయిదా జాబితా నుండి 25 లక్షల మంది ఓటర్లు తొలగించనున్నట్లు కేరళ తరపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ పేర్కొన్నారు. రాష్ట్రంలో గణన దశకు చివరి తేదీ డిసెంబర్ 18 అని అన్నారు. జాబితాలో భర్తను మినహాయించారని, భార్యను చేర్చారని, అధికారులకు ఈ విషయం తెలిస్తే... వారు భార్యను కూడా తొలగిస్తారని అన్నారు. వాదనలు విన్న ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణను శీతాకాలపు సెలవుల తర్వాత జనవరి 6న చేపడతామని ఆదేశించింది.

## 'కర్మశ్రీ'కి మహాత్మాగాంధీ పేరు: మమత



**కోల్‌కతా:** జాతీయ ఉపాధి హామీ పథకం పేరును 'వీబీజీ రామ్ జీ'గా మార్చడంపై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్రంగా మండిపడ్డారు. కొన్ని రాజకీయ పార్టీలు జాతీయ నాయకులను గౌరవించకపోయినా... తాము గౌరవిస్తామని బీజేపీని పరోక్షంగా ఉద్దేశిస్తూ అన్నారు. తమ ప్రభుత్వ ఉపాధి హామీ పథకం 'కర్మశ్రీ'కి మహాత్మా గాంధీ పేరు పెట్టనున్నామని ప్రకటించారు. 'కేంద్ర ఉపాధి హామీ పథకం పేరు మార్చాలని నిర్ణయించినందుకు సిగ్గుపడుతున్నా. నేనూ ఈ దేశ పౌరురాలినే. మనం ఇప్పుడు జాతిపితను కూడా మరచిపోతున్నాం' అని గురువారం ఓ బిజినెస్ కాంక్లేవ్‌లో మమత వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో చేపడుతున్న కర్మశ్రీ పథకానికి మహాత్మా గాంధీ పేరు పెడుతున్నామన్నారు. ఎంజీఎన్ఆర్ఈజీఏ స్థానంలో వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్(గ్రామీణ్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపిన నేపథ్యంతో మమత ఈ ప్రకటన చేశారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద రాష్ట్రానికి వచ్చే నిధులను కేంద్రం అడ్డుకుంటోందని మమత ఆరోపించారు. కర్మశ్రీ పథకం కింద లబ్ధిదారులకు 75 రోజులపాటు పని కల్పిస్తున్నామన్నారు. భవిష్యత్తులో దీనిని 100 రోజులకు పెంచే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందన్నారు. కేంద్ర నిధులు ఇవ్వనప్పటికీ రాష్ట్ర నిధులతోనే దీనిని కొనసాగిస్తున్నామని చెప్పారు.

## డిఎంకె దుష్టశక్తి: విజయ్



**ఈరోడ్:** తమిళనాడులో డిఎంకె ప్రభుత్వంపై టివికె పార్టీ అధినేత విజయ్ విమర్శలు గుప్పించారు. నీట్ పరీక్ష మినహాయింపు, శాంతిభద్రతల సమస్యలపై స్టాలిన్ ప్రభుత్వాన్ని నిందించారు. డీఎంకే పార్టీకి సమస్యలు ఫెవికాల్‌తో ముడిపడి ఉన్నాయని, వాటిని వేరు చేయలేమని వ్యాఖ్యానించా రు. అధికార డిఎంకెను దుష్టశక్తిగా, తన పార్టీ టీవీకే(తమిళగ వెట్రి కజగం)ను స్వచ్ఛమైన శక్తిగా అభివర్ణించారు. పోరాటం స్వచ్ఛమైన శక్తికి, చెడుకుమధ్య అని విజయ్ చెప్పారు. విజయ్ గురువారం మధ్యాహ్నం ఈరోడ్ జిల్లాలో భారీ ర్యాలీ నిర్వహించారు. సెప్టెంబర్ 27న కరూర్‌లో జరిగిన తొక్కిసలాటలో 41 మంది మరణించిన తర్వాత రాష్ట్రంలో ఆయన పెద్ద ఎత్తున జరిపిన సభ ఇదే కావడం విశేషం. ఈ ర్యాలీ ద్వారా విజయ్ వచ్చే ఏడాది జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు తన ప్రచారానికి స్వరం సిద్ధం చేసుకున్నారు. ర్యాలీకి వచ్చిన జనసమూహాన్ని సురక్షితంగా వెళ్లమని విజయ్ విజ్ఞప్తి చేశారు. ఈ ర్యాలీ ఏఐఏడీఎంకే మాజీ నాయకుడు కేఏ సెంగొట్టయన్ స్వస్థలం విజయమంగళం సమీపంలో జరగడం ప్రాధాన్యం సంతరించుకుంది. సెంగొట్టయన్ గత నెలలో ఏఐఏడీఎంకే నుండి బహిష్కరణకు గురైన తర్వాత విజయ్ పార్టీ టీవీకేలో చేరారు. ఆయనను సీనియర్ రాజకీయ నాయకుడు, అద్భుతమైన ప్రచార వ్యూహకర్తగా పరిగణిస్తారు. కరూర్ తొక్కిసలాట ఘటన తర్వాత విజయ్ నిర్వహించిన రెండవ పెద్ద బహిరంగ సభ ఇదే కావడం విశేషం. మొదటి సభ గత వారం పుదుచ్చేరిలో జరిగింది. కాగా, తోపులాట, తొక్కిసలాటకు ఆస్కారం ఇవ్వకుండా కార్యకర్తలను నిర్ణీత సమయంలో లోనికి అనుమతించడం, నిర్ణీత సమయంలో విజయ్ అక్కడికి వచ్చే విధంగా ఆదేశాలు ఇచ్చారు. ఇక్కడ ఏర్పాట్లను టీవీకే వర్కింగ్ కమిటీ సమన్వయకర్త సెంగొట్టయన్, ప్రధాన కార్యదర్శి భుస్సీ ఆనంద్ పర్యవేక్షించారు. గుర్తింపు కార్డులు ఉన్న కేడర్‌ను మాత్రమే లోనికి అనుమతించే విధంగా ఏర్పాట్లు చేశారు.

## తాగడానికి నీళ్లే లేవు... బాటిళ్లకు నాణ్యతా?



**న్యూఢిల్లీ:** నీళ్ల బాటిళ్లకు అంతర్జాతీయ నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదంటూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. మన దేశంలోని చాలా ప్రాంతాల్లో ప్రజలకు కనీస తాగునీరే అందడం లేదని అత్యున్నత న్యాయస్థానం తెలిపింది. ఇది కేవలం లగ్జరీ వ్యాజ్యమే అంటూ పిటిషన్‌ను తిరస్కరించింది. ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ నాణ్యతా ప్రమాణాలు మెరుగుపర్చేలా ఆదేశాలు జారీ చేయాలంటూ సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలైంది. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చితో కూడిన ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. 'ఇది అర్బన్‌రిచ్ మనస్తత్వంతో వేసిన పిటిషనే. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ చాలా మందికి తాగునీటి సరఫరా సరిగా లేదు. వారు శుద్ధి చేయని జలాలపై ఆధారపడుతున్నారు. ముందు వారి సంగతి ఆలోచిద్దాం. నీళ్ల బాటిళ్ల నాణ్యత గురించి తర్వాత చూద్దాం' అని ధర్మాసనం తెలిపింది. 'అమెరికా, జపాన్, ఈయూ మార్గదర్శకాలను మన దేశంలో ప్రవేశపెట్టగలమా అనే విషయాన్ని మీరు ఆలోచించుకోవాలి. భారత్‌లోని వాస్తవిక పరిస్థితులు తెలుసుకోవాలి. గాంధీజీ దేశానికి వచ్చినప్పుడు... ఆయన చాలా మారుమూల ప్రాంతాల్లో పర్యటించారు. మీరు కూడా అలా అభివదికి నోచుకోని ప్రాంతాలు సందర్శించండి. అక్కడి ప్రజలు తాగునీటి కోసం ఎలాంటి ఇబ్బందులు పడుతున్నారో చూడండి. అప్పుడు మీకు మన దేశం అంటే ఏంటో అర్థమవుతుంది' అని పిటిషనర్‌కు సుప్రీం కోర్టు ధర్మాసనం సూచించింది.

## న్యాయ వ్యవస్థలో దురదృష్టకర విధానం: సిజెఐ

**న్యూఢిల్లీ:** న్యాయ వ్యవస్థలో జరుగుతున్న అవినీతిని అరికట్టేందుకు చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ గట్టి ప్రయత్నం చేశారు. పదవీ విరమణ వయసు దగ్గరపడుతున్న సమయంలో... జడ్జిలు తమ ఆదేశాలతో సిక్సర్లు కొట్టే ప్రయత్నం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఓ కేసు విషయంలో గురువారం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఆ సమయంలో చీఫ్ జస్టిస్ ... న్యాయ వ్యవస్థలో ఓ దురదష్టకరమైన విధానం నడుస్తోందని, పదవీ విరమణ సమీపిస్తున్న జడ్జిలు తమ తీర్పులతో సిక్సర్లు కొట్టే ప్రయత్నం చేస్తున్నారని వ్యాఖ్యానించారు. సుప్రీం ధర్మాసనంలో సీజేఐ సూర్యకాంత్‌తో పాటు జస్టిస్ జోయ్‌మాలా బాగ్చీ కూడా ఉన్నారు. మధ్యప్రదేశ్‌కు చెందిన ఓ జిల్లా జడ్జి తన పదవీ విరమణకు పది రోజుల ముందు సస్పెన్షన్‌కు గురయ్యారు. తన సస్పెన్షన్‌ను సవాల్ చేస్తూ ఆ జడ్జి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. పదవీ విరమణ సమీపిస్తున్న సమయంలో ఆ జడ్జి రెండు కేసుల్లో కీలక ఆదేశాలు జారీ చేశారు. ఆ తీర్పులపై ఆరోపణలు వచ్చాయి. దీంతో ఆ జడ్జీపై సస్పెన్షన్ విధించారు. పిటిషన్ దాఖలు చేసిన వ్యక్తి తన పదవీ విరమణకు ముందు సిక్సర్లు కొట్టే ప్రయత్నం చేశారని, ఈ అంశంపై లోతుగా ఏమీ చెప్పలేమని అన్నారు. వాస్తవానికి ఆ జిల్లా జడ్జి నవంబరు 30వ తేదీన పదవీ విరమణ కావాల్సి ఉంది. కానీ 19వ తేదీనే ఆయన్ను సస్పెండ్ చేశారు. అయితే ఆ జడ్జి పదవీవిరమణ వయసును మరో ఏడాది కాలం పాటు పొడిగించాలని సుప్రీంకోర్టు తన ఆదేశాల్లో మధ్యప్రదేశ్ సర్కారుకు చెప్పింది. రెండు కీలక ఆదేశాలు ఇచ్చిన అంశం ఆ జడ్జికి కూడా తెలియదని, కానీ పదవీ విరమణ వయసును ఏడాది పొడిగించినట్లు చెప్పారు. రిటైర్మెంట్‌కు ముందు సంచలన ఆదేశాలు ఇవ్వడం జడ్జిలకు ఓ ట్రెండ్‌గా మారిందన్నారు. తన సస్పెన్షన్‌ను ఛాలెంజ్ చేస్తూ హైకోర్టును ఎందుకు ఆశ్రయించలేదని బెంచ్ ప్రశ్నించింది. జిల్లా జడ్జి తరపున సీనియర్ న్యాయవాది విపిన్ సంఘీ వాదించారు. అనుచిత ఆదేశాలు ఇచ్చిన జడ్జిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవడం సరికాదని, దీని కోసం ఆయన్ను సస్పెండ్ చేయలేమని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. పిటిషనర్ హైకోర్టును ఆశ్రయించాలని ఆదేశించింది.

## వీధి కుక్కల కేసు విచారణ వాయిదా




**న్యూఢిల్లీ:** వీధి కుక్కల కేసు విచారణను సుప్రీంకోర్టు జనవరి 7వ తేదీకి వాయిదా వేసింది. ఈ కేసు విచారణలో భాగంగా సుప్రీంకోర్టు గురువారం కీలక వ్యాఖ్యలు చేసింది. మానవత్వం అంటే ఏమిటి అని ప్రశ్నిస్తూ... తదుపరి విచారణలో ఓ వీడియో ప్రదర్శిస్తామని తెలిపింది. అనంతరం విచారణను జనవరి 7కి వాయిదా వేస్తున్నట్లు జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతాతో కూడిన ధర్మాసనం పేర్కొంది. వీధి కుక్కల కేసులో ఢిల్లీ మునిసిపల్ కార్పొరేషన్ (ఎంసీడీ) రూపొందించిన కొన్ని నిబంధనలను వ్యతిరేకిస్తూ ఒకరు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. వాటి పట్ల అమానవీయ ప్రవర్తన కనిపిస్తుందని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఎంసీడీ పూర్తి విరుద్ధంగా కొన్ని నిబంధనలు రూపొందించిందని, డిసెంబర్‌లోనే అధికారులు ఈ నిబంధనలు అమలు చేయవచ్చని పిటిషనర్ తరపున హాజరైన సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ పేర్కొన్నారు. వీధి కుక్కలను తొలగించవచ్చని, అయితే వాటి కోసం షెల్టర్ల నిర్మాణం పూర్తి కాలేదని అన్నారు.


SHRIRAM Finance వాహనముల బహిరంగ వేలం ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా ఈ క్రింది వాహనములు వాయిదాలు సకాలంలో చెల్లించని కారణంగా స్వాధీనపరుచుకున్న వాహనములు ఉన్నవి ఉన్నట్లుగా వేలం ద్వారా విక్రయించుటకు నిర్ణయించబడినది.

| S.No | VEHICLE NO | Customer Name | MAKE & MODEL | YEAR |
|---|---|---|---|---|
| 1 | TS03UB-8773 | SANGANI SURYA KIRAN | TOYOTA INNOVA CRYSTA-P | 2017 |
| 2 | TS36T-8197 | RENUKA GOLLENA | AL 2518 FBT-T | 2018 |
| 3 | AP31TH-8989 | CHINTHAKINDI HARIKA | AL VIKING FBV-P | 2014 |

AUCTION DATE:20-12-2025
VENUE : SHRIRAM AUTOMALL INDIA LTD, PUNNEL CROSS ROAD, BOLLIKUNTA, WARANGAL
గమనిక : వేలం తేది ప్రకటన నుండి బండి అమ్ముడు అయే వరకు వర్తించును
SHRIRAM FINANCE LIMITED
D.No:5-11-503 & 504, Kandakatla Gateway 3rd floor, KUC X Road, Hanamkonda. Cell : 9849955900 & 9573787776

SHRIRAM Finance వాహనముల బహిరంగ వేలం ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా ఈ క్రింది వాహనములు వాయిదాలు సకాలంలో చెల్లించని కారణంగా స్వాధీనపరుచుకున్న వాహనములు ఉన్నవి ఉన్నట్లుగా వేలం ద్వారా విక్రయించుటకు నిర్ణయించబడినది.

| S.No | VEHICLE NO | Customer Name | MAKE & MODEL | YEAR |
|---|---|---|---|---|
| 1 | TS30K 2529 | Mallesh Budige | Ertiga VDI Bs4 Diesel 7 Seater | 2016 |
| 2 | TG27T0617 | Pandhiboina Saraiah | Bajaj Maxima Bs6 | 2024 |
| 3 | TS27G3338 | Guguloth Bhagya | Eicher 380 | 2023 |
| 4 | TS30A2477 | Jamandla Mahender | John Dere 5310 Harvester | 2017 |
| 5 | TS32C5761 | Siddlu Gulla | Tafe Cruzer 7504 Combine Harvester | 2018 |

AUCTION DATE:20-12-2025
VENUE : SHRIRAM AUTOMALL INDIA LTD, PUNNEL CROSS ROAD, BOLLIKUNTA, WARANGAL
గమనిక : వేలం తేది ప్రకటన నుండి బండి అమ్ముడు అయే వరకు వర్తించును
SHRIRAM FINANCE LIMITED
H.No.6-2-7/35-B, 3rd Floor, Hyderabad Raod, Jangaon. Cell - 9985217519 , 98499 11793

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ GHMC
EE-Div16/EE/Divn.16/(SBZ)/GHMC
NIT No.35/Cir-16/Engg-Div-16/SBZ/GHMC/2024, తేది:17.12.2025
పని పేరు: జిహెచ్ఎంసి, సికింద్రాబాద్ జోన్, అంబర్‌పేట్ సర్కిల్-16లో నిర్వహణ పనులు (రోడ్ నిర్వహణ పనులు). మొత్తం టెండర్ విలువ: రూ.198.50 లక్షలు, క్ర.సం.1 నుండి క్ర.సం.7 వరకు ప్రారంభ తేది: 19.12.2025న మ.3.30గం.ల నుండి, బిడ్ స్వీకరణకు ఆఖరి తేది & సమయం: 24.12.2025న మ.3.30గం.ల వరకు, శ్రీమతి డి.అశలత, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-16, సర్కిల్-16, అంబర్‌పేట్, సికింద్రాబాద్ జోన్, జిహెచ్ఎంసి. సెల్: 9963550657 / 6309920591. సంప్రదించవలసిన చిరునామా: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-16, ఎస్‌బిజెడ్, జిహెచ్ఎంసి అబిడ్స్, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్. మరిన్ని వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా www.tender.telangana.gov.inలో చూడవచ్చు.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-16, ఎస్‌బిజెడ్, జిహెచ్ఎంసి.
DIPR R.O. No. : 12140-PP/CL/ADVT/1/2025-26, Date: 18-12-2025

సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్
ఆపరేషన్: రూరల్ జోన్: హైదరాబాద్.
'ఆదా చేసిన విద్యుత్తే ఉత్పత్తి చేసిన విద్యుత్'
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు - 19/2025-26
వివరాలు:- కొత్త స్పెసిఫికేషన్ నెం. 17/25-26, 18/25-26, 19/25-26, 20/25-26 (ఎస్సీలకు రిజర్వ్ చేయబడింది). 21/25-26, 22/25-26, 23/25-26, 24/25-26, 25/25-26, 26/25-26, 27/25-26 (ఎస్సీలకు రిజర్వ్ చేయబడింది), 28/25-26, 29/25-26 (ఎస్టీలకు రిజర్వ్ చేయబడింది), 30/25-26, 31/25-26, 32/25-26 (మహిళలకు రిజర్వ్ చేయబడింది) మరియు స్పెసిఫికేషన్ నెం. 06/25-26 (ఎస్సీలకు రిజర్వ్ చేయబడింది) రీకాల్. 1. బిడ్ డౌన్‌లోడ్ ప్రారంభం: 19.12.2025 మధ్యాహ్నం 14:00 గంటల నుండి. 2. ఆన్‌లైన్‌లో బిడ్ డౌన్‌లోడ్ ముగింపు తేదీ & సమయం: 29.12.2025 మధ్యాహ్నం 14:00 గంటల వరకు. 3. బిడ్ సమర్పణ చివరి తేదీ & సమయం: 29.12.2025 మధ్యాహ్నం 14:30 గంటల వరకు. 4. డిడిలు/బిజిలతో పాటు హార్డ్ కాపీల కోసం చివరి తేదీ & సమయం: 30.12.2025 మధ్యాహ్నం 14:00 గంటలకు. 5. టెక్నికల్ బిడ్ తెరిచే తేదీ & సమయం: 30.12.2025 మధ్యాహ్నం 15:00 గంటలకు. 6. ధరల బిడ్ తెరిచే తేదీ & సమయం: 06.01.2026 మధ్యాహ్నం 15:00 గంటలకు. మరిన్ని వివరాల కోసం దయచేసి www.tender.telangana.gov.in మరియు www.tgsouthernpower.org వెబ్‌సైట్లను సందర్శించండి మరియు కార్యాలయాన్ని సంప్రదించండి. చీఫ్ ఇంజనీర్ /ఆపరేషన్/రూరల్ జోన్, గగన్‌విహార్, నాంపల్లి, హైదరాబాద్. ఫోన్ నెం. 040-29301311.
సం/- చీఫ్ ఇంజనీర్, ఆపరేషన్, రూరల్ జోన్, TGSPDC గగన్ విహార్, నాంపల్లి, హైదరాబాద్.
DIPR R.O. No. : 12167-PP/CL/ADVT/1/2025-26, Date: 18-12-2025

దేవాదాయ - ధర్మాదాయ శాఖ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం
శ్రీ ఆంధోల్ మైసమ్మ దేవాలయము
గ్రా॥ దండుమల్కాపురం, మం॥ చౌటుప్పల్, జి॥ యాదాద్రి భువనగిరి
లేఖ నెం. 29/SAMT/2025 సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం ప్రకటన తేది: 18/12/2025
ఇందుమూలముగా సమస్త భక్త జనులకు తెలియజేయునది ఏమనగా! సదరు దేవస్థానమునకు సంబంధించి 2025-26 సంవత్సరమునకు గాను ఈ క్రింద తెలుపబడిన టెండర్లు సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం ద్వార దేవస్థాన కార్యాలయము నందు తేది : 29/12/2025, సోమ వారము రోజున ఉదయం 11:30 నిర్వహించబడును.
సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం ద్వార :

| క్ర.సం. | వేలంపాటకు పెట్టిన దుకాణం పేరు | కాల పరిమితి | ధారవత్తు రూ. | టెండర్ షెడ్యూల్ ధర |
|---|---|---|---|---|
| 1. | కొబ్బరికాయలు, పూజాసామాగ్రి అమ్ముకొను హక్కు | 10/01/2026 నుండి 09/01/2027 | 5,00,000/- | 1000/- |
| 2. | భక్తులకు టెంట్ సామాగ్రి సరఫరచేయు హక్కు | | 1,00,000/- | 500/- |
| 3. | కిరాణా సామాగ్రి అమ్ముకొను హక్కు | | 2,00,000/- | 500/- |
| సీల్డ్ టెండర్ ద్వార : | | | | |
| 4. | CC కెమరాల నిర్వహణ | 10/01/2026 నుండి 09/01/2027 | 10,000/- | 500/- |

వేలముపాటలో పాల్గొను వారు టెండర్ షెడ్యూల్ కొరకె తేది: 27/12/2025 నుండి తేది: 29/12/2025, ఉదయం 10 గం. దేవస్థాన కార్యాలయములో పొందగలరు. మరిన్ని వివరములకు సంప్రదించ వలసిన ఫోన్ నెం. 9030932493, 9948278478.
సం./- ఎస్.మోహన్ బాబు గ్రేడ్ -1, కార్యనిర్వహణాధికారి
DIPR R.O. No. : 12153-PP/CL/ADVT/1/2025-26, Date: 18-12-2025



# ప్రపంచం
WORLD NEWS

## ఈ వారంలోనే అమెరికా–రష్యా చర్చలు

**మియామి :** ఉక్రేన్‌లో యుద్ధ విరమణకు సంబంధించి అమెరికా–రష్యా మధ్య రాబోయే మూడు రోజుల్లో ఫ్లోరిడాలోని మియామి సిటీలో సంభాషణలు జరుగుతాయని భావిస్తున్నారు. అమెరికా,యూరోపియన్ యూనియన్, ఉక్రేన్ ప్రతినిధుమధ్య బెర్లిన్‌లో విస్తారంగా చర్చల అనంతరం ఈ సంభాషణలు జరుగుతున్నాయి. ఉక్రేన్‌కు అమెరికా సెక్యూరిటీ గ్యారంటీలపై ఇ.యు నాయకులను, జెలెన్స్కీ ప్రతినిధులను ఒప్పించేందుకు ట్రంప్ దూతలు ఈ వారారంభంలోనే చర్చలు జరిపారు. బెర్లిన్‌లో చర్చల తర్వాత ఉక్రేన్ తన ప్రతిపాదనలను అమెరికా మధ్యవర్తులకు అందజేస్తుంది. ఈ ప్రతిపాదనలపై రష్యా అధికారులతో ట్రంప్ దూతలు చర్చలు జరుపుతారు. దీని ఆధారంగా తదుపరి సంభాషణలు, శాంతి ఒప్పంద భవితవ్యం ఆధారపడి ఉంటుంది.

అమెరికా తరపున స్టీవ్ విట్‌కాఫ్, ట్రంప్ అల్లుడు జారెడ్ కుష్నెర్, రష్యా తరపున కిరిల్ దిమిత్రియేవ్ (రష్యా సావరిన్ వెల్త్ ఫండ్ అధిపతి) ఇతరులు పాల్గొంటారు.

## వలసలపై విజయం సాధించాం, యుద్ధాలు ఆపాం

### జాతిని ఉద్దేశించి ట్రంప్ ప్రసంగం
### అమెరికా సైనికులకు క్రిస్మస్ బోనస్



**వాషింగ్టన్ :** క్రిస్మస్ వేడుకల సందర్భంగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. ఏడాది పాలనలో సాధించిన ఘన విజయాలను ఏకరువు పెట్టారు. వలసలపై పాలనాపరమైన విజయం సాధించామని,ప్రపంచవ్యాప్తంగా పది నెలల వ్యవధిలోనే ఎనిమిది యుద్ధాలను ఆపామని ఆయన ప్రకటించారు. గాజా యుద్ధం ఆపామని, ఇరాన్ అణు ప్రమాదాన్ని నివారించామని ప్రకటించుకున్నారు. గడచిన 3000 సంవత్సరాలలో మొదటిసారి పశ్చిమ ఆసియాలో శాంతిని సాధించామన్నారు. ఐదు ప్రధానాంశాలను ఆయన గట్టిగా చెప్పారు. అమెరికా బలంగా ఉంది, ఎన్నో విజయాలు సాధించాం, ఆర్థికంగా ప్రపంచం ఊహించనిస్థానిలో ఎదగబోతున్నాం, అమెరికాకు ఎంతో గౌరవం లభించింది, వలసలను అడ్డుకున్నాం, ఇక మనకు ఎన్నో అవకాశాలు పెరగుతాయి అని ట్రంప్ ప్రధానంగా చెప్పారు.

క్రిస్మస్ సందర్భంగా అమెరికా సైనికులకు ,776 డాలర్లు బోనస్ ప్రకటించారు. ఆర్థిక వ్యవస్థ ఎంతో బలంగా ఉందని ఆయన ప్రకటించారు. టారిఫ్‌లు విధించడంవల్ల దేశానికి ఆదాయం గణనీయంగా పెరిగిందని ప్రజలను ఆయన మెప్పించే ప్రయత్నం చేశారు.బుధవారం రాత్రి జాతిని ఉద్దేశించి 19 నిమిషాలు ప్రసంగించారు. దేశ ఆర్థిక ఆరోగ్యం గురించి బాధపడాల్సిన పనిలేదని ఆయన భరోసా ఇచ్చారు. కానీ అమెరికాలో ఎన్నడూలేనివిధంగా నిరుద్యోగం 4.6 శాతానికి పెరిగిందని ఒకవైపు నివేదికలు వెలువడుతున్న తరుణంలో ట్రంప్ ప్రకటన వచ్చింది. దేశంలో లక్షల మంది ప్రజలు ధరల పెరుగుదల సమస్యలతో బాధపడుతున్న తరుణంలో అమెరికా సైనికులకు ఆయన బోనస్ ప్రకటించడం ముఖ్యాంశంగా మారింది. దేశంలో 1.45 మిలియన్ల మంది సైన్యం ఉన్నారు. వారికి మాత్రమే ఆయన బోనస్ ప్రకటించారు. 2026లో ట్రంప్ ఆయన ప్రభుత్వం,పార్టీ రిఫరెండంను ఎదుర్కోబోతున్నది. కీలకమైన మధ్యంతర ఎన్నికలు ట్రంప్‌కు అగ్నిపరీక్షగా మారనున్నాయి.

**ట్రంప్ మోస్ట్ వరస్ట్ ప్రెసిడెంట్**
**బైడెన్, క్లింటన్, ఒబామా విమర్శలు**

వైట్‌హౌస్‌లో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఏర్పాటు చేసిన శిలాఫలకాలను దేశంలో ఉన్న ముగ్గురు మాజీ అధ్యక్షులు తప్పుపట్టి తీవ్రస్థాయిలో విమర్శించారు. రాజకీయ ఆరోపణలకు తావిచ్చిన ఈ శిలాఫలకాలను ట్రంప్ సమర్థిస్తూ ఈ శిలాఫలకాలను చరిత్రాత్మకమైనవిగా అభివర్ణించగా మాజీ అధ్యక్షుడు జో బైడెన్ ట్రంప్‌ను అసమర్థుడుగా పేర్కొన్నారు. ఇంతకుమును ఎన్నడూ ఇంత చెడ్డ,దుష్ట అధ్యక్షుడు లేడని అన్నారు. మాజీ అధ్యక్షులు బరాక్ ఒబామా, బిల్ క్లింటన్‌లు సైతం డోనాల్డ్ ట్రంప్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. బైడెన్, క్లింటన్, ఒబామా చిత్రాపటాలతో ఆ కిందనే ఏర్పాటు చేసిన శిలాఫలకాలు ఏర్పాటు చేశారు. ఈ ముగ్గురినీ అపకీర్తిపాల్చేసేవిధంగా ఆ ఫలకాలపై రాతలు రాశారు. అసాధారణమైన రీతిలో వైట్‌హౌస్‌లో ఈ శిలాఫలకాలను ఏర్పాటు చేశారు.

## తైవాన్‌కు భారీ ఆయుధ ప్యాకేజీ

### అమెరికాకే తీవ్ర నష్టం : చైనా హెచ్చరిక





**బీజింగ్:** తైవాన్‌కు మునుపు ఎన్నడూలేని రీతిలో రికార్డుస్థాయిలో 11 బిలియన్ డాలర్లు (8.2 బిలియన్ పౌండ్లు) విలువైన ఆయుధాలు సరఫరా చేసే ఒప్పందానికి అమెరికా వైట్‌హౌస్ ఆమోదం తెలియజేసింది. దీనిపై చైనా తీవ్రంగా స్పందించింది. తైవాన్‌కు ఆయుధ సరఫరా ద్వారా చైనాను అడ్డుకోవాలనుకుంటే తనను తాను నిలువునా దహనం చేసుకున్నట్లే అవుతుందని, తైవాన్ భూభాగంలో యుద్ధజ్వాలలు రగిల్చినట్లే కాగలదని హెచ్చరిక చేసింది. చైనాను అడ్డుకునేందుకు ఇలాంటి అమెరికా చర్యలు ఎప్పటికీ విజయవంతం కాబోవని స్పష్టం చేసింది.

తైవాన్‌కు అడ్వాన్స్‌డ్ రాకెట్ లాంఛర్లు, సెల్ఫ్ ప్రొఫెల్డ్ హోవిట్జర్స్, వివిధ రకాల క్షిపణులను ఈ ఒప్పందం కింద తైవాన్‌కు సరఫరా చేసేందుకు అమెరికా గురువారం ఆమోదం తెలియజేసింది. ఐతే ఈ ప్యాకేజీకి ఇంకా అమెరికా చట్టసభ ఆమోదముద్ర వేయాల్సి ఉంది. జనవరినెలలో ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత తైవాన్‌కు ఆయుధాలు విక్రయించేందుకు ఆయన చేసిన రెండో ఒప్పందం ఇది. ఈ సందర్భంగా తైవాన్ రక్షణమంత్రిత్వశాఖ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌కు కృతజ్ఞతలు తెలియజేసింది. తైవాన్‌కు ఇబ్బడిముబ్బడిగా ప్రమాదం పెరుగుతున్న తరుణంలో ఈ ఆయుధాలు రక్షణ వ్యవస్థను బలోపేతం చేసుకోవడానికి దోహదం చేస్తాయని పేర్కొంది. ఇదిలా ఉండగా ఈ పరిణామాలపై చైనా తీవ్రస్థాయిలో మండిపడింది. తైవాన్‌కు బహిరంగంగా అధునాతన ఆయుధాలను సరఫరా చేసేందుకు బహిరంగ వ్యాపార విక్రయ చర్యలు చేపట్టడాన్ని చైనా విదేశీమంత్రిత్వశాఖ తీవ్రంగా ఖండించింది. తక్షణం ఆయుధాల విక్రయ చర్యలను నిలిపివేయాలని అమెరికాను తైవాన్ విదేశీమంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి గువో జియాకున్ డిమాండ్ చేశారు. బీజింగ్‌లో గురువారం ఆయన పత్రికాగోష్టిలో మాట్లాడుతూ, ఈ ఆయుధ విక్రమ ఒప్పందం ఒకే చైనా అనేసూత్రాన్ని, అమెరికా–చైనా మధ్య కుదిరిన ఉమ్మడి ఒప్పందాన్ని కూడా ఉల్లంఘిస్తోందని విమర్శించారు. చైనా భద్రత, ప్రాదేశిక సమగ్రత, సార్వభౌమాధికారాలను ఈ ఆయుధ విక్రయ ఒప్పందం ఖరారు తీవ్రంగా ఉల్లంఘిస్తోందని ఆయన అన్నారు. తైవాన్ జలసంధి అంతటా శాంతి, స్థిరత్వాలను ఈ ఒప్పందం దెబ్బతీస్తుందని హెచ్చరించారు. తైవాన్ స్వాతంత్ర వేర్పాటువాదులు బలవంతంగా స్వాతంత్ర్యంకోసం బలప్రయోగానికి సిద్ధం అవుతున్నారని, అందుకు వారిని ఈ చర్య ఉసిగొల్పుతుందని అన్నారు. ఈ విధమైన అమెరికా చర్యలవల్ల తైవాన్ యుద్ధ సమస్యలలో కూరుకుపోతుందని, చైనాను అదుపు చేయడంకోసం ఇలాంటి చర్యలకు పాల్పడితే అది అమెరికాకే నష్టం కలుగుతుందని ఆయన హెచ్చరించారు.

### సిపిఎన్–యుఎంల్ పార్టీ చైర్మన్‌గా..
## కె.పి.శర్మ ఓలి తిరిగి ఎన్నిక



**కాఠ్మండు :** నేపాల్‌లో సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో సిపిఎన్–యుఎంఎల్ పార్టీ ఛైర్మన్‌గా కె.పి.శర్మ ఓలి తిరిగి ఎన్నికయ్యారు. నేపాల్‌లో ఇటీవల జనరేషన్ జెడ్ విద్యార్థుల ఉద్యమం కారణంగా పదవీచ్యుతుడైన ప్రధానమంత్రి కె.పి.శర్మ ఓలిని 11వ పార్టీ జనరల్ కన్వెన్షన్‌లో నాయకులు నేపాల్–యూనిఫైడ్ మార్క్సిస్ట్ లెనినిస్ట్ (సిపిఎన్–యుఎంఎల్) పార్టీ ఛైర్మన్‌గా ఎన్నుకున్నారు. ఓలికి వ్యతిరేకంగా ఈశ్వర్ పోఖరెల్ (71) పోటీ చేశారు. పోఖరెల్‌కు 584 ఓట్లు లభించగా, కె.పి.శర్మ ఓలికి భారీగా 1,663 ఓట్లు లభించడంతో ఆయన ప్రజాస్వామ్యబద్ధంగా తిరిగి పార్టీ నాయకుడయ్యారు. పార్టీ అత్యున్నత కమిటీలో 19 ఆఫీస్ బేరర్లకుగాను 17 మంది ఓలి తరపు ప్యానల్ నుండి విజయం సాధించారు. పోఖరెల్ ప్యానల్ నుండి ఇద్దరు ఆఫీస్ బేరర్లు గెలిచారు. ఈ సందర్భంగా వందలమంది కాఠ్మండులోని భృకుటిమండపంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. గడచిన పదేళ్ళుగా ఓలి పార్టీ ఛైర్మన్‌గా ఉన్నారు. పోఖరెల్‌కు పార్టీ మాజీ అధ్యక్షుడు బిద్యాదేవి భండారీ మద్దతుగా నిలిచారు. భక్తపూర్ జిల్లా మొదట భారీ బహిరంగ సభలో సిపిఎన్–యుఎంఎల్ పార్టీ సదస్సు ప్రారంభమైంది.

## ఆస్ట్రేలియాలో విద్వేష ప్రసంగాలపై చట్టం

**సిడ్నీ:** ఆస్ట్రేలియాలో విద్వేష ప్రసంగాలను అణచివేస్తామని ఆ దేశ ప్రధానమంత్రి ఆంథోనీ ఆల్బెనీస్ ప్రకటించారు. గడచిన ఆదివారం (డిసెంబరు 14) సిడ్నీ బాండీ బీచ్‌లో యూదుల ఉత్సవం హనుక్కా వేడుకలు చేసుకుంటున్న వందల మందిపై తండ్రీ కొడుకులు కాల్పులు జరిపిన ఘటనను ఆస్ట్రేలియా ప్రభు త్వం చాలా తీవ్రంగా పరిణించింది.

ఆస్ట్రేలియాలో ఇకమీదట విద్వేష ప్రసంగాలకు, హింస, ఉగ్రవాద చర్యలకు అవకాశం లేకుండా అణచివేస్తామని, కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ఆస్ట్రేలియా పార్లమెంటు ఈ మేరకు కఠిన చట్టాలు తెచ్చేందుకు దృష్టి సారించిందని ఆల్బెనీస్ చెప్పారు. విద్వేష ప్రసంగాలు ప్రోత్సహించేవారి వీసాలను రద్దుచేస్తామని హెచ్చరించారు. ఈ మేరకు వీసాలు రద్దు చేయడానికి హోంశాఖకు అదనపు అధికారాలు సమకూర్చినట్లు చెప్పారు. ఉగ్రవాదాన్ని అణచివేయాలంటే, ఆస్ట్రేలియా అంతకంటే బలంగా, పటిష్టంగా ఉండాలన్నారు. గడచిన ఆదివారం జరిగిన కాల్పుల్లో 15 మంది యూదు కుటుంబీకులు మరణించారు. ఈ ఘటనపై ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలు స్పందించాయి. ఇస్లామిక్ రాడికల్ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా అన్ని దేశాలు స్పందించి పోరాటం చేయాలని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కూడా విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉండగా బాండీబీచ్‌లో కాల్పులు జరిపిన తండ్రీ కొడుకులలో తండ్రి సాజిద్ అక్రమ్ భారతదేశం హైదరాబాద్ టోలీచౌకికి చెందినవాడని వార్తలు వెలువడిన తర్వాత భారత ప్రభుత్వం కూడా ఈ కేసు దర్యాప్తు నిమిత్తం ఒక బృందాన్ని సహాయంగా పంపాలని నిర్ణయించుకుంది. ఐఎస్ఐఎస్ కార్యకలాపాలకు, సాజిద్ అక్రమ్‌కు ఉన్న సంబంధాలు ఏమిటో తెలుసుకోవడానికి ఆస్ట్రేలియా అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. ఈ దర్యాప్తులో భారతదేశం కూడా భాగస్వామిగా ఉండాలని భావిస్తోంది.

## ఓటు ధర ఘనం
(మూడవ పేజీ తరువాయి)

రికార్డు స్థాయికి చేరుకుంది. పోటీలో ఉన్న అభ్యర్థులందరూ తటస్థ ఓట్లకు టెండర్లు వేసి భారీ మొత్తమే చెల్లించుకున్నారు. ఐదు ఓట్లు కలిగిన ఓ కుటుంబానికి ఓ గ్రామంలో రూ.1.20 లక్షలు వచ్చాయంటే తటస్థ ఓటర్లకు ఉన్న డిమాండ్ అవగతమవుతుంది. జనరల్ రిజర్వ్డ్ అనే తేడా లేకుండా అన్ని పంచాయతీలలోనూ ఓట్ల కొనుగోలు యధేచ్ఛగా సాగింది. గ్రామం తీరును బట్టి ధరలో హెచ్చు తగ్గులు ఉన్నాయి తప్ప ఓట్ల కొనుగోలు మాత్రం ఆగలేదు. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలంలో ఒక వార్డులో ఓటు ధర రూ.25వేలు పలికింది. అత్యధిక ధర చెల్లించిన అభ్యర్థి రెండు ఓట్ల తేడాతో ఓడిపోయినట్లు సమాచారం. రాజకీయ పార్టీలు సైతం ఓట్లు కొని నెగ్గగలిగిన వారిని మాత్రమే బరిలో దించాయి.

ఖమ్మం సమీపంలోని 3,500 ఓట్లు కలిగిన ఓ పంచాయతీలో ముగ్గురు అభ్యర్థులు చేసిన ఖర్చు రూ.2.10 కోట్లు ఇటువంటివి చాలా పంచాయతీలు ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. శాసనసభ, పార్లమెంటు ఎన్నికల సందర్భంగా అధికార యంత్రాంగం నగదు పంపిణీపై గతంలో ప్రత్యేక దృష్టి సారించేది. గడిచిన రెండు ఎన్నికల నుంచి ఆ విషయమే అధికారులు మరిచిపోయారు. ఇప్పుడు సాధారణ ఎన్నికల్లోనే పోలీసులు వారు అటు పంచుతున్నారు మీరు ఇటు పంచండి అంటూ సూచనలు ఇస్తున్నారు. ఇక పంచాయతీ ఎన్నికల్లో విచ్చలవిడి ఖర్చు జరుగుతుందని సమాచారం ఉన్నా రాష్ట్ర వ్యాప్తంగా నగదు పట్టుకున్న దాఖలాలు లేవు. ఈ విచ్చలవిడి ఖర్చుకు అధికార యంత్రాంగం నుంచి పరోక్ష సహకారం అందుతుందన్న భావన ప్రజల్లో వ్యక్తమవుతుంది. గతంలో ఎన్నికలకు సంబంధించి ఓ సామెత ఉండేది. ఓడిన వాడు ఆరోజు ఏడుస్తాడు. గెలిచిన వాడు తర్వాత బాధపడతాడని చెబుతుండే వారు. ఇప్పుడు చాలా మంది సర్పంచ్‌లది అదే పరిస్థితి. ఎన్నికల బరిలోకి దిగిన తర్వాత ఖర్చుకు వెనుకాడకుండా పెద్ద మొత్తంలో ఖర్చు చేశారు. ఎంతగా ఖర్చు చేశారంటే పాతికేళ్లలో ఆ పంచాయతీకి ప్రభుత్వం ఇచ్చే నిధుల కంటే రెట్టింపు ఖర్చు చేశారు. తెచ్చిన అప్పులు చేసిన ఖర్చును తలచుకుని తీవ్ర వేదనకు గురవుతున్నారు. గెలిచిన రోజు కేకలు, శుభాకాంక్షలు మస్తు ఆనందాన్ని ఇచ్చినా లెక్కలు చూసుకుని గుండెలు బాదుకుంటున్నారు కొందరు. పోటీలు పడి ఖర్చు చేసిన చోట పరిస్థితి మరింత ఇబ్బందికరంగా ఉంది. మొత్తంగా గ్రామ పంచాయతీ ఎన్నికలు ఓటర్లకు సరికొత్త దారి చూపాయి. గ్రామ పంచాయతీలకు తమ అభ్యర్థులను గెలిపించుకునేందుకు పెద్ద మొత్తంలో నగదు పంపించినా ప్రస్తుత, మాజీ ప్రజా ప్రతినిధులు రేపటి ఎన్నికలను ఊహించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒకటి మాత్రం నిజం భవిష్యత్తులో చెల్లింపులు లేకుండా ఓట్లు పోలయ్యే పరిస్థితి లేదు. ఇది భవిష్యత్తుకు సూచనో, హెచ్చరికనో కానీ జరిగేది వాస్తవం.

## బిఆర్‌ఎస్‌ను బలహీనపర్చే రేవంత్ రెడ్డి కుట్రలు ఫలించవు..

### నేను..కెటిఆర్ మరింత సమర్థవంతంగా పోరాటం చేస్తాం: హరీశ్‌రావు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** తనకు, కెటిఆర్‌కు మధ్య మిత్ర బేదాన్ని సృష్టించి, తద్వారా బిఆర్‌ఎస్‌ను బలహీన పరచాలని సిఎం రేవంత్ రెడ్డి ‘చీప్‌ట్రిక్’ను ప్లే చేస్తున్నారని బిఆర్‌ఎస్ మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు అన్నారు. రేవంత్‌రెడ్డి చిల్లర రాజకీయాలకు ఎవ్వరూ పడిపోరని,ఆయన కుట్రలకు, కుత్సితాలు ఫలించబోవమని స్పష్టం చేశారు. ఎప్పటికైనా హరీశ్ రావు గుండెల్లో ఉండేది కెసిఆర్ అని, గులాబీ జెండానే అని అన్నారు.

దాష్టీకాలు, దుర్మార్గలకు వ్యతిరేకంగా తాను, కెటిఆర్ మరింత సమన్వయంగా, మరింత సమర్థవంతంగా రెట్టించిన ఉత్సాహంతో పోరాడుతామని, సిఎం అవినీతిని ఎండగడుతామని, అసమర్థతను నిలదీస్తామని హరీశ్‌రావు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉద్యమ కాలం నుంచి నేటి వరకు తెలంగాణకు తీరని ద్రోహం చేస్తున్న రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్‌ను గద్దె దించుతామని, తన, కెటిఆర్, గులాబీసైనికుల లక్ష్యం కూడా అదేనని అన్నారు. బిఆర్‌ఎస్ విజయపథంలో పురోగమించడం ఖాయమని, మరోసారి కెసిఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పంచాయతీ ఎన్నికల ఫలితాలను చూసిన తర్వాత సిఎం రేవంత్ రెడ్డిలో ఫ్రస్టేషన్ పీక్ స్థాయికి చేరిందని, రోజురోజుకూ పరిస్థితులు చేజారి పోతున్నాయనే సత్యాన్ని సిఎం జీర్ణించుకోలేకపోతున్నారని హరీశ్‌రావు అన్నారు.

## ఉపాధికి పాతర
(మూడవ పేజీ తరువాయి)

ధర్మేంద్ర యాదవ్ సహా విపక్ష నేతలు ఈ కొత్త బిల్లును తీవ్రంగా వ్యతిరేకించారు. భారత జాతిపిత మహాత్మా గాంధీ పేరును చట్టం నుంచి తొలగించడం ఆయనను అవమానించడమేనని ప్రతిపక్షాలు తీవ్రంగా మండిపడ్డాయి. గతంలో కేంద్ర ప్రభుత్వం అధిక శాతం నిధులు ఇచ్చేదని... కొత్త చట్టం ప్రకారం ఇప్పుడు 60:40 నిష్పత్తిలో నిధుల భారం పడటం వల్ల పేద రాష్ట్రాలు ఈ పథకాన్ని అమలు చేయలేవని... పేదలకు పనుల్లేక అవస్థలు పడతారని ప్రియాంక గాంధీ వాద్రా సభ దృష్టికి తెచ్చారు. ఈ చట్టం వల్ల ఉపాధి హామీ పథకం క్రమంగా కనుమరుగయ్యే ప్రమాదం ఉందని ఆమె తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. పని సాధించేందుకు పేదప్రజలు కష్టపడి సాధించిన హక్కుపై ప్రభుత్వం దాడి చేస్తోందని ప్రతిపక్షాలు విమర్శించాయి. రైతులు, వ్యవసాయ కార్మికుల మధ్య ఘర్షణ సష్టించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, భూమిపై నియంత్రణ హక్కులున్నవారిని మెప్పించడానికే కొన్ని నిబంధనలు తెచ్చారని నిరసించా రు. వ్యవసాయ పనులకు కూలీలు అందుబాటులో ఉండేలా చేస్తామనేది పచ్చి మోసమన్నారు. ఇక ఈ కొత్త బిల్లును సమర్థిస్తూ కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రతిపక్షాలపై తీవ్ర విమర్శలు చేశారు. పాత చట్టం అవినీతికి నిలయంగా మారిందని.. కొత్త చట్టం పారదర్శకతను తీసుకువస్తుందని పేర్కొన్నారు. 100 రోజుల నుంచి 125 రోజులకు ఉపాధిని పెంచడం ద్వారా గ్రామీణ పేదలకు మరింత మేలు జరుగుతుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ గతంలో అన్ని పథకాలకు జవహర్ లాల్ నెహ్రూ పేరు పెట్టిందని, ఇప్పుడు పేర్లు మార్చడంపై మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం కేవలం పనిపైనే దష్టి పెడుతుందన్నారు.

**మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడతాం: ఖర్గే**

అంతకు ముందు విబి జి రామ్ జి బిల్లును వ్యతిరేకిస్తూ పార్లమెంటు ప్రాంగణంలో ప్రతిపక్షాలు నిరసన తెలిపాయి. వెంటనే బిల్లును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశాయి. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం అని రాసి ఉన్న పెద్ద బ్యానర్‌తో గాంధీ విగ్రహం నుంచి మకర ద్వారం వరకు ప్రతిపక్ష ఎంపీలు ర్యాలీ చేశారు. ఇందులో కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖడ్గే, ఎంపీలు కేసీ వేణుగోపాల్, కనిమొళి, టీఆర్ బాలు, ఏ రాజా తదితరులు పాల్గొన్నారు. ఉపాధి హామీ పథకం నుంచి గాంధీ పేరును తొలగించడం ద్వారా కేంద్రం ప్రజాస్వామ్యాన్ని చంపేస్తోందని ఎంపీ కేసీ వేణుగోపాల్ విమర్శించారు. వీబీ జీ రామ్ జీ బిల్లును పార్లమెంటు స్థాయి సంఘానికి పంపాలని డిమాండ్ చేశారు. కాగా ఖడ్గే ‘ఎక్స్’ వేదికగా స్పందిస్తూ... మోదీ సర్కారు మహాత్మా గాంధీని అవమానించడమే కాకుండా, గ్రామాల్లో సామాజిక, ఆర్థిక పరివర్తన తీసుకురావడంలో కీలక పాత్ర పోషించిన పని హక్కును కూడా అణచివేసిందని ఆగ్రహించారు. ప్రభుత్వ నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడతామని స్పష్టం చేశారు.

**2005లో ‘ఉపాధి’కి బీజం**

గ్రామీణ నిరుపేదలకు ఉపాధి కల్పించడం కోసం 2025లో అప్పటి యూపీఏ ప్రభుత్వం ‘ఎన్‌ఆర్‌ఈజీఏ’ చట్టాన్ని తీసుకొచ్చింది. 2009లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంగా పేరు మార్చారు. ఇప్పుడు మోదీ సర్కారు తీసుకొచ్చిన కొత్త బిల్లు ప్రకారం, పేరు మార్చడంతోపాటు ఉపాధి హామీ పథకం అమలులో మార్పులు రానున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి కుటుంబానికి సంవత్సరంలో కనీసం 125 రోజుల పాటు వేతనంతో కూడిన ఉపాధి కల్పిస్తామని కేంద్రం చెబుతోంది. ఇక పథకం అమలును పర్యవేక్షించడమే తమ బాధ్యతని... నిర్వహణ, జవాబుదారీతనం రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత అవుతుందని బిల్లులో పేర్కొన్నారు. రైతులకు కూలీల లభ్యత పెరిగి కూలి రేట్లు నియంత్రణలో ఉండేందుకు వీలుగా వ్యవసాయ సీజన్లో 60 రోజులపాటు ఉపాధి హామీ పనులను నిలిపివేయాలని బిల్లులో ప్రతిపాదించారు. ఉపాధి కల్పించడంతోపాటు నాలుగు ప్రాధాన్య రంగాల్లో చిరకాలం మన్నే మౌలికవసతుల కల్పనకు కొత్త చట్టం వీలు కల్పిస్తుందని బిల్లులో పేర్కొనడం జరిగింది.

**నేడు దేశవ్యాప్త నిరసనలకు వివిధ సంఘాల పిలుపు**

ఎంజీ నరేగా చట్టం బదులు కేంద్రం తీసుకువచ్చిన జీ రామ్ జీ బిల్లుకు వ్యతిరేకంగా శుక్రవారం దేశవ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు నిర్వహించాలని వివిధ సంఘాలు నిర్ణయించాయి. ‘నరేగా సంఘర్ష్ మోర్చా’ ఢిల్లీ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివిధ సంఘాల నాయకులు మాట్లాడారు. గ్రామీణ ఉపాధి పథకం స్వరూపాన్నే మార్చేస్తున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. పనిదినాల సంఖ్య పెంచడం కంటితుడుపేనని, వ్యయభారం రాష్ట్రాలపై గణనీయంగా పెరగబోతోందని చెప్పారు. పని చేయడాన్ని హక్కుగా తొలిసారి మార్చిన ఎంజీ నరేగాను పార్లమెంటు ఏకగ్రీవంగా ఆమోదించిందని, కొత్త బిల్లు విషయంలో అలా జరగలేదని ఆర్థికవేత్త ప్రభాత్ పట్నాయక్ చెప్పారు. ఏకాభిప్రాయం లేకుండా కేవలం మెజారిటీ ఓటు సాయంతో ప్రధాన మార్పుల్ని చేయడం తగదన్నారు. రాష్ట్రాలు, కార్మిక సంఘాలతో ఎంతో లోతుగా చర్చించాకే గతంలో ఉపాధి హామీ చట్టాన్ని తెచ్చారని సీపీఐ జాతీయ కార్యదర్శి అనీ రాజా గుర్తుచేశారు. హక్కును కాస్తా ప్రభుత్వమిచ్చిన బహుమతిగా మార్చేస్తున్నారని మరో ఆర్థికవేత్త జయతీఘోష్ విమర్శించారు. శుక్రవారం మొదలయ్యే నిరసనలు ఇకపై దేశమంతటా కొనసాగుతాయని ఉద్యమకారుడు యోగేంద్ర యాదవ్ చెప్పారు.

## సుక్మాలో ఎన్‌కౌంటర్
(మూడవ పేజీ తరువాయి)

జిల్లాలో డిసెంబర్ 3వ తేదీన పోలీస్ బలగాలకు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు జరగ్గా 12 మంది మావోయిస్టులు, ముగ్గురు డీఆర్‌జీ జవాన్లు మతి చెందారు. మరో ఇద్దరు జవాన్లకు తీవ్ర గాయాలయ్యాయి. డీఆర్‌జీ, ఎస్టీఎఫ్, కోబ్రా, సీఆర్‌పీఎఫ్ బలగాల కూంబింగ్ కొనసాగుతోంది. తాజా ఎన్‌కౌంటర్‌తో కలిపి ఈ ఏడాది ఇప్పటివరకు చత్తీస్‌గఢ్‌లో జరిగిన ఎదురుకాల్పుల్లో 278 మంది మావోయిస్టులు మతి చెందారు. బీజాపూర్, దంతెవాడ సహా ఏడు జిల్లాలతో కూడిన ఒక్క బస్తర్ డివిజన్‌లోనే 246 మంది మరణించారు. మరోవైపు, మావోయిస్టులు లొంగుబాట పడుతున్నారు. గత వారంలో మరో 10 మంది మావోయిస్టులు లొంగిపోయారు. సుక్మా పోలీసుల ఎదుట లొంగిపోయిన వారిలో ఆరుగురు మహిళలు ఉన్నారు. మావోయిస్టులపై రూ.33 లక్షల చొప్పున రివార్డ్ ఉంది. ఈ ఏడాది జిల్లాలో మొత్తం 263 మంది మావోయిస్టులు హింసను విడిచిపెట్టారని పోలీసు అధికారులు తెలిపారు. పూనా మార్గెం పునరావాస, సామాజిక సమ్మిళితం కార్యక్రమంలో భాగంగా మావోయిస్టులు లొంగిపోయారని అధికారులు వెల్లడించారు. డిసెంబర్ 8న చత్తీస్‌గఢ్‌లోని రాజ్‌నంద్‌గావ్ జిల్లాలో గల ఖైరాగఢ్ ప్రాంతంలో పలువురు మావోయిస్టులు ఆయుధాలతో సహా పోలీసుల ఎదుట లొంగిపోయిన సంగతి తెలిసిందే. ఎంఎంసీ(మధ్యప్రదేశ్‌మహారాష్ట్రచత్తీస్‌గఢ్) జోన్‌లో చురుకుగా పనిచేసిన మావోయిస్టు కమాండర్ రామ్‌ధేర్ మజ్జీ తన 12 మంది సహచరులు సహా పోలీసుల సమక్షంలో లొంగిపోయాడు.

## పాలనపై తీర్పు
(మూడవ పేజీ తరువాయి)

కూడా పునరావృతం కానుంది.’’ అని సిఎం చెప్పారు. ప్రజల ఆశీర్వాదంలో రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి రెండిండినీ సమపాళ్లలో ముందుకు తీసుకెళుతున్నామని, గ్రామ పంచాయతీ ఎన్నికల ఫలితాలు ప్రభుత్వంపై మరింత బాధ్యతను పెంచిందన్నారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు ఎన్.ఉత్తమ్‌కుమార్ రెడ్డి, సి.దామోదర రాజనర్సింహ, ధనసరి అనసూయ సీతక్క, జి.వివేక్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి సిఎం మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లయిన తర్వాత జరిగిన ఎన్నికల్లోనూ ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించారని సిఎం చెప్పారు. పంచాయతీ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ ప్రభుత్వ రెండేళ్ల పాలనపై తీర్పుగా భావిస్తున్నామని, 94 శాసనసభ నియోజకవర్గాల్లో ఎన్నికలు జరిగితే 87 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఆధిక్యం సాధించిందన్నారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలనే పెద్దల సూచనను పాటిస్తామన్నారు.

**కోపంతో, అసూయతో ప్రజలకు మంచి జరగకుండా అడ్డుకోవద్దు**

ప్రతిపక్షంలో ఉన్న వారికి ఇంకా అహంకారం తగ్గలేదని, ఇప్పటికైనా ప్రజా తీర్పును గౌరవించి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు సహకరించాలని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ‘ప్రజలు ప్రతిపక్షంలో కూర్చోబెట్టినా కొందరికి ఇంకా అహంకారం తగ్గలేదు. ఒకాయన (బిఆర్‌ఎస్ నేతలను ఉద్దేశించి) కడుపులో మూసీలో కాలుష్యం కంటే ఎక్కువ విషం కనిపిస్తోంది. మీ కోపంతో అసూయతో ప్రజలకు మంచి జరగకుండా అడ్డుకోవద్దు. దేశంలోనే తెలంగాణను నెంబర్ వన్‌గా తీర్చిదిద్దుతాం. మాజీ సిఎం కెసిఆర్ క్రియాశీల రాజకీయాల్లో ఉండగానే ఆయనను ఓడించి కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొచ్చాం. ప్రస్తుతం కెసిఆర్ క్రియాశీల రాజకీయాల్లో లేరు’ అని సిఎం అన్నారు.

**అసెంబ్లీలో చర్చించి ఎంపిటిసి, జెడ్‌పిటిసి, మున్సిపల్ ఎన్నికలపై ముందుకు వెళతాం**

బిసిలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లను సాధించడంపై శాసనసభ సమావేశాల్లో చర్చించి అన్ని పార్టీల అభిప్రాయం మేరకు ఎంపిటిసి, జెడ్‌పిటిసి, మున్సిపల్ ఎన్నికలపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఒకవైపు ఆదాయాన్ని పెంచుకుంటూ దుబారాను తగ్గిస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని, ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం జరక్కుండా ప్రజలకు మేలు చేయాలన్నదే ప్రభుత్వ తాపత్రయమని ఒక ప్రశ్నకు సమాధానంగా ముఖ్యమంత్రి చెప్పారు.

**కృష్ణా, గోదావరి జలాలపై తెలంగాణ హక్కులపై అసెంబ్లీలో చర్చకు సిద్ధం**

కృష్ణా, గోదావరి జలాలపై తెలంగాణ హక్కులకు సంబంధించి పూర్తి వివరాలతో శాసనసభలో చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ‘మాజీ సిఎం కెసిఆర్‌కు సూటిగా సవాల్ విసురుతున్నా. ప్రతిపక్ష నాయకుడిగా ప్రభుత్వానికి లేఖ రాయమనండి. కృష్ణా జలాలపై ఎవరు అన్యాయం చేశారో చర్చకు సిద్ధం. ఎప్పుడంటే అప్పుడు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేస్తాం. గోదావరి, కృష్ణా జలాలపై సభలో చర్చకు సిద్ధంగా ఉన్నాం. ఉమ్మడి రాష్ట్రంలో కంటే పదేళ్లలో తెలంగాణ ప్రజలకు తీరని ద్రోహం చేసింది బిఆర్‌ఎస్, కెసిఆర్. గోదావరి, కృష్ణా జలాలపై వారు చేసిన ద్రోహం ఆధారాలతో సహా నిరూపిస్తాం.

**గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు అద్భుతమైన ఫలితాలు**

‘‘రాష్ట్రంలోని 12,702 పంచాయతీలకు గాను 7,527 చోట్ల కాంగ్రెస్, 808 స్థానాల్లో కాంగ్రెస్ రెబల్స్ ఈ ఎన్నికల్లో గెలుపొందారు. మొత్తానికి 8,335 పంచాయతీలు, 66 శాతం ఫలితాలను కాంగ్రెస్, కాంగ్రెస్ రెబల్స్ సాధించారు. బిఆర్‌ఎస్, బిజెపి ఒక కూటమిగా ఈ ఎన్నికల్లో పోటీచేసి 3511 బిఆర్‌ఎస్, 710 బిజెపి గెలుపొందాయి. బిఆర్‌ఎస్. బిజెపి కూటమి మొత్తం 4,221 పంచాయతీలు (33శాతం) గెల్చుకున్నాయి. దాదాపు 146 గ్రామ పంచాయతీలు (ఒక శాతం) సిపిఐ, సిపిఐ(ఎం), ఇతరులు గెలుచుకున్నారు’’ అని సిఎం వివరించారు.

**సంక్షేమ పథకాలే మా విజయానికి కారణం**

పేదలకు మేం అందిస్తున్న సంక్షేమ పథకాలే మా విజయానికి కారణమని సిఎం రేవంత్ రెడ్డి చెప్పారు. రాష్ట్రంలో కొత్తగా రేషన్ కార్డుల జారీ, సన్నబియ్యం పంపిణీ, రైతు రుణమాఫీ, రైతు భరోసా, సన్నధాన్యానికి బోనస్ చెల్లింపు, ఉచిత కరెంట్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, రూ. 500 లకే సిలిండర్, 27 వేల కోట్ల రూపాయల మేరకు సున్నా వడ్డీకే మహిళా సమాఖ్యలకు రుణాలు, 4.5 లక్షల మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, అధికారం చేపట్టిన తొలి ఏడాదిలోనే 61 వేల ఉద్యోగాల భర్తీ, సుదీర్ఘకాలం అపరిష్కృతంగా ఉన్న ఎస్సీ వర్గీకరణ సమస్యకు పరిష్కారం, వందేళ్లుగా జరగని బీసీ కులగణన చేపట్టడం, పేదలకు మంచి విద్యను అందించాలన్న ప్రయత్నాలు, ఇలా అనేక అంశాల్లో ప్రభుత్వం ఒక క్రమ పద్ధతిలో అభివృద్ధిని, సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు వెళుతోందని అని సిఎం వివరించారు.

**ఏడో గ్యారంటీని అమలు చేస్తున్నాం**

ప్రభుత్వం ఆరు గ్యారంటీలతో పాటు ఏడో గ్యారెంటీగా ప్రజలకు స్వేచ్ఛను, ప్రజాస్వామ్యాన్ని అందించామని సిఎం చెప్పారు. పన్నెండు వేలకు పైగా గ్రామపంచాయతీల్లో ఎన్నికలు ప్రశాంతంగా, ప్రజాస్వామ్యబద్ధంగా జరిగాయని, ఎక్కడా ప్రతిపక్షాల పట్ల ఓక్ష సాధింపు చర్యలు జరగలేదని, హోదాలను అడ్డుపెట్టుకుని ఎన్నికలను ప్రభావితం చేసేలా తాము నిర్ణయం తీసుకోలేదన్నారు. ఎన్నికల్లో గెలిస్తే కళ్లు నెత్తికెక్కినట్లుగా మేం ఏనాడు వ్యవహరించలేదు

మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం పేరు మార్చి పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్ర బిజెపి చేస్తోందని సిఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కాంగ్రెస్‌తోనే సాధ్యమని సిఎం అన్నారు.

## దేగాం ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా: ఎమ్మెల్యే పవార్

ప్రజాపక్షం/భైంసా:దేగాం గ్రామంలో బిజెపి సర్పంచ్ సిరం సుష్మ రెడ్డి విజయం చారిత్రాత్మకమని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు.గురువారం దేగాం గ్రామ సర్పంచ్ సిరం సుష్మరెడ్డి మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి స్వగ్రామంలో 388 ఓట్ల మెజారిటీతో విజయ ఢంక మోగించడంతో సర్పంచ్‌ను, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లను సన్మానించిన సందర్భంగా మాట్లాడారు.తనపై నమ్మకం ఉంచినందుకు దేగాం గ్రామస్థులకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు చెప్పారు.దశల వారీగా గ్రామ అభివృద్ధికి పాటు పడతానన్నారు.ఏ అవసరం వచ్చిన అందుబాటులో ఉంటానన్నారు.కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## 126 స్థానాలు కైవసం చేసుకున్న కాంగ్రెస్

ప్రజాపక్షం/నిజాంసాగర్: స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా జుక్కల్ నియోజకవర్గంలో మొత్తం 164 సర్పంచ్ స్థానాలు ఉండగా వాటిలో కాంగ్రెస్ మద్దతుతో పోటీచేసిన అభ్యర్థులు 126 స్థానాల్లో ఘన విజయం సాధించి 76 శాతం గ్రామపంచాయతీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. ఈ ఎన్నికల్లో నియోజకవర్గంలో బిఆర్ఎస్ 30 స్థానాల్లో, బిజెపి 4 స్థానాల్లో, స్వతంత్ర అభ్యర్థులు 4 చోట్ల గెలుపొందారు. తెలంగాణ ముఖ్యమంత్రి కి ఈ విజయాన్ని కానుకగా అందిస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసిన కాంగ్రెస్ గెలుపును ఎవరూ అడ్డుకోలేక పోయారని ఎమ్మెల్యే అన్నారు.



## సింగరేణి దినోత్సవ నిధుల తగ్గింపు అమానుషం

### ఎఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కె బాజీ సైదా

ప్రజాపక్షం / శ్రీరాంపూర్:సింగరేణి కార్మికులు పండుగ వాతావరణంలో జరుపుకునే సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు యాజమాన్యం నిధులు తగ్గించడం అమానుషమని ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఎఐటియుసి) శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కె బాజీ సైదా విమర్శించారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ ఉత్సవాలకు కేటాయించే నిధులను ఏకంగా 25 శాతానికి తగ్గించడాన్ని గుర్తింపు సంఘం హోదాలో తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రస్తుతం శ్రీరాంపూర్ డివిజన్ కు కేవలం రూ.60,000 మాత్రమే మంజూరు చేయాలని నిర్ణయించడం విడ్డూరంగా ఉందని ఆయన ఆక్షేపించారు. కార్మికులు ప్రాణాలను పణంగా పెట్టి బొగ్గు ఉత్పత్తి చేస్తూ సంస్థను లాభాల బాటలో నడిపిస్తున్నారని తెలిపారు. యాజమాన్యం వెంటనే స్పందించి గతంలో కంటే అదనపు నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులు, వారి కుటుంబ సభ్యులు ఆనందోత్సవాల మధ్య వేడుకలు జరుపుకునేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలగొద్దు



ప్రజాపక్షం/సిర్పూర్ టి:సిర్పూర్ (టీ) మండల పరిధిలోని వడ్ల కొనుగోలు కేంద్రాలను గురువారం అదనపు కలెక్టర్ డేవిడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా దుబ్బాగూడ, పరిగాం, టోంకిని, సిర్పూర్ టి కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన ఆయన రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. కొనుగోలు ప్రక్రియ వేగంగా సాగేందుకు తూకం, తేమ పరీక్షలు, బిల్లింగ్, వాహనాల రాకపోకలు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. రైతులు తమ ధాన్యాన్ని ఎలాంటి ఇబ్బందులు లేకుండా విక్రయించుకునేలా సౌకర్యాలు కల్పించాలని, తూకం వేసిన ధాన్యానికి సంబంధించి ఆలస్యాలు లేకుండా చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ తనిఖీల్లో సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ నరసింహ రెడ్డి, కౌటాల తహసీల్దార్ ప్రమోద్, సిర్పూర్ టి తహసీల్దార్ రహీముద్దీన్, ఏపిఎం చంద్రయ్య, నాయబ్ తహసీల్దార్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి రాజ్ కుమార్, ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు.

## పులి సంచారం కేవలం పుకారు మాత్రమే

### అటవీ క్షేత్ర అధికారి రత్నాకర్ రావు




ప్రజాపక్షం/శ్రీరాంపూర్ :సిసిసి టౌన్ షిప్ పరిసర ప్రాంతాల్లో పెద్దపులి సంచరిస్తుందని సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు కేవలం పుకార్లు మాత్రమేనని అటవీ క్షేత్ర అధికారి రత్నాకర్ రావు స్పష్టం చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సిసిసి టౌన్ షిప్ లోని యూనియన్ బ్యాంకు సమీపంలో పులి సంచరిస్తున్నట్లు సాయి కిరణ్ అనే వ్యక్తి సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేశాడని తెలిపారు. సమాచారం అందిన వెంటనే అటవీ శాఖ సిబ్బంది రాత్రంతా ఆ ప్రాంతంలో గాలించినప్పటికీ పులికి సంబంధించిన ఎలాంటి ఆనవాళ్లు లభించలేదని వివరించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పులి సంచరిస్తున్నట్లు కృత్రిమ ఫోటోను సృష్టించి ప్రజలను ఆందోళనకు గురిచేసిన సాయి కిరణ్‌ను అదుపులోకి తీసుకున్నామని ఆయన వెల్లడించారు. నిందితుడిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని, ఒకవేళ నిజంగా పులి కనిపిస్తే అటవీ శాఖ, పోలీసు అధికారులకు లేదా మీడియాకు సమాచారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారి ఆజార్, అటవీ సెక్షన్ అధికారులు రామకృష్ణ సర్కార్, సతీష్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నేతలపై కాంగ్రెస్ నాయకుల దాడి

### న్యాయం చేయాలని బాధితుల డిమాండ్



ప్రజాపక్షం/చెన్నూరు: చెన్నూరు మండలం నారాయణపూర్ గ్రామ పంచాయతీ ఎన్నికల ఫలితాలు తీవ్ర ఉద్రిక్తతకు దారితీశాయి. ఓటమిని జీర్ణించుకోలేని కాంగ్రెస్ అభ్యర్థి, అతని అనుచరులు రాయిపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి కొత్తపల్లి వెంకటేష్, అతని మద్దతుదారులపై దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనతో తీవ్ర మనస్తాపానికి గురైన రాదండి సమ్మయ్య అనే వ్యక్తి పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నం చేయడం కలకలం రేపింది. సమ్మయ్య ఆరోగ్య పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం మంచిర్యాలకు తరలించారు. కాంగ్రెస్ నేతల దాడులను ముందుగానే గుర్తించిన కొత్తపల్లి వెంకటేష్ ప్రాణభయంతో చెన్నూరులో తలదాచుకున్నట్లు తెలిపారు. సమ్మయ్య కుటుంబ సభ్యులు ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేసినా, గ్రామంలో కాంగ్రెస్ నేతల అల్లర్లు శృతిమించడంతో వెంకటేష్ గురువారం ఉదయం చెన్నూరు పోలీసులను ఆశ్రయించారు. సమ్మయ్య ఆత్మహత్యాయత్నానికి కారకులైన కాంగ్రెస్ నేతలపై కఠిన చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు.

## యూరియా బుకింగ్‌పై అవగాహన

ప్రజాపక్షం/నిజాంసాగర్:నిజాంసాగర్ మండలంలోని మల్లూరు సొసైటీ పరిధిలోని గ్రామాల్లో గురువారం మొబైల్ యాప్ ద్వారా యూరియా ఎలా బుకింగ్ చేసుకోవాలి అనే అంశంపై రైతులకు అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభ/త్వం యూరియా విషయంలో గత పంటకాలంలో జరిగిన సమస్యలను పునరావృతం కాకూడదనే ఉద్దేశ్యంతో కొత్తగా యూరియా బుకింగ్ మొబైల్ యాప్ తీసుకువచ్చిందని, దీని వలన రైతులు ఇంటి నుండే యూరియా బుకింగ్ చేసుకోవచ్చునని తెలిపారు. దీని వలన పంట పండించిన రైతులు మాత్రమే యూరియా పొందేందుకు వెసులుబాటు ఉందన్నారు. పారదర్శకంగా యూరియా అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మెన్ కళ్యాణి విఠల్‌రెడ్డి, వైస్ చైర్మెన్ రామ్‌సింగ్, రామ్‌సింగ్, సొసైటీ డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

# కేంద్రం వేధింపులపై కాంగ్రెస్ గర్జన

### నిర్మల్‌లో బిజెపి ఆఫీస్ ముట్టడికియత్నం..
### నిర్మల్ డిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ నేతృత్వంలో హోరెత్తిన నిరసన





ప్రజాపక్షం/నిర్మల్:నేషనల్ హెరాల్డ్ కేసును అడ్డం పెట్టుకుని ఎఐసిసి అగ్రనేతలు సోనియా గాంధీ,రాహుల్ గాంధీలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజకీయంగా వేధిస్తోందని ఆరోపిస్తూ నిర్మల్ జిల్లా కేంద్రం లో గురువారం రణరంగంగా మారింది.నిర్మల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ(డిసిసి)అధ్యక్షుడు,ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ స్వయంగా ఈ ఆందోళన కార్యక్రమానికి నాయకత్వం వహించారు.పట్టణంలోని గాంధీ పార్క్ వద్ద భారీ సంఖ్యలో గుమిగూడిన కాంగ్రెస్ శ్రేణులు, అక్కడి నుండి బిజెపి జిల్లా కార్యాలయం ముట్టడికి భారీ ర్యాలీగా బయలుదేరారు.ప్రధాని మోదీకి,కేంద్ర ప్రభు త్వ వైఖరికి వ్యతిరేకంగా కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన నినాదాలతో పట్టణ పురవీధులు హోరెత్తాయి.

కాంగ్రెస్ శ్రేణులు బిజెపి కార్యాలయం వైపు దూసుకువెళ్తుండగా,పోలీసులు భారీగా మోహరించి బారికేడ్లతో అడ్డుకున్నారు.ఈ క్రమంలో పోలీసులకు,కాంగ్రెస్ కార్యకర్తలకు మధ్య తీవ్రస్థాయిలో తోపులాట జరిగింది.ఒకానొక దశలో కాంగ్రెస్,బిజెపినాయకులు ముఖాముఖిగా నినాదాలు చేసుకోవడంతో పట్టణంలో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది.పరిస్థితి చేయి దాటకుండా పోలీసులు కాంగ్రెస్ ముఖ్య నాయకులను నిలువరించే ప్రయత్నం చేశారు.ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షుడు వెడ్మ బొజ్జు పటేల్,మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తోందని మండిపడారు.గత పదేళ్లుగా నేషనల్ హెరాల్డ్ కేసులో ఒక్క ఆధారం కూడా లేకపోయినప్పటికీ,కేవలం గాంధీ కుటుంబాన్ని మానసికంగా వేధించడమే లక్ష్యంగా బిజెపి కుట్రలు చేస్తోందని ఆరోపించారు.

దేశం కోసం త్యాగాలు చేసిన కుటుంబాన్ని తప్పుడు కేసులతో భయపెట్టలేరని వారు హెచ్చరించారు.శాంతియుతంగా నిరసన తెలిపే ప్రాథమిక హక్కును కూడా పోలీసులు కాలరాయడం ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనమని ధ్వజమెత్తారు.పోలీసులు పెద్ద ఎత్తున మోహరించడంతో కార్యాలయ పరిసర ప్రాంతాల్లో గట్టి భద్రతను ఏర్పాటు చేశారు.ఈ ముట్టడి కార్యక్రమంలో మాజీ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి,జెడ్‌పిటిసిల ఫోరం మాజీ అధ్యక్షుడు పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి ,పిసిసి కార్యదర్శి ఎంబడి రాజేశ్వర్,గ్రంథాలయ చైర్మన్ అంజుమం,ఎఫ్ ఎస్ సిఎస్ చైర్మన్ రాజేందర్,మైనారిటీ నాయకులు మతీన్,జునైద్,టౌన్ ప్రెసిడెంట్ నందెడపు చిన్ను,ఎంబరీ గంగాధర్,క్యాతం గణేష్,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 21న జాతీయ మెగా లోక్ అదాలత్

### రాజీ మార్గమే... రాజ మార్గం
### ఎస్‌పి పరితోష్ ఫంకజ్



ప్రజాపక్షం/ సంగారెడ్డి : ఈ నెల 21 జరగనున్న జాతీయ మెగా లోక్ ఆదాలత్ ను ఉద్దేశించి జిల్లా ఎస్‌పి ఒక ప్రకటనలో మాట్లాడుతూ క్షణికావేశంలో చేసిన తప్పులను సరిదిద్దుకోవడానికి లోక్ అదాలత్ అనేది ఒక మంచి అవకాశం అని రాజీ కుదుర్చుకోవడానికి అవకాశం ఉన్న అన్ని కేసులలో కక్షదారులు రాజీ పడవచ్చునన్నారు. అనవసర గొడవలకు పోయి జీవితాలను ఇబ్బందులు పాలు చేసుకోకూడదని రాజీ కుదుర్చుకోవడం ద్వారా ఇరు వర్గాలు గెలుపొందినట్లు అవుతుందన్నారు. ఈ నెల 21 ఆదివారం జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌నుసద్వినియోగం చేసుకోవాలని కక్షిదారులకు సూచించడం జరిగింది. హెచ్‌ఓ లు కోర్టు డ్యూటీ అధికారులు ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్నక్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు,ఆస్తి విభజన కేసులు ,కుటుంబపరమైన కేసులు, వైవాహిక జీవితం సంబంధిత కేసులు, బ్యాంకు రికవరీ విద్యుత్ చౌర్యం చెక్ బోన్స్ వంటి రాజీ కుదుర్చుకోవడానికి అవకాశం అన్ని కేసులలో ఇరువర్గాల సమ్మతితో రాజీపడేలా చూడాలన్నారు. సైబర్ నేరాలకు సంబంధించి సైబర్ మోసగాళ్ల చేతిలో బాధితులు కోల్పోయిన డబ్బులు త్వరగా బాధితులకు అందే విధంగా చూడాలని 25 వేల రూపాయల కంటే తక్కువ డబ్బు కోల్పోయిన కేసులలో లోక్ ఆదాలత్ ద్వార ఫిర్యాదు తీసుకొని ఎఫ్ఐఆర్ లేకుండానే రేఫండ్ ప్రక్రియ చేయాలని అధికారులకు సూచించారు. ఈ నెల 21 జరగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ విజయవంతం అయ్యేలా అధికారులు నుండి కానిస్టేబుల్ వరకు ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా వ్యవహరించి రాజీ పడదగిన అన్ని కేసులలో ఇరువర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించి వీలైనన్ని ఎక్కువ కేసులు రాజీపడేలా చూడాలన్నారు.

## ముగిసిన ఎన్నికల ప్రక్రియ

### జిల్లా ఎస్‌పి నితికా పంత్



ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పరిధిలో మూడు విడతలుగా నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికలు అత్యంత ప్రశాంత వాతావరణంలో ముగిశాయని జిల్లా ఎస్‌పి నితికా పంత్ తెలిపారు. ఈ నెల 11వ తేదీ నుండి నేటి వరకు జరిగిన ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన ప్రజలు, పోలీసు అధికారులు, ఇతర శాఖల సిబ్బందికి ఆమె అభినందనలు తెలియజేశారు. ఎన్నికల తేదీలు ఖరారైన నాటి నుంచే జిల్లా వ్యాప్తంగా నిబంధనలను కఠినంగా అమలు చేశామని వివరించారు.ఎన్నికల బందోబస్తులో భాగంగా 800 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో పాటు 200 మంది ఇతర శాఖల సిబ్బంది విధులు నిర్వహించారని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా జరిపిన తనిఖీలలో 22 వేల రూపాయల నగదు, లక్షా 88 వేల 156 రూపాయల విలువైన 324 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. అలాగే లక్షా 94 వేల 190 రూపాయల విలువైన 8 క్వింటాళ్ల రేషన్ బియ్యం, 90 చీరలు పట్టుకున్నామని తెలిపారు. వీటితో పాటు 2 లక్షల 45 వేల రూపాయల విలువైన గంజాయి మొక్కలు, ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. పట్టుబడిన మొత్తం సొత్తు విలువ 6 లక్షల 49 వేల 346 రూపాయలు ఉంటుందని వివరించారు. ఎన్నికల వేళ గొడవలకు తావులేకుండా 959 మందిని ముందస్తుగా బైండోవర్ చేశామని, సిబ్బంది అంకితభావంతో పనిచేయడం వల్లే ఎన్నికలు దిగ్విజయంగా పూర్తయ్యాయని ఎస్‌పి ప్రశంసించారు.

## సమర్థవంతంగా పుష్కర ఏర్పాట్ల నిర్వహణ

### కలెక్టర్ కుమార్ దీపక్



ప్రజాపక్షం/నస్పూర్:రాబోయే గోదావరి, కృష్ణా పుష్కరాలను పురస్కరించుకుని నదీ తీర ప్రాంతాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమర్థవంతంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశించారు. గురువారం నస్పూర్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం నుండి పుష్కరాల నిర్వహణపై రాష్ట్ర దేవాదాయ శాఖ, ఎర్నెస్ట్ అండ్ యంగ్ సంస్థ ప్రతినిధులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2027లో గో దావరి, 2028లో కృష్ణా పుష్కరాలను సురక్షిత ంగా, భక్తులకు అనుకూలంగా నిర్వహించాలనే ల క్ష్యంతో ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టిందని తెలిపారు. పుష్కరాల ప్రణాళిక, అమలు బాధ్యతలను ఎర్నెస్ట్ అండ్ యంగ్ సంస్థకు అప్పగించిన ట్లు కలెక్టర్ వెల్లడించారు. జిల్లాలో మొత్తం 11 ప్రాంతాల్లో పుష్కర ఘాట్లు ఉన్నాయని, భక్తుల సందర్శన సంఖ్య ఆధారంగా వీటిని మూడు విభాగాలుగా విభజించినట్లు పేర్కొన్నారు. ఏర్పాట్ల పర్యవేక్షణ కోసం రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ ను జిల్లా నోడల్ అధికారిగా నియమించినట్లు తెలిపారు. పుణ్యక్షేత్రాల అభివృద్ధి, ఆలయాల పునరుద్ధరణ, స్నానఘాట్లు, రహదారులు, త్రాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, భద్రత వంటి అంశాలపై సంబ ంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా దేవాదాయ శాఖ అధికారి నవీన్ కుమార్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి సర్పంచ్‌ల కృషి

### బెల్లంపల్లి శాసనసభ్యుడు గడ్డం వినోద్



ప్రజాపక్షం /బెల్లంపల్లి:బెల్లంపల్లి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. బెల్లంపల్లి పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో గురువారం నియోజకవర్గ ఎమ్మెల్యేగడ్డం వినోద్ ఆధ్వర్యంలో విజేతలైన సర్పంచ్‌లకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కా రుకూరి రాంచందర్, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ క మిటీ ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి, ప ట్టణ అధ్యక్షులు ముచ్చర్ల మల్లయ్య, అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు అనుకూలంగా ప్రజలు

### ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి..



ప్రజాపక్షం/శివ్వంపేట : గ్రామపంచాయతీ ఎన్నికలలో బిఆర్ఎస్ అభ్యర్థులను అత్యధిక స్థానాలతో గెలిపించారని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. గురువారం గోమారంలో మండల పార్టీ అధ్యక్షులు రమణాగౌడ్‌తో కలసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికార కాంగ్రెస్ పార్టీకి పోలీసులు అనుకూలంగా వ్యవహరిస్తూ ఓటర్లను భయభ్రాంతులకు గురిచేస్తూ గులాబి పార్టీ కార్యకర్తలపై దాడులకు పాల్పడడం హేయమైన చర్య అని మండిపడ్డారు. అధికార పార్టీ నాయకులు ఎన్ని దౌర్జన్యాలకు పాల్పడిన గానీ కేసీఆర్‌పై ఉన్న అభిమానంతో ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి అత్యధిక స్థానాలను అందించారని ఆమె సంతోషం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో గెలుపొందిన సర్పంచ్‌లకు శుభాకాంక్షలు తెలియజేస్తూ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ చంద్రాగౌడ్, తూము కృష్ణారావు, ఉసిరికపల్లి సర్పంచ్ నవారు సుజాత కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ బాబురావు, శ్రీనివాస్‌గౌడ్, చిగుళ్లపల్లి శ్రీనివాస్‌గుప్తా, ఎండి లాయక్, అనూష అశోక్‌గౌడ్, తిమ్మాపూర్ సర్పంచ్ గుణంగారి రాజు, మగ్దుంపూర్ సర్పంచ్ సోము కృష్ణవేణి అశోక్, గూడురు యాదాగౌడ్, గూడురు సర్పంచ్ బేగరి నర్సయ్య, చెన్నాపూర్ సర్పంచ్ ఆకుల కొమురయ్య ఎన్‌టీఆర్, పాల్గొన్నారు.

## కొత్త చట్టాలతో రైతులకు మోసం

### సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు

ప్రజాపక్షం/మెదక్ :కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొత్త చట్టాల పేరుతో కౌలు రైతులకు, యజమానుల మధ్య పంచాయతీలు పెడుతుందని,వ్యవసాయం చేసే రైతులకు యాప్‌లు,మ్యాప్‌లు వద్దని నీళ్లు, కరెంటు, ఎరువులు కావాలని మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు స్పష్టం చేశారు. గురువారం మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు,మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి,నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతి రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, నాయకులతో కలిసి మాజీ మంత్రి హరీష్ రావు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగూరు ప్రాజెక్టు నీటిపై మెదక్, నిజామాబాద్ రైతుల హక్కును కాపాడాలన్నారు. ప్రభుత్వం సాగునీరు ఇవ్వకపోతే క్రాఫ్ హాలిడే ప్రకటించి ఎకరాకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.గత యాసంగి, ఈ వానాకాలం బకాయిలు 1800 కోట్ల బోనస్ రైతులకు విడుదల చేయాలన్నారు.

ఇప్పుడు ఎక్క డా కూడా 14 గంటల కరెంటు రావడం లేదని ఆం దోళ న వ్యక్తం చేశారు. పంట కొనుగోలు విషయంలోనూ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు.తక్షణమే రుణమాఫీ పూర్తి చేయాలని, బోనస్ బకాయిలు చెల్లించాలని, రైతుబంధు విడుదల చేయాలని గణపురం ఆనకట్ట నీటిపై స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేయాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామని మాజీ మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు. ఈ సమావేశంలో నాయకులు హనుమంత్ రెడ్డి, అంజాగౌడ్, కృష్ణారెడ్డి, జీవన్ రావు, జుబేర్ అహ్మద్, చంద్రమోహన్ గౌడ్, శ్రీకాంత్, కిరణ్, స్వామినాయక్ తదితరులు ఉన్నారు.

## పకడ్బందీగా చెత్త సేకరణ ప్రక్రియ

### రోడ్లపై చెత్త పారవేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలి : కలెక్టర్



ప్రజాపక్షం/నిజామాబాద్:ఇంటింటికి తిరుగుతూ చెత్తను సేకరించే ప్రక్రియను పకడ్బంధీగా పర్యవేక్ష ణ జరపాలని కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి సూచించారు. రోడ్లపై ఎక్కడబడితే అక్కడ చెత్తపారవేయకుండా ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. కలెక్టర్ గురువారం నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి క్షేత్రస్థాయిలో కొనసాగుతున్న పారిశుద్ధ్య పనులను తనిఖీ చేశారు. ఎల్లమ్మగుట్ట రైల్వే కమాన్ సమీపంలో గాయత్రినగర్‌లో ప్రధాన కూడళ్ల వద్ద రోడ్ల పక్కన చెత్త పారవేయకుండా చేపట్టినచర్యలను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. ఇంటి వద్దకు వచ్చేచెత్త సేకరణ వాహనాలలోనే చెత్తను వేయాలని, రోడ్లపై చెత్త పారవేస్తే జరిమానాలు విధించబడుతాయనే విషయాన్ని ఫ్లెక్సీలు, బ్యానర్లు, మైక్‌ల ద్వారా ప్రచారం చేస్తూప్రజలలో అవగాహన పెంపొందించాలన్నారు. మురుగు కాలువలను క్రమం తప్పకుండా శుభ్రం చేయి స్తూ ప్రజల ఆరోగ్యాల పరిరక్ష ణకు ప్రాధాన్యతనివ్వాలని కలెక్టర్ సూచించారు. అవకాశమున్న చోట్ల జెసిబి యంత్రాల ద్వారా మురుగు కాలువలను శుభ్రం చేయి ంచాలని ఆదేశించారు. కలెక్టర్ నాగారం శివారులోని డంపింగ్ యార్డును సందర్శించారు. నగరపాలక సంస్థ పరిధిలో రోజువారిగా ఇంటింటికి తిరిగి సేకరించే చెత్తను డంపింగ్ యార్డు వద్ద నిల్వచేస్తున్న తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చెత్తను ఆయా విభాగాల వారిగా వేరు చేస్తూ ఎరువులు, ఇతర అవసరాల వినియోగం కోసం యంత్రాల సాయంతో శుద్ధి చేస్తున్న విధానాన్ని పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వ్యర్థాలను శుద్ధి చేస్తూ కంపోస్ట్ తయారీ కోసంప్రతిపాదించిన మరో రెండు వేస్టేజ్ ప్రాసెసింగ్ యంత్రాలను సత్వరమే తెప్పించుకుని శుద్ధి ప్రక్రియ ప్రారంభమయ్యేలా చూడాలని కాంట్రాక్ట్ ఏజెన్సీ ప్రతినిధులను ఆదేశించారు. కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ కమీషనర్ దిలీప్‌కుమార్, డిప్యూటీ కమీషనర్ రవిబాబు, ఇన్‌చార్జి ఎంహెచ్‌ఓ సాజిద్ ఉన్నారు.

**అందరి సహకారంతో పంచాయతీ ఎన్నికల నిర్వహణ**

అందరి సహకారంతో జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించామని కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి అన్నారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పర్యవేక్షణలో జిల్లాలో 3వ విడతలలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలు సాఫీగా ముగిసిన నేపథ్యంలో గు రువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లో కలెక్టర్‌ను, ఇతర నోడల్‌అధికారులను జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్‌రావు సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు సిబ్బంది అం దరూ పరస్పర సమన్వయంతో కృషి చేసిన ఫలితంగా ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా పంచాయతీ ఎన్నికలను సజావుగా నిర్వహించుకోగలిగామన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలోనూ ఇదే తరహాలో సమష్టిగా కృషి చేయాలని సూచించారు. గ్రామపంచాయతీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించటంలో సహకరించిన అందరికి జిల్లా యంత్రాంగం తరపున కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్‌కుమార్, బోధన్‌సబ్‌కలెక్టర్ వికాస్‌మహతో, ఆర్‌డిఓ రాజేంద్రకుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన గుమ్మునూర్ సర్పంచ్



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా మంథని మండలంలోనిగుమ్మునూర్ సర్పంచ్ చెరుకు తోట సురేష్ మంత్రి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం హైదరాబాదులోని మినిస్టర్ క్వార్టర్స్ సర్పంచ్ చెరుకుతోట సురేష్ కు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.సమ్మిళ ఓటు వేసి సర్పంచ్ గా గెలిపించిన గ్రామ అభివృద్ధికి పాటుపడాలని మంత్రి సర్పంచిని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిఏసిఎస్ చైర్మన్ పదవికి చింతల రాజీనామా...



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి పిఏసిఎస్ చైర్మన్ పదవికి చింతల శ్రీనివాస్ యాదవ్ గురువారం రాజీనామా చేశారు. ఆదివారం జరిగిన పంచాయతీ ఎన్నికల్లో మిట్టపల్లి గ్రామ సర్పంచ్‌గా నూతనంగా ఎన్నికయ్యారు. ఈ నెల 22న మిట్టపల్లి గ్రామ సర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం చేయబోతుండడంతో తన రాజీనామా పత్రాన్ని జిల్లా కోఆపరేటివ్ అధికారికి అందజేశారు. ఆయన వెంట మిట్టపల్లి సిఇఓ ఎల్లయ్య ఉన్నారు.

## గ్రామాభివృద్ధికి సహకారం అందిస్తా

### డిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**ప్రజాపక్షం/చొప్పదండి:**గ్రామాల అభివృద్ధికి నూతనంగా ఎన్నికైన సర్పంచులకు అన్ని విధాలుగా సహకారమందిస్తానని డిసిసి అధ్యక్షులు, చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. గురువారం మండలంలోని వెదురుగట్టు గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ గా ఎన్నికైన పెంచాల శ్రీనివాస్, ఉప సర్పంచ్ మారం సమతా శ్రీనివాస్, వార్డు సభ్యులు అందరూ ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా కలవగా వారిని ఎమ్మెల్యే సన్మానించి అభినందించారు. అనంతరం సర్పంచ్ ఉప సర్పంచ్ ఎమ్మెల్యేని గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి అర్హులకు అందించాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నిజాంపురం చందు, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షులు పురం రాజేశం, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గంగయ్య గౌడ్, మాజీ కౌన్సిలర్ కొట్టె అశోక్, మాజీ పట్టణ అధ్యక్షుడు ముద్దం తిరుపతి గౌడ్, మునగాల సుధాకర్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిలుక సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

## 12 వేల మంది ప్రభుత్వ విద్యార్థులకు ఉచిత దంత పరీక్షలు

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**ప్రజాపక్షం/కరీంనగర్:** జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, మోడల్ స్కూళ్లు, జిల్లా పరిషత్ పాఠశాలల్లోని సుమారు 12 వేల మంది విద్యార్థులకు ఉచిత దంత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని, అవసరమైన వారికి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చికిత్స అందించనున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. శాతవాహన యూనివర్సిటీ సమీపంలోని ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు నిర్వహిస్తున్న దంత వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. బధిర విద్యార్థులకు నిర్వహించిన దంత వైద్య పరీక్షలు, చికిత్స వివరాలను క్యాంపు నిర్వహిస్తున్న డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు, మున్సిపల్ కార్మికులు, మల్టీపర్పస్ వర్కర్లకు దంత వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్స చేయించాలని నిర్ణయించామని అన్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే మున్సిపల్ కార్మికులకు ఒక ప్రత్యేక క్యాంపు నిర్వహించామని తెలిపారు. జిల్లావ్యాప్తంగా సుమారు 12 వేల మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రత్యేక క్యాంపుల ద్వారా దంత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఇప్పటివరకు 5 వేల మంది విద్యార్థులకు పరీక్షలు పూర్తయ్యాయని, 24 మందికి చికిత్స అవసరంగా భావించి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఉచితంగా చికిత్స అందజేశామని తెలిపారు. స్క్రీనింగ్ పూర్తయ్యాక ఎంత మంది పిల్లలకు చికిత్స అవసరమో గుర్తించి వైద్యం చేయిస్తామని అన్నారు. కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో దంత వైద్య చికిత్సకు కావలసిన అన్ని సౌకర్యాలు, వైద్య బృందం ఉందని అన్నారు. చికిత్సకు అవసరమైన మరిన్ని సౌకర్యాలు కూడా కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి సూపరింటెండెంట్ వీరారెడ్డి, ఆర్‌ఎంఓ నవీన, డెంటల్ ప్రత్యేక నిపుణులు రవి ప్రవీణ్, రణధీర్, సాహిత్య, ప్రిన్సిపల్ కమల పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ జాతరకు ఘనంగా ఏర్పాట్లు : మున్సిపల్ కమిషనర్



**ప్రజాపక్షం/కరీంనగర్:**నగరపాలక సంస్థ పరిదిలోని సమ్మక్క సారలమ్మ జాతరకు ఘనంగా ఏర్పాట్లు చేసేలా చర్యలు తీసుకోవాలని కరీంనగర్ మున్సిపల్ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ అధికారులను ఆదేశించారు. కరీంనగర్ లో గురువారం రేకుర్తి, హౌసింగ్ బోర్డు ప్రాంతంలో అధికారులతో కలిసి పర్యటించారు. 2026 జనవరి చివరి వారంలో జరగబోయే వనదేవతల జాతర మహోత్సవ ఏర్పాట్లను పురస్కరించుకుని రేకుర్తి, హౌజింగ్ బోర్డ్ (బొమ్మకల్ శివారు) సమ్మక్క సారలమ్మ గద్దెలను సందర్శించారు. గతంలో నగరపాలక సంస్థ ద్వారా రేకుర్తి ప్రాంతంలో చేసిన అభివృద్ధి ఏర్పాట్లను పరిశీలించారు. ప్రస్తుతం రెండు చోట్ల చేయబోయే ఏర్పాట్ల విషయంలో అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ... నగరపాలక సంస్థ పరిదిలోని సమ్మక్క సారలమ్మ వనదేవతల జాతరకు ఘనంగా ఏర్పాట్లు చేసేలా చర్యలు తీస్కుంటామన్నారు. జిల్లా కలెక్టర్ స్పెషల్ ఆఫీసర్ సూచనల మేరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేసేందుకు చర్యలు తీస్కుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈఈ లచ్చిరెడ్డి పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సేవా స్ఫూర్తి అభినందనీయం

**ప్రజాపక్షం /ఇబ్రహీంపట్నం :** మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సొంత నిధులతో ఏర్పాటు చేసిన గ్రంథాలయం ఉపాధ్యాయుల సేవ స్ఫూర్తికి నిదర్శనం అని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి తులసి ఆగమయ్య ప్రశంసించారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలో గురువారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వివిధ పాఠశాలలో చేపట్టారు. ఇందులో భాగంగా కెజిబివి, మోడల్ స్కూల్ సందర్శించిన సమయంలో మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని సందర్శించి వారిని అభినందించారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు గ్రంథాలయాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ఉపాధ్యాయులందరూ సేవాస్ఫూర్తితో పాఠశాల అభివృద్ధికి పాటుపడాలని కోరారు. .ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గాదె శ్రీనివాసరావు, మండల అధ్యక్షులు శివకృష్ణ, కోశాధికారి ఇమ్మానుయేల్, మండల నాయకులు శ్రీనివాస్, నరేష్ లు పాల్గొన్నారు.

# హుస్నాబాద్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

కాంగ్రెస్ ప్రజాపాలన, సంక్షేమ పథకాలను ప్రజలు అశీర్వదించారు

నూతన సర్పంచులకు ముఖ్యమంత్రి, పిసిసి తరుపున శుభాకాంక్షలు తెలిపిన మంత్రి



**ప్రజాపక్షం / హుస్నాబాద్ :**తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనలో ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను ప్రజలు అశీర్వదించారని కాంగ్రెస్ పార్టీ వైపునుంచి గెలుపొందిన వారందరికి ముఖ్యమంత్రి రేవంతురెడ్డి, పిసిసి అధ్యక్షుడు వైపు నుండి మీకు శుభాకాంక్షలలు తెలుపుతున్నట్లు తెలంగాణ బిసి, రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడు అన్నారు. గురువారం హుస్నాబాద్ మంత్రి క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలో గెలుపొందిన కాంగ్రెస్ సర్పంచులకు, ఉపసర్పంచులకు స్వతంత్రులుగా గెలిచి పార్టీలో చేరిన వారందరికి శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గంలోని 7 మండలాలకు గాను మొత్తం 173 గ్రామాలను గాను రెండు గ్రామాలకు ఎన్నిక జరగలేదు, 171 గ్రామాలను ఎన్నికలు జరగాగ, అందులో 119 మంది కాంగ్రెస్ సర్పంచులు గెలుపొందారు. బిఆర్ఎస్ 40 మంది, బిజెపి 10, సిపిఐ 2గ్రామాల్లో గెలుచుకుందన్నారు. ఇదంత కాంగ్రెస్ కార్యక్తల కృషితో విజయం సాధించామని అన్నారు. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన ఉప ఎన్నికల్లో మంత్రులము నాయకులము కలిసి ప్రచారం చేసిన 50 శాతం పొలింగ్ కాలేదని స్థానిక గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 85శాతం పొలింగ్ జరగడం చాల సంతోషంగా ఉందని అన్నారు. నియోజకవర్గంలో విద్య, వైద్య, ఉపాధి, కల్పన, వ్యవసాయం, టూరిజంను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ఇందిరమ్మ ఇల్లు, రేషన్‌కార్డులు, సన్న బియ్యం, మహిళలల కు ఉచిత బస్సు ప్రయాణం, రెండు వందల యునిట్ల కరంటు ఉచిత విద్యుత్, రైతుభరోస, రుణ మాఫి, మహిల సంఘాలకు వడ్డీలేని రుణాలు, ఉద్యోగాల భర్తి లాంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు,నూతన సర్పంచులు పాల్గొన్నారు.

### పట్టణంలో మంత్రి పొన్నం సుడిగాలి పర్యాటన

హుస్నాబాద్ పట్టణంను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే నెంబర్ వన్‌గా తీర్చిదిద్దుతామని ఇందుకు తగు కార్యాచరణ తయారు చేస్తున్నట్ల తెలంగాణ బిసి, రవాణశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడు తెలిపారు. గురువారం ఆయన పట్టణంలోని జిల్లా గ్రంథాలయ చైర్మన్ కెడం లింగమూర్తి, సహకార సంఘం చైర్మన్ బి. శివయ్య, కమిషనర్ మల్లికార్జున్, పార్టీ నాయకులతోకలిసి పట్టణంలో పలు అభివృద్ధి పనులను కాలనీలను చౌరస్తాలను పరిశీలించారు. అంబేద్కర్ భవనంతో పాటు నిర్మాణంలో ఉన్న సిసి రోడ్లను, డ్రైనేజీ పనులను పర్యవేక్షించారు. పెండిగ్‌లో ఉన్న రోడ్లను, డ్రైనేజీలను పలు కమ్యూనీటి హాళ్లను నిర్మాణ పనులను వేగవంతం చేయాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. పట్టణంలోని కాలువల ఎల్లవ్వ అనే మహిళ తన రేకుల ఇంట్లో ఉంటున్న మని మాకు ఇల్లు లేక ఇబ్బందుల పడుతున్నామని కొరాగా వెంటనే అధికారులతో మాట్లాడి అమెకు ఇందిరమ్మ ఇల్లు మంజూరి చేశారు. కాలనిల్లో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎల్లమ్మ చెరువు సుందరికరణ పనులనుపై వివరాలనుఅడిగి తెలుసుకున్నారు.

## ఆర్‌ఎస్‌ఎస్ అజెండాను అమలుపరుస్తున్న బిజెపి

నేడు దేశానికి చీకటి రోజు

ఎంపి గడ్డం వంశీకృష్ణ



**ప్రజాపక్షం/పెద్దపల్లి :** కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఆర్‌ఎస్‌ఎస్ అజెండాను అమలుపరుస్తుందని, పార్లమెంటులో గాంధీ పేరును తొలగించడం దారుణమని, నేడు దేశానికి చీకటి రోజు అని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. గురువారం రోజున పార్లమెంట్ ఆవరణలో వంశీకృష్ణ మీడియాతో మాట్లాడుతూ దేశ చరిత్రలో ఈ రోజును ఒక చీకటి రోజుగా భావిస్తున్నానని తీవ్రంగా వ్యాఖ్యానించారు. పార్లమెంట్‌లో మహాత్మా గాంధీ పేరును తొలగించడం ద్వారా బిజెపి ప్రభుత్వం గాంధీని చరిత్ర నుంచే చెరిపివేసే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. 1948లో గాడ్సే మహాత్మాగాంధీని శారీరకంగా హత్య చేశాడని, అయితే ఈ రోజు మోదీ ప్రభుత్వం ఆయన ఆలోచనలతో పాటు ఆయన పేరునే చంపే ప్రయత్నం చేస్తోందని ఎంపి వంశీకృష్ణ అన్నారు. కోట్లాది పేదలకు జీవనాధారంగా నిలిచిన ఉపాధి హామీ పథకం నుంచి గాంధీ గారి పేరును తొలగించడం ఎంత మాత్రం సరికాదని స్పష్టం చేశారు. ఈ ప్రభుత్వం పేదల కోసం పనిచేయడం లేదని, మోడీ సర్కార్ కేవలం అంబానీ, అదానీ లాంటి కార్పొరేట్ల ప్రయోజనాల కోసమే పనిచేస్తోందని విమర్శించారు. ప్రజా సంక్షేమాన్ని విస్మరించి, కార్పొరేట్ శక్తులకు దేశాన్ని తాకట్టు పెడుతోందని ఆరోపించారు.ఆర్‌ఎస్‌ఎస్ అజెండాను దేశంపై బలవంతంగా అమలు చేస్తున్నారని, 2047లో వికసిత్ భారత్ లక్ష్యంగా కాకుండా "గాంధీ ముక్త భారత్ 2047" చేయాలనే ఉద్దేశంతోనే మోడీ ప్రభుత్వం ముందుకెళ్తోందని గడ్డం వంశీకృష్ణ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గాంధీ ఆలోచనలు, విలువలు భారత ప్రజాస్వామ్యానికి పునాదులని, వాటిని ఎవరూ చెరిపివేయలేరని ఆయన స్పష్టం చేశారు.

## ప్రజా సంక్షేమ పాలనకు పట్టం

### మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**ప్రజాపక్షం/ధర్మపురి :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వ పాలనలో గ్రామాలలో గడప గడపకూ అందుతున్న సంక్షేమ పథకాలు, ఫలాలను మెచ్చి ప్రజలంతా స్థానిక సంస్థల ఎన్నికల్లో మూకుమ్మడిగా కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులకు పట్టం కట్టారని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్ధుల, దివ్యంగుల శాఖా మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ అన్నారు.ధర్మపురి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం సాయంత్రం ఇటీవల నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులను మంత్రి శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. మంత్రి లక్ష్మ ణ్ కు మార్ మాట్లాడుతూ.. ధర్మపురి నియోజకవర్గ పరిధిలోని 140 గ్రామ సర్పంచ్ లకు 109 మంది కాంగ్రెస్ అభ్యర్థులు ఘనవిజయం సాధించారని చెప్పారు.మరి కొం దరు తక్కువ ఓట్ల తేడాతో ఓటమి చెందారని వారెవ్వరూ అధైర్యపడవద్దని పార్టీలో వారికి తగిన ప్రాధాన్యత తప్పకుండా వుంటుందని అన్నారు. మంత్రిగా తాను ఏనాడూ పోలీసులను అడ్డం పెట్టుకుని దౌర్జన్యం చేయడం, అధికార దుర్వినియోగం చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్ష ఉపాధ్యక్షులు సంగనబట్ల దినేష్,వేముల రాజేష్,పట్టణ అధ్యక్షులు చీపిరిశెట్టి రాజేష్, దేవస్థానం చైర్మన్ జక్కు రవీందర్, నాయకులు సింహరాజు ప్రసాద్, జైన్ కిరణ్ సుముఖ్, స్తంభంకాడి గణేష్, రఫియోద్దీన్, అప్పం తిరుపతి, రాపర్తి సాయి కిరణ్, రాందేని మొగిలి,బొల్లారపు పోచయ్య వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఖరీఫ్ సాగు సన్నద్ధ మవ్వండి

### ఆయిల్‌పామ్ సాగు పెంపుపై కలెక్టర్ సమీక్ష




**ప్రజాపక్షం/ సిద్దిపేట :** సిద్దిపేట జిల్లాలో ఈసంవత్సరం 6 500 ఎకరాల లక్ష్యానికి 2998 ఎకరాల్లో సాంక్షన్‌కు 1536 ఎకారాల్లో మాత్రమే ప్లాంటేషన్ పూర్తి చేయటంపై జిల్లా కలెక్టర్ హైమావతి అసహనం వ్యక్తం చేశారు. జిల్లాలో అయిల్ ప్లాంటేషన్ ఆశించినంత స్థాయిలో పూర్తి చేయకపోవవటంపై అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఖరీఫ్ సీజన్ పూర్తయినందున రైతులు రబీ సీజన్‌కు సన్నద్ధం అయ్యేలోపు జిల్లాలోని ప్రతి ఒక్క రైతుని కలసి అయిల్‌పామ్ సాగుచేయటానికి ప్రతి ఒక్క అధికారి పనిచేయాలని ఆదేశించారు. గురువారం సిద్దిపేట సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాలోని ఉద్యానవన, ఆయిల్‌ఫైడ్ ,మైక్రోఇరిగేషన్ కంపెనీ అధికారులతో ఆయిల్‌పామ్ సాగు పెంపుపై జిల్లా కలెక్టర్ హైమావతి సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఇప్పటివరకు 13576 అయిల్‌ఫామ్ ప్లాంటేషన్ జరిగినట్లు తెలిపారు. ఈ వారం మొత్తం స్పెషల్ డ్రైవ్‌గా తీసుకొని ఒక ప్రణాళిక ప్రకారం ప్రతి గ్రామంలో రైతులతో సమావేశాలు నిర్వహించి మీకు ఇచ్చిన టార్గెట్ తప్పనిసరిగా చేరుకోవాలని, ప్రతిరోజు పనితీరును పర్యావేక్షణ చేయాలని డిఎచ్‌ఓ సువర్ణని ఆదేశించారు.గ్రామాల్లో సమావేశాల్లో రైతులతో వారికి ప్రోత్సాహం సక్సెస్ స్టోరీలు, ఆయా జిల్లాలో అయిల్ పామ్ సాగుచేస్తున్న వ్యవసాయక్షేత్రాలను చూసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అడ్మినిస్ట్రేషన్‌శాంక్షన్ ఇచ్చిన రైతులు త్వరగా ఫిట్టింగ్ ప్లాంటింగ్ చేయాలని తెలిపారు. ఆయిల్ పామ్ కర్మాగారం మ న జిల్లాలో ఉన్నందున ఎక్కువ మొత్తంలో అయిల్‌ఫామ్ ప్లాంటేషన్ చేయించాలని విధులో నిర్లక్ష్యం భవిస్తే కఠిన చర్యలు తప్పవని తెలిపారు.

## జాతర ఏర్పాట్ల ప్రతిపాదనలు సమర్పించాలి


### పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**ప్రజాపక్షం/పెద్దపల్లి :** సమక్క సారలమ్మ జాతర ఏర్పాట్ల ప్రతిపాదనలు డిసెంబర్ 22లోగా సమర్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహణపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పంచాయతీ రాజ్ అధికారులు కట్టుదిట్టంగా చేపట్టాలని అన్నారు. గోలివాడ సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహణకు సంబంధించి చేపట్టాల్సిన పంచాయతీ రోడ్ల మరమ్మత్తులు, క్యూ లైన్ల ఏర్పాటు, ఇతర పనులకు సంబంధించి ప్రతిపాదనలు డిసెంబర్ 22 లోపు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. గోదావరిఖని, గోలివాడ జాతర నిర్వహణ ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణ సంబంధించి పంచాయతీ అధికారులు, కార్పొరేషన్ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అదనపు సిబ్బంది నియమించాలని కలెక్టర్ తెలిపారు. విద్యుత్ సరఫరాలో ఎటువంటి కోతల రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. జాతర దగ్గర స్టాండ్ బై ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయాలని అన్నారు. జాతర నిర్వహణ విధులలో పాల్గొనే సిబ్బందికి నాణ్యమైన భోజనం త్రాగు నీరు ఇతర ఏర్పాట్లు కల్పించాలని దేవదాయ శాఖ అధికారులను కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య, కరీంనగర్ దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సుప్రియ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నించే గొంతులను అణుచాలని చూస్తే ఊరుకోం

### వేములవాడ శాసనసభ్యుడు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల:**ప్రశ్నించే గొంతులను అనచివేస్తే భారతదేశ స్వాతంత్రంలో కీలక పాత్ర వహించిన గాంధీ కుటుంబమైన సోనియా గాంధీ రాహుల్ గాంధీలను అక్రమంగా కేసులు బనాయించి జైల్లో పెట్టె నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడి దాఖలు చేసిన చార్జి సీటును ఢిల్లీ హైకోర్టు పరిగణలోకి తీసుకోకపోవడం మోదీ, అమిత్ షాలకు చెంపపెట్టు లాంటిదని వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు సంస్థలతో రాహుల్ గాంధీ సోనియా గాంధీలపై ఈడి కేసులను నిరసిస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి కార్యాలయం ఎదుట సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడారు. భారతీయ జనతా పార్టీ స్వాతంత్ర ఉద్యమంలో లేనటువంటి పార్టీ అని విమర్శించారు. ప్రజల అభిమానం చూరగొంటున్న మా నాయకులను అక్రమంగా అరెస్టు చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. అమిత్ షా పన్నిన కుట్ర విఫలమై చార్జ్ షీట్‌ను తిప్పు కొట్టిన సందర్భంగా బిజెపి సిగ్గు పడాలన్నారు. ప్రశ్నించే వారిపై ఈడి అధికారులను పంపుతూ చట్టాన్ని తమ చేతిలోకి తీసుకుంటూ అనిచివేసే ప్రయత్నం మోడీ ప్రభుత్వం చేస్తుందని అన్నారు. సోనియా గాంధీ కుటుంబాన్ని టచ్ చేసే ప్రయత్నం చేయొద్దని వారి వెంటే మేముంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ, మృత్యుంజయం, మర్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప తిరుపతిరెడ్డి, కాముని వనిత నలినీకాంత్, చొప్పదండి ప్రకాష్, ఆకునూరి బాలరాజు, సూర దేవరాజు, ఎల్లే లక్ష్మీ నారాయణ, చంద్రగిరి శ్రీనివాస్, చందన, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన, ర్యాలీ

### 'సుడా' చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ కార్పొరేషన్ అధ్యక్షుడు అంజన్ కుమార్ అరెస్ట్




**ప్రజాపక్షం/కరీంనగర్:**నేషనల్ హెరాల్డ్ కేసులో బిజెపి రాజకీయ కక్షతో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై ఇడి వేధింపులను ఖండిస్తూ ఎఐసిసి, టిపిసిసి పిలుపుమేరకు కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నిరసన ర్యాలీ నిర్వహించింది. అంబేద్కర్ చౌరస్తా (కోర్టు) నుంచి బయలుదేరిన ర్యాలీని పోలీసులు అడ్డుకున్నారు. ర్యాలీలో పాల్గొన్న సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తో పాటు కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్‌ను ఇతర నాయకులను అరెస్టు చేసి బైపాస్ లోని సిటిసికి తరలించారు. ఈ సందర్భంగా సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నేషనల్ హెరాల్డ్ పత్రిక కు సంబంధించి ఎటువంటి మనీ లాండరింగ్ జరుగకున్నా ఈడి విచారణ పేరుతో సోనియా గాంధీ ని రాహుల్ గాంధీ ని వేధింపులకు గురిచేయడం దారుణమని ఢిల్లీ కోర్టు స్పష్టమైన తీర్పు ద్వారా బిజెపికి చెంపదెబ్బ కొట్టినట్టయిందని అన్నారు. అరెస్టయిన నాయకులను సొంత పూచికత్తుపై వదిలిపెట్టారు. సిరాజు హుస్సేన్, బానోతు శ్రావణ్ నాయక్, అరుణ్ కుమార్, మల్లికార్జున రాజేందర్, ఆకారపు భాస్కర్ రెడ్డి, కర్ర రాజశేఖర్, కల్వల రామచందర్, లింగంపల్లి బాబు, బోనాల శ్రీనివాస్,అబ్దుల్ రహమాన్, మూల రవీందర్ రెడ్డి, చర్ల పద్మ, అహమ్మద్ అలీ, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, ఇమ్రాన్, వీర దేవేందర్, రాంరెడ్డి, సలీముద్దీన్, ఎస్ఏ మోసిన్, పడిశెట్టి భూమయ్య, కాశెట్టి శ్రీనివాస్, కోటగిరి భూమా గౌడ్, పొన్నం మధు, మునిగంటి అనిల్, కంకణాల అనిల్ కుమార్ గుప్తా, కోడూరి రవీందర్ గౌడ్, గంట కళ్యాణి, హసీనా, మీసా రమాదేవి, స్వప్న శ్రీ, బషీరుద్దీన్, కుర్ర పోచయ్య, రూపు రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సరిల్ల రతన్ రాజు, సాయిని తిరుపతి, జీడి రమేష్, తోట అంజయ్య, మంద మహేష్, శిల్పా, సుదర్శన్, కొండ హరీష్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు పారదర్శకంగా యూరియా అందించేందుకు బుకింగ్ యాప్

### జగిత్యాల్ల వ్యవసాయ శాఖ అధికారి భాస్కర్

**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** తెలంగాణ రాష్ట్రంలో రైతులకు యూరియాను సులభంగా, పారదర్శకంగా, క్యూలైన్ ఇబ్బందులు లేకుండాచేయుటకు మరియు సమయానికి అందించుటకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 20 వ తేదీ నుంచి యూరియా బుకింగ్ యాప్‌ను ప్రారంభించనుందని జగిత్యాల జిల్లా వ్యవసాయ శాఖ అధికారి భాస్కర్ ఓ ప్రకటనలో తెలిపారు. జగిత్యాల జిల్లా వ్యవసాయ శాఖ అధికారి భాస్కర్ మాట్లాడుతూ ఈ యూరియా బుకింగ్ యాప్ ద్వారా రైతులు స్వయంగా లేదా రైతు బదులుగా ఎవరైనా యూరియాను బుక్ చేసుకునే సదుపాయం కల్పించబడిందని యూరియా బుకింగ్ సమయంలో ప ట్టా పాస్ బుక్ లింక్ అయిన మొబైల్ నెంబర్ ఓటీపి వ స్తుందని ఆ ఓటీపి ఆధారంగా యూరియా బుకింగ్ ప్ర క్రియ పూర్తి చేయబడుతుంది వ్యవసాయ అధికారి వెల్లడించారు. దీనివల్ల యూరియా పంపిణీలో అవకతవకలకు తావుండదు అని, రైతులు తమకు అందుబాటులో ఉన్న సమీప అధీకృత ఎరువుల షాప్ ఎంపిక చేసుకుని యూరియా బుక్ చేసుకునే సౌకర్యం ఈ యాప్ లో ఉందని,బుక్ చేసుకున్న యూరియాను 24 గంటలలోపు రైతులు తీసుకుని వెళ్లాలని, ఏదైనా కారణంతో తీసుకోకపోతే మళ్లీ బుక్ చేసుకొని తీసుకోవచ్చు అని జగిత్యాల జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు. భూమి విస్తీర్ణం ఆధారంగా రైతులకు యూరియా జారీ చేయబడుతుందని, ఈ యాప్ ద్వారా పట్టా పాస్ బుక్ కలిగిన రైతులు, ఆర్.ఓ.ఎఫ్.ఆర్ పాస్ బుక్ కలిగిన రైతులు, పట్టా పాస్ బుక్ లేని రైతులు (సంబంధిత ఏఈఓ ను సంప్రదించడం ద్వారా) కౌలు రైతులుయూరియాను బుక్ చేసుకునే అవకాశం కల్పించబడిందని జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు. భూమి విస్తీర్ణాన్ని అనుసరించి ప్రతి 15 రోజుల వ్యవధిలో విడతల వారీగా యూరియా బుకింగ్ చేసుకునే విధానం అమలులో ఉంటుందనిదీని వలన యూరియా సరఫరాలో అంతరాయం లేకుండా ఉండటంతో పాటు, అక్రమ నిల్వలు మరియు దుర్వినియోగానికి అడ్డుకట్ట వేయబడుతుందని జగిత్యాల జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ తెలిపారు. యూరియా బుకింగ్ యాప్ గురించి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన : ఈ నేపథ్యంలో గురువారం వ్యవసాయ శాఖ డైరెక్టర్ అన్ని జిల్లాల జిల్లా వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈఓలు) మరియు ఎరువుల డీలర్లకు యూరియా బుకింగ్ యాప్ గురించి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి, వ్యవసాయ అధికారులు మరియు ఎరువుల డీలర్లులు ప్రతి మండలంలో ఒక రైతు వేదిక నుంచి ఆయా మండలాల అధికారులు ,డీలర్లు ఈ వీడియో కాన్ఫరెన్స్ పాల్గొన్నారు.

# క్రీడ

## పట్టుబిగించిన ఆసీస్..

### చేతులెత్తేసిన ఇంగ్లాండ్!



యాషెస్ సిరీస్‌లో భాగంగా ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ అడిలైడ్ వేదికగా మూడో టెస్ట్ మ్యాచ్‌లో తలపడుతున్నాయి. 326/8 ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆట ప్రారంభించిన ఆస్ట్రేలియా 91.2 ఓవర్లలో 371 పరుగుల భారీ స్కోర్ చేసి ఆలౌటైంది. మిచెల్ స్టార్క్ (54; 75 బంతుల్లో, 9 ఫోర్లు) హాఫ్ సెంచరీ చేసి ఔటయ్యాడు. మొదటిరోజు అలెక్స్ కేరీ సెంచరీ (106; 143 బంతుల్లో, 8 ఫోర్లు, 1 సిక్స్), ఉస్మాన్ ఖవాజా హాఫ్ సెంచరీ (82, 126 బంతుల్లో, 10 ఫోర్లు) సాధించిన విషయం తెలిసిందే. ఇంగ్లాండ్ బౌలర్లలో జోఫ్రా ఆర్చర్ 5, బ్రెడన్ కార్స్, విల్ జాక్స్ తలో రెండు వికెట్లు, జోష్ టంగ్ 1 వికెట్ తీసుకున్నారు. అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన ఇంగ్లాండ్ రెండోరోజు ఆట ముగిసే సమయానికి 68 ఓవర్లకు 8 వికెట్లు నష్టపోయి 213 పరుగులు చేసింది. జాక్ క్రాలీ (9), ఓలీపోప్ (3), జో రూట్ (19), జెమీ స్మిత్ (22), బెన్ డకెట్ (29), విల్ జాక్స్ (6) బ్యాటింగ్ విఫలయ్యారు. హ్యారీ బ్రూక్ (45) రాణించాడు. ప్రస్తుతం క్రీజులో బెన్ స్టోక్స్ (45*; 151 బంతుల్లో 3 ఫోర్లు), జోఫ్రా ఆర్చర్ (30*; 48 బంతుల్లో, 4 ఫోర్లు) ఉన్నారు. ఇంగ్లాండ్ ఇప్పటికీ మరో 158 పరుగులు వెనకబడి ఉంది. ఆస్ట్రేలియా బౌలర్లలో పాట్ కమిన్స్ 3, నాథన్ లైయన్, స్కాట్ బోలాండ్ చెరో రెండు, కామెరూన్ గ్రీన్ ఓ వికెట్ తీసుకున్నారు.

## ప్రపంచకప్ విజేత భారత్!

రోల్ బాల్ వరల్డ్ కప్‌లో భారత పురుషుల, మహిళల జట్లు విజేతగా నిలిచాయి. దుబాయ్ వేదికగా జరిగిన ఈ టోర్నీ ఫైనల్లో భారత పురుషుల జట్టు 11–10 తేడాతో, మహిళల జట్టు 3–2 తేడాతో కెన్యా పురుషుల, మహిళల జట్లను ఓడించాయి. ఈ గెలుపుతో ప్రపంచకప్ టైటిల్స్‌ను ముద్దాడాయి. ఆసాంతం ఉత్కంఠగా సాగిన ఫైనల్ మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ కెన్యా భారత పురుషుల జట్టుకు గట్టి పోటీనిచ్చింది.




ఒక దశలో భారత్ వెనుకంజలో నిలిచినప్పటికీ.. పుంజుకుని ఈ విజయాన్ని కైవసం చేసుకుంది. ఇది భారత పురుషుల జట్టుకు 5వ ప్రపంచకప్ టైటిల్. మహిళలకు మూడో ప్రపంచకప్ టైటిల్. ఈ మెగా ఈవెంట్‌లో భారత్, కెన్యా, పోలాండ్ అర్జెంటీనా, సౌదీ అరేబియా, పాకిస్థాన్ వంటి దేశాలు పాల్గొన్నాయి. 2023లో పూణేలో జరిగిన ప్రపంచకప్‌లో కెన్యా చేతిలో ఎదురైన ఓటమికి భారత్ ప్రతీకారం తీర్చుకుంది. ఈసారి దుబాయ్ గడ్డపై భారత్ రెండు విభాగాల్లోనూ క్లీన్ స్వీప్ చేసింది. భారత మూలాలున్న ఈ క్రీడలో మన జట్లు ప్రపంచ స్థాయి ఆధిపత్యాన్ని చెలాయించాయి. భారత పురుషుల జట్టు విజయంలో రోహన్ దాభాడే, హితేష్ సింగ్, యష్ రాశియా, హర్షల్ ఘుగే కీలక పాత్ర పోషించాడు.

### రోల్ బాల్ ఎలా ఆడుతారంటే..?

రోలా బాల్ అనేది భారత్‌లో పుట్టి వినూత్నమైన క్రీ డ. సింపుల్‌గా చెప్పాలంటే.. బాస్కెట్ బాల్, హ్యాం డ్‌బాల్, రోలర్ స్కేటింగ్ కలిసిన ఆట. ఈ క్రీడలో ఆటగాళ్ళు రోలర్ స్కేట్స్ ధరించి, బంతిని డ్రిబ్లింగ్ చేస్తూ ఎదుటి జట్టు గోల్ పోస్ట్‌లోకి పంపాలి. ప్రతి జట్టులో 12 మంది ఆటగాళ్ళు ఉంటారు. కానీ మైదానంలో ఒకేసారి 6 మంది మాత్రమే ఆడతారు. ఇందులో ఒక గోల్ కీపర్ ఉంటాడు. ఆటగాళ్ళు స్కేటింగ్ చేస్తూ బంతిని చేత్తో పట్టుకుని బాస్కెట్ బాల్ తరహాలో డ్రిబ్లింగ్ చేయాలి. బంతిని ఒక చేత్తో లేదా రెండు చేతులతో పాస్ చేయవచ్చు. కానీ గోల్ వేసేటప్పుడు మాత్రం ఒక చేయి మాత్ర మే ఉపయోగించాలి. నిర్ణీత సమయంలో ఏ జట్టు ఎక్కువ గోల్స్ చేస్తే ఆ జట్టు విజేతగా నిలుస్తుంది. భారత్‌లో పుట్టిన ఈ క్రీడను ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా 50కి పైగా దేశాల్లో ఆడుతున్నారు.

## అర్జెంటీనా ఫ్యాన్ క్లబ్‌పై గంగూలీ ఫిర్యాదు

**కోల్‌కతా:** కోల్‌కతాకు చెందిన అర్జెంటీనా ఫుట్‌బాల్ ఫ్యాన్ క్లబ్‌పై భారత మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ ఫిర్యాదు చేశారు. ఆ క్లబ్ ఓనర్ ఉత్తమ్ సాహా తనపై అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేసినట్లు మాజీ క్రికెటర్ ఆరోపించారు. కోల్‌కతా పోలీసు శాఖకు చెందిన సైబర్ సెల్‌కు గంగూలీ తన ఫిర్యాదును ఈ మెయిల్ చేశారు. ఫ్యాన్ క్లబ్ ఓనర్ ఉత్తమ్ చేసిన వ్యాఖ్యలు తన పేరు ప్రఖ్యాతను దెబ్బతీశాయని, తనకు మానసిక శాంతిని లేకుండా చేసినట్లు ఆరోపించారు. ఎటువంటి ఆధారాలు లేకుండానే గంగూలీపై ఫ్యాన్ క్లబ్ హెడ్ ఆరోపణలు చేసినట్లు పోలీసు ఆఫీసర్ పే ర్కొన్నారు. పరువునష్టం కింద గంగూలీ 50 కోట్ల దావా దాఖలు చేయనున్నట్లు తెలుస్తోంది. ఓ జర్నలిస్టుతో మాట్లాడుతున్న సమయంలో గంగూలీపై ఫ్యాన్ క్లబ్ ఓనర్ ఉత్తమ్ అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఎంతో కష్టపడి సంపాదించిన తన పేరుప్రఖ్యాతలను దెబ్బతీసే రీతిలో ఫ్యాన్ క్లబ్ అధినేత వ్యాఖ్యలు చేసినట్లు ఆరోపించా రు. ఈ కేసులో దర్యాప్తు కొనసాగుతున్నట్లు పో లీసులు చెప్పారు. ఈవెంట్ ఆర్గనైజర్ సత్రూ ద త్త గురించి చెబుతూ.. అతను గంగూలీకి చెంచాగిరి చేస్తాడని ఉత్తమ్ అన్నారు. సౌరవ్ గంగూలీ ఇలాగే అన్నారని, అతని చీటింగ్ గురించి అం దరికీ తెలుసు అన్నారు. ఉదయం బిజెపితో, సా యంత్రం మమతా బెనర్జీతో ఉంటాడని, డబ్బు లు ఎక్కడ ఉంటే గంగూలీ అక్కడికి పరుగెత్తుతాడని అన్నారు. బెంగాల్ క్రికెట్‌ను గంగూలీ నాశ నం చేశాడని, ఇక భారత జట్టులో బెంగాలీ క్రికెటర్లు ఉండని, అతను అలా చేశాడని ఉత్తమ్ ఆరోపించారు. దీన్ని గంగూలీ ఖండించారు.

## ఫోకస్




శారీరక వైకల్యం అనగానే అది ఒక వ్యక్తికి సంబంధించిన ఆరోగ్య సమస్యగా మాత్రమే మనం భావిస్తుంటాం. కానీ, వాస్తవానికి శారీరక వైకల్యం అనేది వ్యక్తిగత పరిమితులకంటే ఎక్కువగా సమాజ నిర్మాణంలో ఉన్న లోపాలను, మన ఆలోచనా విధానాలను, వ్యవస్థల నిర్లక్ష్యాన్ని ప్రతిబింబించే ఒక గంభీరమైన సామాజిక సమస్య. వైకల్యం ఉన్న వ్యక్తి ఎదుర్కొనే అసలు కష్టాలు అతని శరీరంలోకన్నా, అతన్ని చుట్టుముట్టిన సమాజంలోనే ఎక్కువగా ఉంటాయి. శారీరక

## వైకల్యం.. ఒక సామాజిక సవాల్


వైకల్యం కలిగిన వ్యక్తులు విద్య, ఉపాధి, రవాణా, ఆరోగ్యం, వివాహం, సామాజిక పాల్గొనడం వంటి ప్రతి దశలో అడ్డంకులను ఎదుర్కొంటున్నారు. ర్యాంపులు లేని భవనాలు, వీల్‌చైర్‌కు అనుకూలం కాని రహదారులు, ప్రత్యేక సదుపాయాలు లేని ప్రజా రవాణా వ్యవస్థ వంటివన్నీ వైకల్యాన్ని మరింత తీవ్రమైన సమస్యగా మారుస్తున్నాయి. అంటే, వైకల్యం అనేది సంబంధం ఉంది. ఉపాధి అవకాశాలు లభించకపోవడం, విద్యలో తగిన మద్దతు లేకపోవడం వల్ల చాలా మంది వికలాంగులు ఆర్థికంగా ఆధారపడే పరిస్థితిలోకి నెట్టబడుతున్నారు. ప్రభుత్వ చట్టాలు, సంక్షేమ పథకాలు ఉన్నప్పటికీ, అవగాహన లోపం, అమలు లోపాలు వాటి ప్రయోజనాన్ని తగ్గిస్తున్నాయి. చట్టాలు కాగితాలకే పరిమితమైతే, సామాజిక



శరీరానికి సంబంధించిన లోపం కంటే, సమాజం సృష్టించిన అడ్డంకుల ఫలితం అని చెప్పవచ్చు. ఇంకా బాధాకరమైన విషయం ఏమిటంటే, శారీరక వైకల్యం కలిగిన వ్యక్తుల పట్ల సమాజంలో ఉండే దృక్కోణం. సానుభూతి పేరుతో చూపించే దయ, లేదా సామర్థ్యంపై అనుమానం, లేదా పూర్తిగా నిర్లక్ష్యం.. ఇవి వారి ఆత్మ గౌరవాన్ని దెబ్బతీస్తున్నాయి. వాళ్ల చేయలేరు అనే ముందస్తు అభిప్రాయం, వాళ్లపై పెట్టుబడి వృథా అనే భావన వారి అవకాశాలను మూసేస్తోంది. ఇది వ్యక్తిని కాదు, సమాజాన్నే వెనక్కి నెట్టే ఆలోచన. శారీరక వైకల్యం–పేదరికం మధ్య బలమైన మార్పు సాధ్యం కాదు. అయితే శారీరక వైకల్యం ఉన్నవారిలో అపారమైన ప్రతిభ, సంకల్పం, సృజనాత్మకత దాగి ఉంది. సరైన అవకాశాలు, సమాన వేదికలు అందిస్తే వారు సమాజ అభివృద్ధికి కీలకంగా దోహదపడగలరు. వైకల్యాన్ని లోపంగా కాకుండా, మానవ వైవిధ్యంలోని ఒక భాగంగా చూడగలిగినప్పుడే నిజమైన సమానత్వం సాధ్యమవుతుంది.కాబట్టి శారీరక వైకల్యం సమస్యను వ్యక్తి భుజాలపై మోపకుండా, సమాజం మొత్తం బాధ్యతగా స్వీకరించాలి. సమగ్ర విద్యా విధానాలు, అందరికీ అనుకూలమైన మౌలిక సదుపాయాలు, ఉపాధిలో సమాన అవకాశాలు, దృక్కోణ మార్పుకు అవగాహన కార్యక్రమాలు వంటివే పరిష్కార మార్గాలు. శారీరక వైకల్యం ఉన్న వ్యక్తి సమాజంపై ఆధారపడాల్సిన పరిస్థితి కాకుండా, సమాజమే అతనికి అనుకూలంగా మారినప్పుడే మనం నిజంగా నాగరిక సమాజంగా ఎదిగినట్టు అవుతుంది. శారీరక వైకల్యాన్ని వ్యక్తిగత దురదృష్టంగా కాకుండా, సామాజిక బాధ్యతగా చూడాలి.

వృద్ధాప్యానికి చేరుతున్న కొద్దీ కంటి చూపు తగ్గుతుంది. చాలా సందర్భాల్లో శస్త్రచికిత్స అనివార్యమవుతుంది.. ఈ విషయాన్ని గుర్తించుకొని, 35–40 ఏళ్ల నుంచీ దృష్టి పరీక్షలు చేయించుకుని అవసరమైతే కళ్ల అద్దాలు తీసుకోవటం మంచిది. ఒక వయసుకు రాగానే కంటిలోని కార్నియా పొర దళసరిగా తయారై, శుక్లాలు రావటం కూడా సహజం. దీనికి ఇప్పుడు శుక్లాన్ని తొలగించి కంటిలోనే లెన్సును అమర్చే సమర్థమైన సర్జరీ పద్ధతులు అందుబాటులో ఉన్నాయి. ఇవి కాకుండా.. వయసుతో పాటు కంటిలో నీటికాసులు పెరగటం, దృష్టికి కీలకమైన

## వృద్ధాప్యంలో కళ్లు కనిపించవు..



మాక్యులా పొరక్షీణించటం, మధుమేహం ఉంటే దాని కారణంగా రెటీనా పొర మీద రక్తం కమ్మటం వంటి రకరకాల సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. సమస్యేమంటే ఈ సమస్యలు కొంత తీవ్రమైనవి, వీటివల్ల దృష్టి దెబ్బతినే అవకాశాలు చాలా ఎక్కువ. వీటికి ముందస్తు సంకేతాలు కూడా ఏమీ ఉండవు. వీటిని ముందే గుర్తిస్తే కచ్చితంగా నియంత్రణలో ఉంచుకోవటం ద్వారా చూపు దెబ్బతినకుండా చూసుకోవచ్చు. కాబట్టి ఒక వయసు వచ్చిన తర్వాత క్రమం తప్పకుండా తరచూ కంటి పరీక్ష, అదీ 'సంపూర్ణ నేత్ర పరీక్ష' చేయించుకుంటూ ఉండటం ఉత్తమం. ఈ పరీక్ష కోసం కంటిలో చుక్కల మందు వేసి, కనుపాప పెద్దదైన తర్వాత పరికరాలతో లోపలంతా క్షుణ్ణంగా పరీక్షిస్తారు. ఈ పరీక్షే ముఖ్యమని గుర్తించాలి.

## చెవులు వినిపించవు

ఒక వయసుకు వచ్చేసరికి వినికిడి కూడా తగ్గుతుంది. ముఖ్యంగా వృద్ధాప్యంలో అధిక పౌనఃపున్యం ఉండే ధ్వనులు సరిగా వినపడవు. చాలామంది వినికిడి తగ్గిందన్న విషయాన్ని అంగీకరించటానికే ఇష్టపడరు. ఒకవేళ దాన్ని అంగీకరించినా, వైద్యులకు చూపించుకోవటానికి ఇష్టపడరు. కానీ



దీనివల్ల నలుగురిలో కలవలేకపోవటం, ఎవరేమంటారోనని చిన్నతనంగా భావిస్తుండటం, సమాజానికి దూరం కావటం, క్రమేపీ కుంగుబాటులోకి జారిపోవటం వంటి సమస్యలన్నీ బయల్దేరతాయి. కాబట్టి వినికిడి తగ్గుతోందనిపిస్తే తోసేసుకుని తిరగటం కాకుండా.. వైద్యులకు చూపించుకుని అవసరమైతే తేలికపాటి వినికిడి యంత్రాల వంటివి తీసుకోవటం ద్వారా చక్కటి సామాజిక జీవితాన్ని గడపొచ్చని గుర్తించాలి. యుక్తవయసు నుంచీ పెద్దపెద్ద ధ్వనులు వినకుండా ఉండటం, చెవుల్లో ఇయర్ఫోన్స్ పెట్టుకుని అతిగా ధ్వని పెంచుకోకుండా ఉండటం చెవి ఆరోగ్యానికి ముఖ్యం.

## 'ఉపాధి' పథకాన్ని రద్దు చేసే కుట్ర

### వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశ్వరరావు, కర్ణకుమార్



**ప్రజాపక్షం/ఖమ్మం :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి పేరు మార్చడం వెనక ఈ పథకాన్ని రద్దు చేసే కుట్ర దాగి ఉందని వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తాటి వెంకటేశ్వరరావు, సిద్ధినేని కర్ణకుమార్ ఆరోపించారు. గతంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ఇప్పుడు వీక్షిత్ భారత్ రోజ్‌ఘర్ అజీవికా గ్రామీణ్ బిల్లుగా మార్చి పార్లమెంటులో ప్రవేశ పెట్టి బిజెపి సరికొత్త కుట్రకు తెర లేపిందని వారు ఆరోపించారు. గురువారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. అనేక దశాబ్దాల పాటు పోరాడి గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టాన్ని సాధించుకోవడం జరిగిందని బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పథకం అమలుకు నానా కొర్రీలుపెడుతూ వచ్చిందని పని దినాలను తగ్గించడంతో పాటు రకరకాల యాప్‌లతో గ్రామీణ ప్రాంత పేదలను ఇబ్బందులు పెట్టిందని వారు తెలిపారు. ఇప్పుడు ఏకంగా పథకాన్ని రద్దు చేసే ఆలోచనతోనే పేరు మార్పు చేశారన్నారు. మారిన పరిస్థితు ల్లో పని దినాలను పెంచడంతో పాటు దినసరి వేతనాన్ని గణనీయంగా పెంచాల్సిన సమయంలో గతేడాది కేవలం 50 నుంచి 60రోజులు మాత్రమే సగటు పని దినాలు నమోదయ్యాయని, రోజు వారి వేతనం కూడా గణనీయంగా తగ్గిందని వారు తెలిపారు. ఈ చట్టంలో కేంద్ర ప్రభుత్వం తన వాటాను తగ్గించి రాష్ట్రాలపై రుద్దడం ద్వారా ఈ పథకానికి తిలోదకాలు ఇచ్చే ప్రయత్నంలో ఉందన్నారు. వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరుకుపోతున్న వేళ పని దినాలను పెంచి గ్రామీణ ప్రాంత ప్రజలను ఆదుకోవాల్సిన ప్రభుత్వం ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తుందన్నారు. ప్రస్తుతం వీక్షిత్ భారత్ రోజ్ ఘర్ అజీవిక గ్రామీణ్ పథకం పేరును రద్దు చేసి పాత పేరును కొనసాగించడంతో పాటు పనిదినాలను పెంచాలని, దినసరి కూలీ రూ. 600 గిట్టుబాటు అయ్యేవిధంగా చూడాలని, లేనిపక్షంలో వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాల ఆధ్వర్యంలో గ్రామ స్థాయి నుంచి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తాటి వెంకటేశ్వరరావు, సిద్ధినేని కర్ణకుమార్ హెచ్చరించారు.

## పంచాయతీ ఎన్నికల్లో ప్రలోభాలు బాధాకరం : వెంకట్రాములు



**ప్రజాపక్షం/వరంగల్ :** గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రలోభాలు అత్యంత బాధాకరమని బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు అన్నారు. శాసనసభ ఎన్నికలను మించి పంచాయతీ ఎన్నికలలో ధన ప్రవాహం పెరిగిందన్నారు. డబ్బులు ఇస్తేనే ఓటు వేస్తాం లేకుంటే లేదు అనే దుస్థితికి ఓటర్లు రావడానికి రాజకీయ పార్టీల నాయకుల విధానాలు, ఎన్నికల సంఘం, ప్రభుత్వాధికారుల నిర్లక్ష్య వైఖరే కారణమన్నారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యావంతులైన వారు కూడా ప్రలోభాలకు గురికావడం అత్యంత బాధాకరమన్నారు. ఓడిన అభ్యర్థులైన, గెలిచిన అభ్యర్థులైన ఆస్తులు కోల్పోయి, అప్పుల పాలై కొందరు బాధపడుతున్న పరిస్థితి ఉందన్నారు. ఆత్మహత్యలకు పాల్పడుతున్న సంఘటనలతో కొన్ని కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయన్నారు. ప్రజలలో ఓటు హక్కును అమ్ముకోకుండా, ప్రలోభాలకు గురి కాకుండా చైతన్యం కల్పించాల్సింది ఎన్నికల సంఘమే అన్నారు. ధనస్వామ్యానికి ఘోరీకట్టి ప్రజాస్వామ్యాన్ని పరిక్షించేందుకు ప్రజాస్వామ్యవాదులు, మేధావులు, స్వచ్ఛంద సంస్థలు ప్రజలను చైతన్య పరిచేందుకు తగిన కార్యక్రమాలు చేపట్టాలన్నారు.

## ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి ఇంటింటికీ సిపిఐ పాదయాత్ర

### సిపిఐ రాష్ట్ర సమితి నాయకులు గోదా శ్రీరాములు వెల్లడి

**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** ప్రజా సమస్యలను తెలుసుకోవడానికి సిపిఐ ఆధ్వర్యంలో ఇంటింటికీ సిపిఐ కార్యక్రమం నిర్వహిస్తున్నామని సిపిఐ రాష్ట్ర సమితి నాయకులు గోదా శ్రీరాములు పేర్కొన్నారు. సిపిఐ ముఖ్య నాయకుల సమావేశం గురువారం కొత్త గుండ్లపల్లి గ్రామంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర సమితి నాయకులు గోదా శ్రీరాములు హాజరై మాట్లాడారు. యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలో ప్రజా సమస్యలను తెలుసుకోవడం కోసం సిపిఐ ఆధ్వర్యంలో ఇంటింటికీ సిపిఐ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. పట్టణంలో అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఆ సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడానికి ఈ కార్యక్రమం చేపడుతున్నామన్నారు. ఈనెల 26, 27, 28, 29 తేదీలలో ఇంటింటికీ సిపిఐ బృందం వెళ్లి వారి సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారం కోసం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు చెప్పారు. డిసెంబర్ 26 పార్టీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా మండల వ్యాప్తంగా ఘనంగా శతజయంతి ఉత్సవాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా మండలంలో గెలుపొందిన మల్లిగూడెం, ధర్మారెడ్డిగూడెం సర్పంచులకు మరియు చిన్న కందుకూరు ఉపసర్పంచ్, వార్డు మెంబర్లకు ఈనెల 20న అభినందన సభ నిర్వహిస్తున్నట్లు గోదా శ్రీరాములు తెలిపారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, కొల్లూరి రాజయ్య, పేరబోయిన మహేందర్, సిపిఐ మున్సిపల్ శాఖ కార్యదర్శి బబ్బూరి శ్రీధర్, మాజీ మున్సిపల్ కోఆప్షన్స్ సభ్యులు పేరబోయిన పెంటయ్య, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు, సహాయ కార్యదర్శి పేరబోయిన బంగారి, కార్యవర్గ సభ్యులు ఆరె పుష్ప, సుబ్బూర్ నరసింహ, మాటూరు మల్లయ్య, మూలకుంట్ల నరసమ్మ, కాటం శ్రీకాంత్, కోకల రవీందర్, బోధసు స్వామి, గుండు వెంకటేష్, మద్దూరి భాగ్యమ్మ, అనంతుల నరసింహ, పాకలపాటి రాజు పాల్గొన్నారు.




## పద్మావతి మృతి ప్రజా ఉద్యమాలకు తీరనిలోటు

### సిపిఐ జాతీయ సమితి సభ్యుడు బాగం హేమంతరావు

### నివాళులర్పించిన నాయకులు

**ప్రజాపక్షం/కారేపల్లి :** కొప్పెర పద్మావతి మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని సిపిఐ జాతీయ సమితి సభ్యుడు బాగం హేమంతరావు తెలిపారు. అనారోగ్యంతో మృతిచెందిన కొప్పెర పద్మావతి మృతదేహంపై సిపిఐ నాయకులు అరుణ పతాకాన్ని ఉంచి నివాళులర్పించారు. మండల పరిధిలోని మాధారం గ్రామానికి చెందిన తెలంగాణ సాయుధ పోరాట యోధుల కొప్పెర వేదాద్రి కుటుంబానికి చెందిన పద్మావతి కమ్యూనిస్టు పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనే వారు. ఆమె మృతివార్త తెలిసిన వెంటనే సిపిఐ నాయకులు ఆమె నివాసానికి చేరుకుని భౌతికాయానికి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, ఏపూరి లతాదేవి, జిల్లా కార్యవర్గ సభ్యులు సిహెచ్ సీతామహాలక్ష్మి, రావి శివరామకృష్ణ, సిపిఐ మండల కార్యదర్శి సత్యనారాయణతో పాటు పలువురు మండల నాయకులు ఉన్నారు.



## ప్రజాఉద్యమాలతోనే గుర్తింపు

### సిపిఐ రాష్ట్ర నాయకులు ఆందోజు రవీంద్రాచారి

### విజయంసాధించిన వార్డుమెంబర్‌కు సన్మానం



**ప్రజాపక్షం/అబ్దుల్లాపూర్‌మెట్ :** ప్రజాఉద్యమాలతోనే పార్టీకి, నాయకులకు గుర్తింపు లభిస్తుందని సిపిఐ రాష్ట్ర నాయకుడు ఆందోజు రవీంద్రాచారి పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బుధవారం వెలువడిన ఫలితాల్లో అబ్దుల్లాపూర్ మెట్టు గ్రామంలోని జెఎన్ ఎన్‌యుఆర్‌ఎం కాలనీలో 735 ఓట్లు కలిగి ఉన్న మేజర్ గ్రామపంచాయతీ అయిన 13వ వార్డులో సిపిఐ అభ్యర్థి కేతరాజు మంజుల నరసింహ 91 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. గురువారం స్థానికంగా వారిని సిపిఐ తరపున సిపిఐ రాష్ట్ర నాయకులు ఆందోజు రవీంద్రచారి, ముత్యాల యాదిరెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డుమెంబర్‌గా గెలిచిన మంజుల మంజుల నరసింహను అభినందించారు. ప్రజాసమస్యలు పరిష్కరిస్తూ పార్టీకి మరింత పేరు తేవాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బతి లక్ష్మణ్, సిపిఐ అబ్దుల్లాపూర్ మెట్టు మండల్ కార్యదర్శి అజ్మీర హరి సింగ్ నాయక్, సిపిఐ పార్టీ నాయకులు దాసరి ప్రసాద్, వేషాల నరసింహ, మంగళపల్లి రవి,వడ్త్యా రమేష్ నాయక్, నాగేశ్వరరావు, లక్ష్మణ్, వాసిరెడ్డి లక్ష్మి, ప్రియా, అన్నపూర్ణ, తీరాల లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## తిలక్‌నగర్ ఉపసర్పంచ్‌గా షేక్‌ఖాసీమ్



**ప్రజాపక్షం/ఇల్లందు:** భద్రాద్రి జిల్లా ఇల్లందు మండలంలోని తిలక్‌నగర్ గ్రామపంచాయతీలో సిపిఐ బలపరిచిన ఐదో వార్డు సభ్యుడిగా ఎన్నికైన షేక్ ఖాసీమ్ ఉప సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. సిపిఐ అభ్యర్థులుగా ఎన్నికైన వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికైన వార్డు సభ్యులు అందరూ కలిసి గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్‌గా షేక్ ఖాసీమ్‌ను ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కె,సారయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, పట్టణ కార్యదర్శి బాస శ్రీనివాస రావు, తాండ్ర లక్ష్మీ నారాయణ, మంచాల వెంకటేశ్వర్లు, గుగులోత్ కృష్ణ, ధనసరి రాజు, ఎట్టి హరికృష్ణ, పూనెం మధు, తదితరులు పాల్గొన్నారు. ఉపసర్పంచ్‌గా ఎన్నికైన షేక్ ఖాసీమ్‌ను వారు అభినందించారు.

## బోథ్ గ్రామ పంచాయతీలో వార్డు మెంబర్లుగా సిపిఐ అభ్యర్థులు...

**ఆదిలాబాద్ :** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సిపిఐ బలపరిచిన అభ్యర్థులు ఘన విజయం సాధించడం హర్షణీయమని సిపిఐ నాయకులు అన్నారు. బోథ్ గ్రామ పంచాయతీ 6వ వార్డు సభ్యుడిగా కడిపే శ్రీనివాస్, 14వ వార్డు సభ్యుడిగా రాయల తిరుపతి, భీంపూర్ మండలం ధన్నోర గ్రామ పంచాయతీ 2వ వార్డు సభ్యురాలిగా మేకల అనిత 19 ఓట్ల మెజారిటీతో, 4వ వార్డు సభ్యురాలిగా కనాటే వందన 75 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. వారికి పార్టీ నాయకులు అభినందనలు తెలిపారు. గురువారం బోథ్ ఎఐటియుసి కార్యాలయంలో బోథ్ సిపిఐ కమిటీ ఆధ్వర్యంలో వార్డుసభ్యులను ఘనంగా సన్మానించారు. గెలుపొందిన వారికి గ్రామస్తులు, పార్టీ నాయకులు అభినందనలు తెలిపారు.







# స్థానికం

REGIONAL NEWS


ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

## ప్రశాంతంగా పంచాయతీ ఎన్నికలు : కలెక్టర్ అభినందనలు



**ప్రజాపక్షం/ ఖమ్మంఅర్బన్ :** ఖమ్మం జిల్లా పరిధిలో మూడు విడతల్లో నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం జిల్లా పరిధిలో 566 గ్రామ పంచాయతీలకు 566 సర్పంచ్, 566 ఉప సర్పంచ్, 5168 వార్డు సభ్యులకు సంబంధించి ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. ఎన్నికల విధులలో పాల్గొన్న ప్రతి ఒక్కరు పూర్తి స్థాయిలో చిత్తశుద్ధితో సమర్థవంతంగా విధులు నిర్వహించారన్నారు. ఎక్కడ ఎటువంటి పొరపాట్లు జరగకుండా కట్టుదిట్టంగా ఎన్నికలను నిర్వహించిన అధికారులు, సిబ్బందిని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.

## సర్పంచ్ వర్స మంగమ్మకు సన్మానం



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** ఉప్పుసాక గ్రామ పంచాయితీకి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ వర్స మంగమ్మ, ఉపసర్పంచ్‌ను ఘనంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామా పంచాయితీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లాలని తెలిపారు. ప్రజలకు ఏ ఇబ్బంది వచ్చిన స్పందించి వారి సమస్యను తమ సమస్యగా భావించి పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో పినపాక ఎంఎల్‌ఏ పాయం వెంకటేశ్వర్లు, మాజీ జెడ్‌పిటిసి బట్టా విజయ్ గాంధీ, తదితరులు పాల్గొన్నారు.

## సివిల్స్‌లో కార్తీక్‌కు 86వ ర్యాంకు

**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** యుపిఎస్‌సి నిర్వహించిన సివిల్ సర్వీస్ మెయిన్స్ పరీక్షలో మండల పరిధిలోని సుకినితండాకు చెందిన మాలోత్ కార్తీక్ 86వ ర్యాంకు సాధించాడు. అబ్కారీ ఎస్‌ఐగా పనిచేస్తున్న మాలోత్ బాషా, ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్న పార్వతి దంపతుల కుమారుడు కార్తీక్ ఖమ్మంలోని న్యూవిజన్ పాఠశాలలో పదవ తరగతి, హైదరాబాద్‌లో ఇంటర్ చదివాడు. గౌహతి ఐఐటిలో బిటెక్ పూర్తి చేశాడు. 2020 సంవత్సరంలో చెన్నయ్ కార్పొరేషన్‌లో ఏఈగా ఉద్యోగంలో చేరి డిఈగా పదోన్నతి పొందారు. సివిల్ సర్వీసెస్ లక్ష్యంగా కార్తీక్ పోటీ పరీక్షలకు హాజరవుతున్న క్రమంలోనే ఇండియన్ ఇంజనీరింగ్ సర్వీస్‌కు ఎంపికయ్యారు. ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఎన్‌పిసిఐఎల్, ఎన్‌టిసి, పిసిసిఎల్ వంటి కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో ఉద్యోగాన్ని పొందాడు. దేశానికి సేవ చేయాలనే లక్ష్యంతో సివిల్ సర్వీస్ పరీక్షకు సిద్ధమయ్యాడు. ఈ ప్రయత్నంలోనే మెయిన్స్‌లో 86వ ర్యాంకు సాధించి జిల్లాకు, రాష్ట్రానికి పేరు తీసకు వచ్చాడు. ప్రజలకు మెరుగైన సేవలను అందించడమే తన లక్ష్యమని అందుకే సివిల్ సర్వీసెస్ ఎంచుకున్నట్లు కార్తీక్ తెలిపారు. పట్టుదల, క్రమశిక్షణతో సాధిస్తే ఏదైనా సాధించవచ్చునని సూచించారు. తాను యూట్యూబ్‌లో ఉన్న స్టడీ మెటీరియల్ ద్వారా చదివి ర్యాంకు సాధించినట్లు కార్తీక్ తెలిపారు.

## హ్యూమన్‌రైట్స్‌పై అవగాహన ఉండాలి



**ప్రజాపక్షం/ మధిర :** మధిర పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హ్యూమన్ రైట్స్ స్టేట్ లెవల్ ప్రెసిడెంట్ టి.చిన్నయేసు, ఖమ్మం జిల్లా కన్వీనర్ రాజేశ్వరి ఆధ్వర్యంలో విద్యార్థులకు మానవ హక్కులపై గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హ్యూమన్ రైట్స్(మానవహక్కులు) హెచ్‌ఆర్‌సి ప్రతి వ్యక్తికి గౌరవం, స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం లభించేలా చూస్తాయని తెలిపారు. అవినీతి వివక్షతను అరికట్టడానికి సహాయపడుతాయని, అందరికి విద్య, పని ఆరోగ్య సంరక్షణ వంటి ప్రాథమిక అవసరాలు అందేలా చేస్తాయని, తద్వారా మెరుగైన శాంతియుత సమాజాన్ని నిర్మించడంలో సహయపడుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి.జైదాస్, ఎన్‌ఎస్‌ఎస్ పిఓబి తౌరియా, యు.కృష్ణ, ఆర్.లత అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## మూడోసారి ముడిపడింది

### చెరువుమాధారంలో పోలీసు పహారా మధ్య ఎన్నిక
### ఉప సర్పంచ్‌గా నందిగామ వెంకటరత్నం ఏకగ్రీవం



**ప్రజాపక్షం/నేలకొండపల్లి:** చెరువుమాదారం పంచాయతీ ఉప సర్పంచ్ ఎన్నిక ఉత్కంఠభరితంగా సాగిన వ్యవహారంలో మూడో సారి ముడిపడింది. నేలకొండపల్లి మండలం లోని చెరువుమాధారం పంచాయతీ సర్పంచ్ గా బీఆర్ఎస్ కు చెందిన అమరగాని యల్లయ్య ఎన్నికయ్యారు. ఉప సర్పంచ్ ఎన్నిక కు పోటీ తీవ్రం కావటంతో అకస్మిక ఎన్నిక ను గురువారం నిర్వహించారు. పంచాయతీ లో మొత్తం 12 వారులకు గాను కాంగ్రెస్ కు 6 వార్డులు, బీఆర్ఎస్ కూటమి కి 6 వార్డులు వచ్చాయి. సర్పంచ్ ఓటు తో బీఆర్ఎస్‌కూటమికి ఉప సర్పంచ్ పదవికి దక్కునున్నది. కానీ పొత్తులో భాగంగా సీపీఎం కు చెందిన వారికి ఇవ్వాలని ఆపార్టీ పట్టుబట్టటంతో ఎన్నిక రెండు పర్యాయాలు వాయిదా పడింది. గురువారం ప్రత్యేక ఆకస్మికసమావేశం ను నిర్వహించారు.రిటర్నింగ్ అధికారిగా మండల విద్యాశాఖాధికారి గా బాలిన చలపతిరావును నియమించారు. ప్రత్యేకాధికారిగా తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు ను ఏర్పాటు చేశారు. పోలీస్ పహారా సమక్షంలో ఎన్నిక ను పంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు. ఉదయం 9 నుంచి 11 గంటల వరకు బీఆర్ఎస్, సిపిఎం మధ్య చర్చలు జరిగాయి. బీఆర్ఎస్ కు చెందిన 8,వ వార్డు కు చెందిన సభ్యుడు నందిగామ వెంకటరత్నం తమకు ఇవ్వాలని పట్టుబట్టారు. కాంగ్రెస్ సభ్యులకు ఓ సభ్యుడు జత కడితే ఉప సర్పంచ్ పదవికొట్టుకపోయే అవకాశం ఉండటంతో చివరకు ఎట్టకేలకు బీఆర్ఎస్ నాయకులు నందిగామ వెంకటరత్నం కు ఇవ్వాలని నిర్ణయించారు. దీంతో బీఆర్ఎస్ సభ్యులు అంతా ఒకేసారి పంచాయతీ కార్యాలయంకు చేరుకున్నారు. కాంగ్రెస్‌కు చెందిన సభ్యులు ఆ తరువాత రావటంతో ఎన్నిక ఏం జరుగుతుందోనని ఇరు పార్టీల మధ్య తీవ్ర ఉత్కంఠత నడిచింది. మొత్తం మీద 8 వ వార్డుకు చెందిన నందిగామ వెంకటరత్నంను సర్పంచ్ అమరగాని యల్లయ్య ప్రతిపాదించారు. 9వ వార్డు సభ్యుడు కొచ్చెర్ల పుల్లయ్యయ బలపరిచారు. సింగిల్ నామినేషన్ కావటంతో ఉప సర్పంచ్‌గా వెంకటరత్నంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. రెండు పార్టీల కు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. పోలీసులు రంగ ప్రవేశంతో ఎన్నిక ప్రశాంతంగా ముగిసింది.

# ప్రజా అవసరాల మేరకు అభివృద్ధి

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ప్రజల అవసరాలకు అనుగుణంగా ఖమ్మం నగరంలో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. గురువారం ఖమ్మం నగరంలోని 14వ డివిజన్ గోపాలపురం నందు రూ.2.25 కోట్లతో చేపట్టనున్న బిటి, సిసి రోడ్లు, డ్రైన్ నిర్మాణ పనులకు ఖమ్మం కార్పోరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ ఖమ్మం నగరంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు ముఖ్యమంత్రి సంపూర్ణంగా సహకరిస్తున్నారని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం భూ కబ్జాలు, దాడులు, దౌర్జన్యాలు, మట్కా, గంజాయి లేకుండా తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. గంజాయి వల్ల మన బిడ్డలు నాశనం అవుతారని దౌర్భగ్యులు సంపాదన కోసం చిన్న పిల్లలకు గంజాయి చాక్లెట్లు అలవాటు చేసే దుస్థితి వచ్చిందన్నారు. దీనిని నియంత్రించడానికి ప్రజలు సంపూర్ణంగా సహకారం అందించాలని మంత్రి కోరారు. ఖమ్మం నగర అభివృద్ధికి ప్రభుత్వం రూ. 50 కోట్లు నిధులు మంజూరు చేసిందని జనవరిలో మరో రూ. 50కోట్లుప్రభుత్వం మంజూరు చేసేలా కృషి చేస్తామన్నారు. ప్రజలకు ఉపయోగకరమైన పనులను నగరంలో చేపడుతున్నామని తెలిపారు. అభివృద్ధి పనులను స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పర్యవేక్షించి నాణ్యతతో త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలన్నారు. గోపాలపురంలో చేపట్టిన అభివృద్ధి పనులు మూడు నెలల్లో పూర్తి చేయాలన్నారు. పనులు త్వరగా పూర్తి చేస్తే మరిన్ని నిధులు మంజూరు చేస్తామన్నారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ ప్రజలకు పది కాలాల పాటు ఉపయోగపడేలా ఉండాలన్నారు. ప్రజలకు సేవలు అందిస్తూ అభివృద్ధి చేసే వారికే ప్రజల మనస్సుల్లో సుస్థిర స్థానం ఉంటుందని రాబోయే ఎన్నికల్లో విజయం సాధిస్తారని మంత్రి తెలిపారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనులను చేపడుతున్నామని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాల మంజూరుకు సంబంధించి రాజకీయంగా ఎటువంటి వివక్ష చూపాల్సిన అవసరం లేదని అధికారులకు సూచించారు. కమిషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ 14వ డివిజన్‌లో రూ.2.25 కోట్లతో సిసి రోడ్లు, డ్రైన్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. అంగన్‌వాడీ భవనం, ఓపెన్ జిమ్ వంటి అభివృద్ధి కార్యక్రమాలను గోపాలపురంలో పూర్తి చేశామన్నారు. కాంగ్రెస్ నాయకులు బోడా శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు, కార్పొరేటర్లు కూరాకుల వలరాజు, లకావత్ సైదులు, మలీదు వెంకటేశ్వర్లు, కొత్తపల్లి నీరజ, సొసైటీ ఛైర్మెన్లు రావూరి సైదుబాబు, తుపాకుల యలగొండ స్వామి, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, ఇరిగేషన్ ఈఈ అనన్య, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, కాంగ్రెస్ నగర అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏ ఎన్నికలైనా విజయం మనదే



### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** ప్రజాప్రభుత్వం హయాంలో ఏ ఎన్నికలు వచ్చిన కాంగ్రెస్ పార్టీదే విజయమని ఇందుకు తాజా గ్రామపంచాయితీ ఎన్నికలు, మొన్న జరిగినజూబ్లిహిల్స్‌ఉపఎన్నిక అని రెవెన్యూ, సమాచారాశాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని చుంచుపల్లి మండలం విద్యానగర్ క్యాంప్ కార్యాలయంలో స్థానిక సంస్థలఎన్నికల్లో అశ్వారావుపేట, భద్రాచలం, ఇల్లెందు, పినపాక, కొత్తగూడెం, నియోజకవర్గాల్లోని గ్రామాల్లో గెలుపొందిన సర్పంచ్‌లు, వార్డు సభ్యులను ఆయ శాలువాతో సత్కిరంచి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరిగిన గ్రామ పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గట్టి విజయాన్ని సాధించిందని అన్నారు. ఈ విజయాలు కాంగ్రెస్ పార్టీపై ప్రజలకున్న నమ్మకం అని చెప్పారు. విజయాల వెనుక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల విజయం స్పష్టంగా కనిపిస్తోందని చెప్పారు. ఓటమి పాలైన అభ్యర్థులు నిరుత్సాహానికి గురికావద్దని, మీ అందరికీ నేను ఉన్నానని, ఏ ఒక్క కార్యకర్తకు ఆపదవచ్చినా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. త్వరలో రానున్న జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో సైతం ఇవే విజయాలు పునరావృతం అవుతాయని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తోట ప్రసన్న, ఎంఎల్‌ఏలు డా.తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు, కోరం కనకయ్య, జారే ఆదినారాయణ, సీనియర్ నేత రామిరెడ్డి గోపాల్ రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ చేసిన అభివృద్ధే అభ్యర్థులను గెలిపించాయ్

### ఎమ్మెల్యే జారే ఆదినారాయణ



**ప్రజాపక్షం/ అశ్వారావుపేట :** తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లల్లో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాయని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. గురువారం అశ్వారావుపేట నియోజకవర్గం గుండుగులపల్లి గ్రామంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన సర్పంచ్‌ల అభినందన సభలో ఆయన ముఖ్యఅతిధిగాహాజరయ్యారు. ముందుగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లను, వార్డు సభ్యులను అభినందించారు. అనంతరం ఎమ్మెల్యేను సన్మానించారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రమైన అశ్వారావుపేట మండలంలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్‌లందరూ గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని, సర్పంచ్‌లందరికీ సమానం న్యాయం జరుగుతుందని, గ్రామాల్లో మౌలిక వసతులు, తదితర సమస్యల పరిష్కారానికి ని యోజకవర్గ శాసనసభ్యునిగా తనవంతు సహా య సహకారాలు అందిస్తానని తెలిపారు. మల్లాయిగూడెం సర్పంచ్ సంఘం వెంకటమ్మ ఉపసర్పంచ్ తుర్సం జ్యోతి, వార్డు సభ్యులురాంబాబు, జయ, లక్ష్మీ, పార్టీ నాయకులు లక్ష్మీ నారాయణ, రామకృష్ణ, రాజు, దుర్గారావు, భీమరాజు, తుర్సం శ్రీను, బుజ్జి, చలమారావు, సత్తిబాబు, సీత, జమున, భూదేవి, లక్ష్మీ, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## యాప్‌లో కాదు.. సొసైటీలో యూరియా సరఫరా చేయాలి

**ప్రజాపక్షం/వైరా:** రబీ సీజన్ డిసెంబర్20 నుంచి స్మార్ట్‌ఫోన్ యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులకు యూరియా సరఫరా చేయాలనే రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన ఉపసంహరించుకోవాలని, స్థానిక రైస్ మిల్లులకు ధాన్యం కేటాయింపులు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, వైరా సొసైటీ వైస్ చైర్మన్ కొణిదెన కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. గురువారం వైరా మండలం అష్టగుర్తి గ్రామంలో జరిగిన రైతు సంఘం సమావేశంలో రాంబాబు, కోటేశ్వరరావు మాట్లాడుతూ చదువు రాని రైతులు, స్మార్ట్ ఫోన్‌లు ఉపయోగించే అవగాహన లేని రైతులు యూరియా పొందడం కష్టం అవుతుందన్నారు. మండలంలో ఉన్న రైస్ మిల్లులకు ధాన్యం కేటాయింపులు చేయాలని,ధాన్యం దిగుబడి తగ్గిందని రైతులు సొంత ట్రాక్టర్లు ద్వారా రైస్ మిల్లులకు ధాన్యం తరలింపుకు అవకాశం ఉంటుందన్నారు.

## మృతదేహం గ్రామానికి వస్తే 'కీడంటూ' అడ్డగింపు



**ప్రజాపక్షం/గుండాల:** ప్రపంచం ఆధునిక రంగంలో దూసుకుపోతున్న తరుణంలోఏజెన్సిలో మూడనమ్మకాల మత్తులోనే తేలిపోతున్నారు. చికిత్స పొందుతూ మృతిచెందిన ఓ గర్భిణీ మృతదేహాన్ని గ్రామంలోకి తీసుకువస్తుండగాగ్రామానికి కీడు ఉంటుందని గ్రామస్తులు కొందరు అడ్డుకు న్నారు. దీంతో ఊరిబయట దహన కార్యక్రమాలు నిర్వహించిన సంఘట న మండలంలో చోటు చేసుకుంది. మృతురాలి కుటుంబ సభ్యులు, గ్రామ స్తుల కథనం ప్రకారం మండలంలోని లింగగూడెం గ్రామానికి చెందిన బొమ్మెర్ల మహెందర్ గుండాల పిహెచ్‌సిలో అటెండర్‌గా విధులు నిర్వర్తి స్తున్నారు. గుండాలలోనే ఉంటున్నాడు. భార్య లలిత(రెండోవకాన్పు)కు బుధవారం పురిటినొప్పులు వస్తుండటంతో వైద్యంకోసంఇల్లందుకు తరలించారు. అక్కడ వైద్యులు ఖమ్మం ప్రైవేటు ఆసుపత్రికి రిఫర్ చేశారు. అప్పటికే గర్భిణీ అపస్మారక స్థితికి చేరుకుంది. ఆసుపత్రికి తీసుకువెళ్లగా ఆపరేషన్ చేయాలని,లేనియడలతల్లిప్రాణాలకే ముప్పు ఉంటుందని వైద్యులు తెలిపారు. ఆపరేషన్ చేశారు. అప్పటికే కడుపులో బిడ్డచనిపోయి ఉందని, రక్తం బ్లీడిగ్ కడుపులో అయిందని వైద్యులు తెలిపారు. గర్భిణీకి వెంటిలేటర్‌పై వైద్యం అందిస్తుండగాగుండెపోటువచ్చి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

**గ్రామానికి కీడు అంటు అడ్డగింపు**

మృతదేహాన్ని లింగగూడెం తీసుకురాగా గ్రామానికి చెందిన ఓ వ్యక్తి గర్భిణీ శవం గ్రామానికి వస్తే కీడు వస్తుందని అడ్డుకున్నాడు. వాగ్వాదం జరిగింది. మృతురాలి కుటుంబ సభ్యు లు చేసేది ఏమిలేక ఊరిబయట స్మశాన వాటికలో మృతదేహాన్ని దహనం చేశారు.

## కాంగ్రెస్ గూటికి కెవి బంజర సర్పంచ్



**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మండల పరిధిలోని కెవి బంజర సర్పంచ్‌గా ఎన్నికైన భూక్యా సరిత, మాజీ సర్పంచ్ గుండా మనోహర్‌రెడ్డి బిఆర్ఎస్ పార్టీను వీడి కాంగ్రెస్ గూటికి చేరారు. గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ సమక్షంలో నూతనంగా ఎన్నికైన కెవి బంజర సర్పంచ్ భూక్యా సరిత, మాజీ సర్పంచ్ గుండా మనోహర్‌రెడ్డి లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గతంలో చేసిన అభివృద్ధితో పాటు నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. ఉప సర్పచ్ వీరన్న, రెండవ వార్డు సభ్యురాలు అజ్మీర పుష్పావతి, మూడవ వార్డు సభ్యురాలు జొన్నలగడ్డ శ్రీదేవి, నాల్గవ వార్డు సభ్యులు అజ్మీర రవి, ఐదవ వార్డు సభ్యులు భూక్యా హుస్సేన్, బిఆర్ఎస్ నాయకులు నాగేశ్వరరావు, రామాచారి, శ్రీనివాసరెడ్డి, మంగీలాల్, రవి, కృష్ణ, సాయి, ఉప్పలయ్య, నర్సింహారావు, హర్ష, బుక్కి తదితరులు పార్టీలో చేరారు. అనంతరం మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కాంగ్రెస్‌లో చేరిన వారు మర్యాద పూర్వకంగా కలిశారు. గ్రామానికి సంబంధించిన సమస్యలు, అభివృద్ధి పనుల గురించి వివరించారు. గ్రామానికి సంబంధించి అన్ని సౌకర్యాలు, అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, వివి పాలెం సొసైటీ ఛైర్మన్ రావూరి సైదుబాబు, చంద్ర రాంబాబు, నల్లమల ఆనంద్, ఆత్మ మాజీ ఛైర్మన్ లక్ష్మ ణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్, సోనియాలపై బిజెపిది కక్ష సాధింపు చర్య

### జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ




**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** కేంద్ర ప్రభుత్వం ఈడిని అడ్డుపెట్టుకుని సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఆరోపించారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ లపై వేధింపులకు పాల్పడడాన్ని నిరసిస్తూ ఆలిండియా కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు టిపిసిసి ఆదేశానుసారం జిల్లా కాంగ్రెస్ కమి టీ, నగర కాంగ్రెస్ కమిటీల ఆధ్వర్యంలో నూతి సత్యనారాయణ గౌడ్, నాగండ్ల దీపక్ చౌదరి నేతృత్వంలో గురువారం అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ కేసులతో గత కొన్ని సంవత్సరాలుగా ఈడిని అడ్డుపెట్టుకుని సోనియా, రాహుల్ గాంధీలపై వేధింపులకు పాల్పడుతూ బిజెపి రాక్షసనందాన్ని పొందుతుందన్నారు. ఢిల్లీ హైకోర్టు తీర్పు బిజెపికి చెంపపెట్టువంటిదన్నారు. దేశ ప్రజలు బిజెపి అరాచకాలను గమనిస్తున్నారని త్వరలోనే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులను ఖమ్మం టూటౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించి సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు పులిపాటి వెంకయ్య, వడ్డెబోయిన నర్సింహారావు, దొబ్బల సౌజన్య, మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య పాల్గొన్నారు.

## ఓటు వేయలేదని రైతుపై కక్ష!

### తడిసిన వడ్లుతో రోడ్డెక్కిన రైతులు



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** ఓ రైతుపై అధికార పార్టీ నాయకుడు రైతు పై కక్షగట్టారు. నష్టం కలిగించారు. జూలూరుపాడు మండలంలోని గాంధీనగర్ పంచాయతీ గంగారంతండా గ్రామంలో గురువారం మధ్యాహ్నం 4 గంటల సమయంలో రైతు లేని సమయం చూసి మోటర్ తో నీళ్లు పెట్టి సుమారు 60 బస్తాల వొడ్లు ఓ అధికార పార్టీ నాయకుడు తడిపాడు. గ్రామస్థులు, బాధితులు తెలిపిన వివరాల మేరకు... గంగారం తండా గ్రామానికి చెందిన కొర్రా రాములు రెండు ఎకరానర వరి పొలంలో వరి పంటను సాగు చేశాడు. ప్రస్తుతం వరి పంట చేతి కొచ్చి ఆర బెట్టి పనులకు వెళ్లగా అధికార పార్టీ నాయకుడు ఓటు వెయ్యలేదనే కోపంతో గురువారం సాయంత్రం పొలంలో ఆరబెట్టిన వడ్లపై కరెంట్ మోటర్‌తో సుమారు 60 బస్తాల వోడ్లు తడిపారు. వడ్ల విలువ సుమారు లక్షా ఇరవై వేల రుపాయల రూపాయలు విలువ ఉంటుందని గురువారం సా యంత్రం పొలం వద్దకు వెళ్లి చూడగా నీరు పట్టి వున్న వొడ్లు తీసే ప్రయత్నం చేయగా కాపాడలేకపోవడంతో రైతు కేకలు వేశాడు. చుట్టుపక్కలవారు వచ్చి ఆ నీళ్లు ఆపే ప్రయత్నం చేశారు. అయినా సుమారు 60 బస్తాల వొడ్లు తడిసి పోయాయి. రైతు పోలీసులకు సమాచారం ఇచ్చారు.పోలీసులు ఘటనాస్థలాన్ని చేరుకొని తడిసిన వొడ్లు పరిశీలించి రైతుతో మాట్లాడి దరఖాస్తు ఇవ్వండి విచారణ చేపడతామని తెలిపారు.

## పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై స్పీకర్ నిర్ణయం దారుణం

### ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం
### జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రెండురోజుల పర్యటనలో భాగంగా తొలిరోజు గురువారం జిల్లాలోని పలు ప్రాంతాల్లో సుడిగాలి పర్యటన చేశారు. జనం బాటలో భాగంగా కొత్తగూడెంలోని ప్రధాన రోడ్డుపై జెండాను ఎగురవేసిన అనంతరం స్నేహలత సంధ్యలత అనాధ ఆశ్రమంలో వృద్ధులతో ముచ్చటించారు. ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించి రోగుల బాగోలు అడిగి తెలుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీ ఫిరాయింపు ఎంఎల్‌ఏల విషయంలో స్పీకర్ నిర్ణయం అత్యంత దారుణం అని అన్నారు. ఒక పార్టీలో గెలిచి మరో పార్టీలోకి మారినట్లు స్పష్టమైన ఆధారాలు ఉన్నప్పటికీ ఆ ఆధారాలను సైతం ప్రక్కకు పెట్టిన స్పీకర్ వ్యవహరించిన తీరు ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించేలాఉందన్నారు. అధికారం బలంతో ఇష్టానుసారంగా చేస్తున్నారని, ఇది మంచిపద్ధతి కాదని, చిత్తశుద్ధితో వ్యవహరించాలని హితవు పలికారు. ముగ్గురు మంత్రులు ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని చెప్పారు. సింగరేణి సంస్థను ప్రైవేటు పరం చేసేందుకు ప్రభుత్వం యోచిస్తోందని, ప్రైవేటీ కరణను విరమించుకోవాలని, లేదంటే యువతకు అన్యాయం జరిగే ప్రమాదం ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇస్తామన్న రూ. 2500, రైతుబంధు ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. 18 సం. నిండిన ప్రతీ మహిళకు బతుకమ్మ చీరలు పంపిణీ చేయాలని అధికారంలో ఉన్న ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, లేదంటే సమస్యలను ఎత్తిపెట్టి చూపుతూ ఉద్యమాలు చేసేందుకు వెనుకాడేది లేదన్నారు. నాయకులు మారేపల్లి మాధవి, వీరన్న, జగదీష్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.



# స్థానికం REGIONAL NEWS

వరంగల్, హన్మకొండ, జనగాం, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్

## ఐకెపి అధికారుల అలసత్వంతో రైతులకు శటగోపం

28 రోజులైనా పంట డబ్బులు జమ కానీ వైనం

ప్రజాపక్షం/భీమదేవరపల్లి: భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ చెందిన రైతులకు 28 రోజులైనా ఐకేపీ కి వద్ద జమ చేసిన ఇప్పటివరకు రైతుల ఖాతాలో డబ్బులు జమ కాలేదు ఈ విషయంలో రైతులు ఆందోళన చెందుతున్నారు కేవలం 72 గంటల్లోనే అకౌంట్లో డబ్బులు పడతాయని చెప్పి ప్రభుత్వం పేర్కొన్నప్పటికీ 28 రోజులు గడిచిన అధికారులు మొద్దు నిద్ర వీడడం లేదు ప్రభుత్వం చెబుతున్నది ఒకటి ప్రజాక్షేత్రంలో జరుగుతున్నది మరొకటి దీనిపై ఏపీఎమ్ ను అడుగగా తన దృష్టికి రాలేదని నిర్లక్ష్యపు సమాధానం చెబుతున్నారు. వెంటనే ప్రభుత్వ అధికారులు రైతులను ఆదుకోవాలని భీమదేవరపల్లి మండల రైతులు ఆందోళన చెందుతున్నారు. ఏది ఏమైనప్పటికీ అధికారుల అలసత్వం వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చే అవకాశం ఉంది వెంటనే ప్రభుత్వం వీటిపై చొరవ తీసుకోవాలని రైతులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు.

## విద్యుత్ షాక్‌తో రైతు మృతి



ప్రజాపక్షం/తొర్రూరు : మండలంలోని అమ్మాపురం గ్రామ శివారు జీకె తండా గ్రామానికి చెందిన రైతు గుగులోతు కోట(45) విద్యుత్ షాక్‌తో మృతి చెందిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు కోట తన వ్యవసాయ పొలం వద్ద స్టార్టర్‌లో ఫీజులు ఎగిరిపోవడంతో ఫీజులను సరి చేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. చుట్టు పక్కల రైతులు పోలీసులకు సమాచారం అందించడంతో ఘటనా స్థలానికి చేరుకొని పోస్టు మార్టంకు పంపించారు. మృతుడు కోట భార్యతో పాటు ఇద్దరు కుమారులు ఉన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన రైతు విద్యుత్ షాక్‌తో మృతి చెందడం బాధాకరమని, ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని జీకె తండా సర్పంచ్ బానోతు శ్రీను నాయక్ కోరారు.

## ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించడం అభినందనీయం



ప్రజాపక్షం/భూపాలపల్లి : మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించడం అభినందనీయం అని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కొనియాడారు. ప్రశాంతంగా, విజయవంతంగా ముగియడం పట్ల జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎంపీడీఓలు, డీపీఓతో పాటు ఎన్నికల నిర్వహణలో పాల్గొన్న అన్ని శాఖల అధికారులు, సిబ్బందిని అభినందించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించిన నాటి నుండి ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యే వరకు అధికారులు సమన్వయంతో పనిచేయడం వల్లనే ఎన్నికలు సజావుగా నిర్వహించగలిగామని జిల్లా కలెక్టర్ తెలిపారు. పోలింగ్ రోజు భద్రతా ఏర్పాట్లు, ఓటర్లకు కల్పించిన సౌకర్యాలు, ఎన్నికల నిబంధనల కచ్చితమైన అమలు ఎన్నికల విజయానికి దోహదపడ్డాయని ఆయన పేర్కొన్నారు. గురువారం గ్రామ పంచాయతీ ఎన్నికలు ముగిసిన సందర్భంగా డీపీఓ, ఎంపీడీఓలు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను శాలువతో సన్మానించి, విజయవంతమైన ఎన్నికల నిర్వహణకు అందించిన మార్గదర్శకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ప్రజలు చూపిన సహకారం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఓ శ్రీలత, ఎంపిడిఓలు భాస్కర్, వెంకటేశ్వర్లు, అనిత, జయశ్రీ, రాం ప్రసాద్, తరుణి ప్రసాద్, వెంకటేశ్వర్లు, పవన్, కిరణ్ పాల్గొన్నారు.

### జనగామలో ప్రశాంతమే




ప్రజాపక్షం/జనగామ: జనగామ జిలాల్లో మూడు విడతలుగా జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ అన్నారు. ఎన్నికల్లో బాగస్వాములు అయిన వివిధ శాఖల అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వాహణలో అందరు బాధ్యతాయుతంగా పనిచేశారన్నారు. రాష్ట్ర ఎన్నికల ఆదేశాలకు అనుగుణంగా ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు పకడ్బందిగా నిర్వయించేందుకు అందరు సహకరించారన్నారు. రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, విద్యా శాఖ, మాస్టర్ ట్రైనర్‌లు, పిఓ, ఓపిఓ, మైక్రో అబ్జర్వర్స్, జోనల్, రూట్ అధికారులు, హెల్త్, అంగన్‌వాడీ టీచర్లు, విద్యుత్ శాఖ అధికారులు, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఇలా ఎన్నికల విధుల్లో భాగస్వామ్యం అయిన అన్ని శాఖల అధికారులకు అభినందనలు తెలిపారు. జిల్లా అభివృద్ధిలోనూ అన్ని శాఖలు సమిష్టిగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.

## అధికారుల సమన్వయంతో ముగిసిన ఎన్నికలు: సిపి

ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ : అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించడంతో పంచాయితీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని సీపీ సన్‌ప్రీత్ సింగ్ అన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గ్రామ పంచాయితీ ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో డీసీపీలు అంకిత్ కుమార్, రాజమహేంద్ర నాయక్, కవిత వరంగల్ పోలీస్ కమిషనర్ ని మర్యాద పూర్వకంగా కలుసుకొని మొక్కను అందజేసి... శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ డీసీపీ నుంచి మొదలుకొని హోంగార్డ్ స్థాయి వరకు అందరూ ఎన్నికలు ప్రకటన తేది నాటి నుండి ప్రణాళిక ప్రకారం పనిచేయడంతో పాటు పోలింగ్ సమయంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా బందోబస్త్ నిర్వహించి ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేయడంలో కీలకంగా నిలిచిన పోలీస్ కమిషనర్ అధికారులు, పోలీస్ సిబ్బందిని అభినందనలు తెలియజేసారు.

## తనిఖీల్లో నగదు,మద్యం స్వాధీనం

ప్రజాపక్షం/భూపాలపల్లి: జిల్లా ప్రజలు, వివిధ శాఖల అధికారులు, పోలీసు విభాగం అందరూ సమన్వయంతో పనిచేయడంతోనే ఎన్నికలు ప్రశాంతంగా శాంతియుత వాతావరణంలో విజయవంతంగా ముగిశాయని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ప్రకటించారు. ప్రజల సహకారం, అధికారుల సమన్వయం, పోలీసు విభాగం కర్తవ్యనిష్ఠతో పనిచేయడం ఈ ఎన్నికల విజయానికి ప్రధాన కారణమని తెలిపారు. ఎన్నికల భద్రత కోసం అదనపు ఎస్పీలు, డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు, కానిస్టేబుళ్లు, హోంగార్డులు, భూపాలపల్లి జిల్లా సిబ్బందితోపాటు ఇతర జిల్లాల నుండి వచ్చిన సిబ్బందితో సహా 950 మందికి పైగా పోలీసు సిబ్బంది విడత వారీగా విధులు నిర్వర్తించినట్లు తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన రోజునుంచే జిల్లా వ్యాప్తంగా శాంతి భద్రతల పరిరక్షణకు కఠిన చర్యలు చేపట్టినట్లు వివరించారు.జిల్లా సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన 4 చెక్‌పోస్టుల్లో వాహనాలపై క్షుణ్ణమైన తనిఖీలు నిర్వహించడంతో పాటు గ్రామాలలో రహదారులపై బాంబ్ స్క్వాడ్ టీములతో లతో విస్తృతంగా నిఘా కొనసాగించామని ఎస్పీ తెలిపారు. ఈ తనిఖీల్లో రూ.8,400 నగదు, రూ.14 లక్షల విలువైన మద్యం స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు, వివిధ చట్టవిరుద్ధ చర్యలకు సంబంధించి 107 కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. అదనంగా, గత ఎన్నికల్లో ఘర్షణలకు కారణమైన వ్యక్తులు, రౌడీషీటర్లు, అనుమానాస్పద వ్యక్తులపై ముందస్తు చర్యలుగా 139 కేసుల్లో 377 మందిని బైండోవర్ చేసినట్లు చెప్పారు. ఎన్నికల సమయంలో చలి, పగలు, రాత్రి అన్న తేడా లేకుండా కర్తవ్యదీక్షతో పనిచేసిన పోలీసు సిబ్బందిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

# నియోజకవర్గ అభివృద్ధే ప్రధాన లక్ష్యం

స్థలం లేని నిరుపేదలకు డబుల్‌బెడ్రూమ్ కేటాయింపు
మంత్రి కొండా సురేఖ





ప్రజాపక్షం/ఖిలా వరంగల్: నియోజకవర్గ అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నట్లు రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. గురువారం వరంగల్(తూర్పు) నియోజకవర్గ పరిధిలో గల 38, 39 డివిజన్‌లలో రూ.2కోట్ల 68 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 38వ డివిజన్‌లో సిసి రోడ్డు డ్రైన్లకు శంకుస్థాపనతో పాటు కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించుకోవడం నిర్వహించుకోవడంతో పాటు ఖిలా వరంగల్ ఈద్గాకు కోటి రూపాయలు మంజూరు చేసి మరమ్మత్తులు చేపట్టి ఒక అకారానికి(రూపానికి) తీసుకురావడానికి తాను గతంలో ఎంఎల్ఏగా ఉన్నప్పుడే కోరడం జరిగిందని ఈ ప్రాంతంలో నీరు శాశ్వతంగా నిలిచి ఉండడం వలన మొత్తం ఫ్లోరింగ్ చేపట్టి సౌకర్యవంతంగా ఉండేలా చర్యలు చేపడతామని 37వ డివిజన్ ఎంఎంనగర్‌లో లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిన నేపథ్యంలో నిర్మించుకున్న ఇల్లు ప్రారంభోత్సవానికి కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు ఆ ఇంటిని ప్రారంభించడం జరిగిందని, ఇందిరమ్మ ఇల్లు సాధారణ గృహాల మాదిరిగా చాలా చక్కగా నిర్మించారని ఇల్లు కాస్త విశాలంగా ఉండాలని భావించి ఇంటి యజమానులు కొన్ని డబ్బులు వెచ్చించి నిర్మించుకున్నారని ఇల్లు చక్కగా నిర్మించారని, నిర్మాణం కొనసాగుతున్న ఇళ్లను కూడా సందర్శించడం జరిగిందని ఇళ్ల నిర్మాణం చేసేది ఒక్కసారేనని అట్టి ఇల్లు సౌకర్యవంతంగా ఉండేలా కట్టుకోవడం జరుగుతుందని మంత్రి రేవంత్‌రెడ్డి ప్రజాపాలన పేరిట దరఖాస్తులు స్వీకరించి అర్హులైన వారికి ఇల్లు మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్, డిఆర్ఓ విజయలక్ష్మి, కార్పొరేటర్లు బైరబోయిన ఉమా దామోదర్ యాదవ్, భోగి సువర్ణ సురేష్, బస్వరాజు కుమారస్వామి, కవిత, ఎస్ఈ సత్యనారాయణ, ఏసిపి శుభమ్, పాల్గొన్నారు.

## బిజెపిది రాజకీయ కక్ష సాధింపు చర్య: ఎమ్మెల్యే గండ్ర

ప్రజాపక్షం/భూపాలపల్లి: నేషనల్ హెరాల్డ్ కేసు, కేవలం రాజకీయ కక్ష సాధింపు తప్ప మరొకటి కాదని, సీబీఐ ఈడీ లను ఉపయోగించి కాంగ్రెస్ నాయకులను, ముఖ్యంగా గాంధీ కుటుంబాన్ని వేధించాలని లక్ష్యంగా పెట్టుకున్నారని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. భూపాలపల్లి మంజూరునగర్ లోని బిజెపి కార్యాలయం ముందు డిసిసి అధ్యక్షుడు బట్టు కరుణాకర్ అధ్యర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. అంతకుముందు సింగరేణి ఏరియా ఆసుపత్రి సెంటర్ నుండి బీజేపీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. కొంతసేపు బీజేపీ ఆఫీస్ ముందు బైఠాయించి నినాదాలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడీ ఫిర్యాదును కోర్టు కొట్టేసిందని, కేసులో ఎలాంటి ఆర్థిక లావాదేవీలు, ట్రాన్సాక్షన్లు లేవని కోర్టు స్పష్టం చేసిందని తెలిపారు. నేషనల్ హెరాల్డ్ కేసులో ప్రాపర్టీ ట్రాన్స్‌ఫర్ గానీ, అక్రమ ఆస్తులు గానీ లేవని, కోర్టు ఈడీకి చివాట్లు పెట్టి ఇలాంటి కేసులు పెట్టొద్దని హెచ్చరించిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య, భువన సుందర్, పీసీసీ సభ్యులు చల్లూరి మధు, కాంగ్రెస్ నాయకులు అప్పం కిషన్, అంబాల శ్రీను, సంబమూర్తి, ముంజాల రవీందర్, దాట్ల శ్రీనివాస్, చల్లా రేణుక స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ సర్పంచ్‌లకు మంత్రి సీతక్క శుభాకాంక్షలు

ప్రజాపక్షం/ములుగు: స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపొందిన సర్పంచ్‌లకు, వార్డు సభ్యులకు పంచాయతీరాజ గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమశాఖ మ ంత్రి ధనసరి అనసూయ సీతక్క శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పనిచేసిన నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలలో 73 శాతం కాంగ్రెస్ పార్టీ బలపరించిన అభ్యర్థులు గెలుపొందారని, అలాగే పోటీ చేసి ఓడిపోయిన నాయకులు, కార్యకర్తలు నిరాశకు గురికాకుండా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని, సంక్షేమ పథకాలను ముందుకు తీసుకెళ్ళాలని సూచించారు. రానున్న ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల కోసం సమాయత్తం కావాలని అన్నారు.


## నేషనల్ హెరాల్డ్ కేసుపై కాంగ్రెస్ నిరసన ర్యాలీ

హనుమకొండలో కాంగ్రెస్ నాయకుల అరెస్టు



ప్రజాపక్షం/హనుమకొండ : హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి నాయకత్వంలో గురువారం హనుమకొండ అంబేద్కర్ కూడలి వద్ద నిరసన ర్యాలీ నిర్వహించారు.నేషనల్ హెరాల్డ్ కేసు విషయంలో బీజేపీ రాజకీయ కక్షతో ఏఐసీసీ అగ్ర నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీపై ఈడీ ద్వారా వేధింపులకు పాల్పడుతున్న నేపథ్యంలో, ఆ కేసుల్లో ఢిల్లీ కోర్టు ఈడీ చర్యలను తప్పుబట్టిన అంశాలను ప్రజలకు వివరించేందుకు ఈ ర్యాలీ చేపట్టారు.అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ దమనకాండకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.కోర్టు చేసిన వ్యాఖ్యలు ఈడీ చర్యలపై గంభీరమైన ప్రశ్నలు లేవనెత్తాయని తెలిపారు.ర్యాలీ సందర్భంగా పోలీసులు జోక్యం చేసుకుని కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలను అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఈ.వి. శ్రీనివాస్ రావు, లైబ్రరీ చైర్మన్ అజీజ్, మునిసిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు జక్కుల రవీందర్, విజయ శ్రీ రాజాలీ, మామిండ్ల రాజు, పాల్గొన్నారు.

## ప్రజాభాగస్వామ్యంపై పార్లమెంట్‌లో ప్రశ్నించిన ఎంపి కావ్య



ప్రజాపక్షం/వరంగల్: వరంగల్ నగరంలో అమలవుతున్న స్మార్ట్ సిటీ కార్యక్రమాల స్థితిగతులు, షెడ్యూల్డ్ కాస్ట్ (ఎస్సీ) వర్గాలకు అందుతున్న అఫర్డబుల్ హౌసింగ్ చర్యలు, అలాగే నగర ప్రణాళికలో ప్రజల భాగస్వామ్యం అంశాలపై వరంగల్ లోక్‌సభ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల మంత్రిని పార్లమెంట్‌లో ప్రశ్నించారు.ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ వరంగల్ స్మార్ట్ సిటీ ప్రాజెక్టుల అమలు కేవలం మౌలిక సదుపాయాలకే పరిమితం కాకుండా, సామాజిక న్యాయం, సమాన అభివృద్ధి దిశగా సాగాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఎస్సీ వర్గాలకు అందుబాటు ధరల్లో గృహాల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. అదేవిధంగా, నగరాభివృద్ధి ప్రణాళికల్లో ప్రజల ప్రత్యక్ష భాగస్వామ్యం ఉండాలని, వార్డు స్థాయి సమావేశాలు, ప్రజాభిప్రాయ సేకరణ, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా పౌరుల సూచనలు తీసుకోవడం అవసరమని ఎంపీ పేర్కొన్నారు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అడిగిన ప్రశ్నకు కేంద్ర గృహనిర్మాణం, పట్టణ వ్యవహారాల సహాయ మంత్రి తోఖాన్ సాహు సమాధానమిస్తూ, తెలంగాణ రాష్ట్రం నుంచి గ్రేటర్ వరంగల్, కరీంనగర్ స్మార్ట్ సిటీస్ మిషన్‌కు ఎంపికయ్యాయని తెలిపారు. డిసెంబర్ 1, 2025 నాటికి గ్రేటర్ వరంగల్‌లో మొత్తం రూ. 1,800 కోట్ల వ్యయంతో 119 ప్రాజెక్టులు చేపట్టగా, అందులో రూ. 1,498 కోట్ల విలువైన 103 ప్రాజెక్టులు (87 శాతం) పూర్తయ్యాయని, మిగిలిన రూ. 302 కోట్ల విలువైన 16 ప్రాజెక్టులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని వెల్లడించారు. ఎస్సీ వర్గాల కోసం గృహాల అంశంపై మంత్రి స్పందిస్తూ, భూముల కేటాయింపు, కాలనీల అభివృద్ధి రాష్ట్రాల పరిధిలోని అంశమని, ఆయా రాష్ట్రాలు తమ ప్రజల అవసరాలకు అనుగుణంగా పథకాలు అమలు చేస్తున్నాయని తెలిపారు. ప్రతి స్మార్ట్ సిటీలో స్మార్ట్ సిటీ అడ్వైజరీ ఫోరం ఏర్పాటు చేస్తారని, ఇందులో జిల్లా కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్యే, మేయర్, ఎస్పీవీ సీఈఓ, యువత ప్రతినిధులు, సాంకేతిక నిపుణులు సభ్యులుగా ఉంటారని తెలిపారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న పట్టణాల్లో సామాజిక,ఆర్థిక అసమానతలు తగ్గించడమే తన లక్ష్యమని ఎంపీ పేర్కొన్నారు.

# బిజెపి కార్యాలయం ముట్టడించిన కాంగ్రెస్



ప్రజాపక్షం/వరంగల్ టౌన్ : నేషనల్ హెరాల్డ్ పత్రికలో పెట్టుబడుల వ్యవహారానికి సంబంధించి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను కేంద్ర ప్రభుత్వం అక్రమంగా చేర్చినందుకు నిరసనగా గురువారం వరంగల్ జిల్లా బీజేపీ పార్టీ కార్యాలయాన్ని వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ అయుబ్ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ శ్రేణులు, నాయకులు,ప్రజాప్రతినిధులు ముట్టడించారు. పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఈ ముట్టడిలో పాల్గొని కేంద్ర ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించగా పోలీస్ స్టేషన్ ముందు కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున మోడీ..కేడి..కేంద్ర ప్రభుత్వం వైఖరి నశించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐసీసీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను ఈడి కేసుల ద్వారా బీజేపీ ప్రభుత్వం వేధిస్తోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

**కాంగ్రెస్, బిజెపి కార్యకర్తల ఘర్షణ**

నేషనల్ హెరాల్డ్ పెట్టుబడుల వ్యవహారంలో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీల పేర్లను అక్రమంగా చేర్చుతూ కేంద్ర ప్రభుత్వం రాజకీయ కక్షతో వ్యవహరిస్తోందని ఆరోపిస్తూ బుధవారం వరంగల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ఆందోళన జరిగింది. ఈ నేపథ్యంలో పోలీసులు భారీగా మోహరించి భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ఈ క్రమంలో నర్సంపేట బీజేపీ నాయకుడు, జిల్లా బీజేపీ కార్యదర్శి రాణా ప్రతాప్ రెడ్డి అక్కడికి చేరుకోవడంతో కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. పరిస్థితి ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారి, ఇరు వర్గాల కార్యకర్తలు కర్రలతో పరస్పరం దాడి చేసుకున్నారు. ఘటనతో బీజేపీ జిల్లా కార్యాలయం పరిసర ప్రాంతాల్లో ఉద్రిక్తత నెలకొనగా, పోలీసులు వెంటనే జోక్యం చేసుకుని ఇరువర్గాలను చెదరగొట్టి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

## సకాలంలో రైతులకు ఎరువులు

ఎరువుల బుకింగ్ మొబైల్ యాప్‌ను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

కలెక్టర్ దివాకర టిఎస్



ప్రజాపక్షం/ములుగు: రైతులకు సకాలంలో ఎరువులు అందుటకు ఎరువుల బుకింగ్ మొబైల్ యాప్‌ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు ఎరువుల బుకింగ్ యాప్ రైతులకు అందుబాటులోకి రావడం జరిగిందని ఈ యాప్ ద్వారా పట్టా, ఆర్ఓఎఫ్ఆర్ పట్టా ఉన్న రైతులు, కౌలు రైతులు, పట్టా లేని రైతులు కూడా ఈ అప్లికేషన్స్ ద్వారా ఎరువులను బుకింగ్ చేసుకోవచ్చని తెలిపారు. బుకింగ్ చేసుకునే సమయంలో రైతులు తమ పట్టా పాస్ బుక్ నెంబర్, ఆర్ఓఎఫ్ఆర్ పట్టా నెంబర్, పట్టా లేని రైతులు సాగు చేస్తున్న భూమి వివరాలు వారి ఆధార్‌కార్డు ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని అన్నారు. యాప్ ద్వారా బుకింగ్ చేసుకున్న రైతులు ఆర్డర్ కన్ఫర్మేషన్ అవ్వగానే సమీప ఫెర్టిలైజర్ దుకాణం ఆలోకేషన్ అవుతుందని రైతులు వెంటనే మరుసటి రోజు సంబంధిత ఫర్టిలైజర్ దుకాణంలో యూరియా ఎరువులు తీసుకోవచ్చని తెలిపారు. సాగు చేసే ఎకరాల ఆధారంగా పలు విడుదలలో యూరియా బస్తాలను రైతులు తీసుకోవాలని, ఎకరం విస్తీర్ణం సాగు చేసే రైతు ఒకే వాయిదాలో, ఒక ఎకరం నుండి ఐదు ఎకరాల విస్తీర్ణం సాగు చేసే రైతులు రెండు వాయిదాలలో, ఐదు నుండి 20 ఎకరాల విస్తీర్ణం సాగు చేసే రైతులు నాలుగు వాయిదాలలో ఎరువు బస్తాలను తీసుకోవచ్చని, ఒక విడత ఎరువులు తీసుకున్న తర్వాత, తదుపరి స్లాట్ బుకింగ్ చేసుకోవడానికి ఖచ్చితంగా 15 రోజుల వ్యవధి ఉండాలన్నారు. ఈ మొబైల్ అప్లికేషన్‌పై స్థానికంగా ఉండే మండల అగ్రికల్చర్ ఆఫీసర్స్, ఏఈవోలకు అందరికి శిక్షణ ఇవ్వడం జరిగిందని సహకార సంఘాలకు, డిఎస్‌డిఎస్ సభ్యులు అండ్ ఆల్ ఫర్టిలైజర్ షాప్ కీపర్స్‌కు కూడా అవగాహన కల్పించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఇతర సమాచారం కోసం రైతులు సమీప మండల అగ్రికల్చర్ ఆఫీసర్స్ కార్యాలయాల్లో సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు.

## మహబూబాబాద్‌లోనే రైల్వే మెగా మెయింటెనెన్స్ డిపో: ఎమ్మెల్యే



ప్రజాపక్షం/మహబూబాబాద్: రైల్వే మెగా మెయింటెనెన్స్ డిపో ఏర్పాటుకై అఖిలపక్ష ప్రజాసంఘాలు గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్‌తో సమావేశంజరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ మాట్లాడుతూ గత జూన్ నెల నుండి ఈ రైల్వే మెగా మెయింటెనెన్స్ ప్రాజెక్ట్ ఏర్పాటు కోసం వివిధ రకాల ప్రయత్నాలను చేయటం జరిగిందని ఒక వైపున రాష్ట్ర ప్రభుత్వం మరోవైపున రైల్వే సంబంధిత ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు చర్చించి మాట్లాడి వారి సూచనలు సలహాలు తీసుకున్నట్లు ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ క్రమంలో ముఖ్యంగా గౌరవ ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి గారి సహకారంతో ప్రత్యేక శ్రద్ధతో ఈ ప్రక్రియను ముందుకు కొనసాగించడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో ప్రత్యేక పరిస్థితుల్లో రహస్యంగా భూ సర్వేలు నిర్వహించి సంబంధిత అనంతరం శివారులోని సుమారు409 ఎకరాలలో ఏర్పాటుకు కోసం సర్వే చేపించడం జరిగిందని ఇట్టి సర్వే వివరాలను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ద్వారా సౌత్ సెంట్రల్ రైల్వేజనరల్ మేనేజర్ కు రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ సెక్రటరీ ద్వారా పంపించడం జరిగిందని తెలిపారు. ఇది ఎక్కడికీ తరలిపోదని అలా జరిగే ప్రయత్నాలు అన్నీ కూడా అడ్డుకుంటామని అందుకోసం అవసరమైన సందర్భాల్లో రాజకీయ పార్టీలు కూడా మహబూబాబాద్ ప్రాంత అభివృద్ధికి ఈ డిపో ఏర్పాటుకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి, సిపిఎం జిల్లా కార్యదర్శిసాధుల శ్రీనివాస్, కోఆర్డినేటర్ మైస శ్రీనివాస్,వెంకన్న, అంజయ్య, పీరయ్య, పిల్లి సుధాకర్ ,కొండ్ర ఎల్లయ్య, బీమా నాయక్, రమేష్ నాయక్, రవి,శివరాజ్, ప్రేమ్చంద్ వ్యాస్, వెంకన్న, మైనార్టీ నేత ఇక్బాల్, సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మోదీ-షా రాజకీయాలకు కోర్టు తీర్పు గట్టి ఎదురుదెబ్బ

ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

ప్రజాపక్షం/సంగెం వరంగల్ నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడీ ఫిర్యాదును కోర్టు కొట్టేయడంపై కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అయుబ్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా బీజేపీ కార్యాలయం ముందు భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసనలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు తో కలిసి పాల్గొన్నారు.

**బిజెపి కుట్రలు వీడిపోయాయి**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ, నేషనల్ హెరాల్డ్ కేసులో కోర్టు ఇచ్చిన తీర్పు ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా అనుసరిస్తున్న కక్షసాధింపు రాజకీయాలకు గట్టి ఎదురు దెబ్బ అని అభివర్ణించారు. సత్యం గెలిచిందని, న్యాయస్థానం నిర్ణయంతో బీజేపీ రాజకీయ లబ్ధి కోసం చేస్తున్న కుట్రలు బట్టబయలయ్యాయని ధ్వజమెత్తారు.



**ప్రజాస్వామ్యంపై కన్నా ఇడి, సిబిఐలపైనే బిజెపికి నమ్మకం:** కేంద్రంలో అధికారంలోకి వచ్చినప్పటి నుండి బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను విస్మరించి, ప్రతిపక్ష నాయకులను లక్ష్యంగా చేసుకోవడానికి ఈడీ, సీబీఐ వంటి వ్యవస్థలను పావులుగా వాడుకుంటోందని రేవూరి విమర్శించారు.

## పురుష ఫస్ట్‌లుక్ పోస్టర్ విడుదల




కళ్యాణ్ ప్రొడక్షన్స్ బ్యానర్ మీద బత్తుల సరస్వతి సమర్పణలో బత్తుల కోటేశ్వరరావు 'పురుష' సినిమాను నిర్మిస్తున్నారు. ఈ చిత్రంతో పవన్ కళ్యాణ్ బత్తుల హీరోగా పరిచయం కాబోతున్నారు. ఈ సినిమాకు వీరు వుల వల దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా హీరోయిన్ వైష్ణవి కొక్కుర పాత్రకు సంబంధించిన ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను గమనిస్తే ఆమె పాత్ర ఎలా ఉండబోతోందో అర్థం అవుతోంది. భార్యాభర్తల మధ్య గొడవ, ఒకే ఒరలో రెండు కత్తులు ఉండలేవు అనేట్టు సింబాలిక్‌గా చూపించినట్టు అనిపిస్తోంది. ఇక పోస్టర్లో 'కంటి చూపుతో కాదు కన్నీళ్లతో చంపేస్తా' అనే డైలాగ్ చూస్తుంటే ఈ పాత్ర ఎలా ఉంటుందో అందరికీ అర్థమై ఉంటుంది. మొత్తానికి ఒకరినొకరు అలా సీరియస్‌గా చూసుకుం టూ ఉండటాన్ని గమనిస్తే ఈ చిత్రంలో భార్యాభర్తల పోరు ఏ రేంజ్‌లో చూపిస్తారో అర్థం చేసుకోవచ్చు. ఈ చిత్రంలో వైష్ణవి కొక్కుర, విషిక, హాసిని సుధీర్ కథానాయికలుగా నటిస్తున్నారు. వెన్నెల కిషోర్, వి.టి.వి.గణేష్, అనంత శ్రీరా మ్, పమ్మి సాయి, మిర్చి కిరణ్ వంటి కమెడియన్స్ అందరినీ కడుపుబ్బా నవ్విస్తారని నిర్మాత బత్తుల కోటేశ్వర్ రావు తెలిపారు. ప్రస్తుతం ఈ సినిమాకి సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన రిలీజ్ డేట్ను ప్రకటించనున్నారు. ఈ సినిమాకి సినిమాటోగ్రఫర్గా సతీష్ ముత్యాల, సంగీత దర్శకుడుగా శ్రవణ్ భరద్వాజ్, ఎడిటర్గా కోటి, ఆర్ట్ డైరెక్టర్ గా రవిబాబు దొండపాటి పని చేస్తున్నారు.



## మీ అభిమానం ఉన్నంత వరకు నన్ను ఎవరూ ఏమీ చేయలేరు

మంచు మనోజ్ నటిస్తున్న కొత్త సినిమా 'డేవిడ్ రెడ్డి'. ఈ సినిమాను వెల్వెట్ సోల్ మోషన్ పిక్చర్స్, ట్రూ రాడిక్స్ బ్యానర్స్‌పై వెంకట్ రెడ్డి, భరత్ మోటుకూరి నిర్మిస్తున్నారు. డైరెక్టర్ హనుమ రెడ్డి యక్కంటి రూపొందిస్తున్నారు. బ్రిటీష్ కాలం నాటి బ్యాక్ డ్రాప్‌తో ఇంటెన్స్ యాక్షన్ డ్రామా కథతో భారీ పాన్ ఇండియా చిత్రంగా 'డేవిడ్ రెడ్డి' సినిమా తెరకెక్కుతుంది. ఈ చిత్రంలో మరియా ర్యబోష్యప్క హీరోయిన్‌గా నటిస్తోంది. తెలుగు, హిందీ, తమిళ, మలయాళ, కన్నడలో ఈ సినిమా రూపొందుతోంది. 'దేవి డ్ రెడ్డి' సినిమా గ్లింప్స్ లాంఛ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాకింగ్ స్టార్ మంచు మనోజ్ మాట్లాడుతూ మీ అభిమానం ఉన్నంత వరకు నన్ను ఎవరూ ఏమీ చేయలేరు. మీరు నాకు ఇన్నేళ్లుగా ఇస్తున్న ప్రేమ, అభిమానానికి పాదాభివందనాలు. హీరోగా సినిమాలు చేయని నన్ను నిత్యం ప్రోత్సహిస్తుంటారు మీరంతా. నేను ఎలాంటి సినిమాతో మళ్లీ హీరోగా రావాలని అనుకుంటున్న టైమ్‌లో నా మిత్రుడు రామ్ ప్యాన్ చేసే మంచి కథ ఉంది వినమని అన్నాడు. అదే డేవిడ్ రెడ్డి మూవీ. కథ విన్న వెంటనే నాకు బాగా నచ్చింది. నన్ను ఎలాంటి మూవీలో చూపిస్తే బాగుంటుందో, మీరు నన్ను ఎలాంటి మూవీలో చూడాలని అనుకుంటున్నారో అలాంటి స్టోరీని దర్శకుడు హనుమ రెడ్డి చేశారు. 1897 నుంచి 1922 మధ్య కాలంలో జరిగే పీరియాడిక్ యాక్షన్ మూవీ ఇది అని అన్నారు. స్టంట్ కొరియోగ్రాఫర్ సుప్రీమ్ సుందర్ మాట్లాడుతూ మనోజ్ సినిమాల్లో యాక్షన్స్ స్పెషల్ ఫ్యాన్స్ ఉంటారు. 'డేవిడ్ రెడ్డి' మంచు మనోజ్‌కు గొప్ప యాక్షన్ మూవీగా పేరు తెస్తుంది అన్నారు. ప్రొడ్యూసర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ మనోజ్‌ని మీరు ఎప్పుడూ చూడని విధంగా ఈ సినిమాలో చూస్తారు. ఇప్పుడు గ్లింప్స్‌లో చూపించింది ఒక పర్సెంట్ కూడా కాదు. సినిమా అంత బాగుంటుంది. మా కొత్త టీమ్‌ను నమ్మి సినిమా చేసే అవకాశం ఇచ్చిన మనోజ్‌కి థ్యాంక్స్. డైరెక్టర్ హనుమ నా ఫ్రెండ్. ఒక కసితో ఈ సినిమాను రూపొందించాడు అన్నారు. ప్రొడ్యూసర్ భరత్ మోటుకూరి మాట్లాడుతూ 'డేవిడ్ రెడ్డి' సినిమాను కేవలం మనోజ్ మాత్రమే చేయగలరు. అనేక ఇబ్బందులు పెట్టిన తర్వాత ఒకరి నుంచి పుట్టుకొచ్చే ఆవేశమే ఈ సినిమా. ఆ ఆవేశమే బ్రిటీష్ వారి మీద తిరగబడేలా చేసింది అన్నారు. ఈ కార్యక్రమంలో సంగీత దర్శకుడు రవి బస్రూర్, దర్శకుడు హనుమరెడ్డి యక్కంటి పాల్గొన్నారు.




## రాజా సాబ్ నుంచి 'సహన సహన' పాట రిలీజ్

రెబల్ స్టార్ ప్రభాస్, టాలెంటెడ్ డైరెక్టర్ మారుతి, ప్రెస్టీజియస్ ప్రొడక్షన్ హౌస్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ కాంబినేషన్‌లో రూపొందుతున్న క్రేజీ మూవీ రాజా సాబ్. హారర్ కామెడీ జానర్‌లో ఎవర్ గ్రీన్ మూవీగా నిలిచిపోయేలా రాజా సాబ్‌ను తెరకెక్కిస్తున్నారు దర్శకుడు మారుతి. ఈ సినిమాను భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్‌తో అన్ కాంప్రమైజ్డ్‌గా నిర్మిస్తున్నారు. నిర్మాత లు టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ ఈ చిత్రంలో హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. సంక్రాంతి సందడిని రెట్టింపు చేసేందుకు జనవరి 9న రాజా సాబ్ సినిమా వరల్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. రాజా సాబ్ సినిమా నుంచి సెకండ్ సింగిల్ 'సహన సహన..' రిలీజ్ చేశారు. హైదరాబాద్‌లోని ఓ మాల్‌లో ఈ సాంగ్ లాంఛ్ ఈవెంట్ రెబల్ ఫ్యాన్స్, ప్రేక్షకుల సందడి మధ్య గ్రాండ్‌గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మ్యూజిక్ డైరెక్టర్ తమన్ మాట్లాడుతూ రాజా సాబ్ మూవీలో సాంగ్స్ సూపర్బ్‌గా వచ్చాయి. ఇప్పటికే రిలీజ్ చేసిన సాంగ్‌కు హ్యూజ్ రెస్పాన్స్ ఇచ్చారు. ఇప్పుడు బ్యూటిఫుల్ మెలొడీ సాంగ్ సహన సహన మీ ముందుకు తీసుకొస్తున్నాం. ఇంకా రెం డు సాంగ్స్ కూడా అదిరిపోతాయి. ముగ్గురు హీరోయిన్స్ కాంబినేషన్‌లో ప్రభాస్ చేసిన సాంగ్, ఆ పాటలో ఆయన చేసిన డ్యాన్సులు అదిరిపోతాయి. జనవరి 8న రాజా సాబ్ ప్రీమియర్స్‌లో మనమంతా కలుద్దాం. మా మూవీకి మీ సపోర్ట్ ఇలాగే అందిస్తూ ఉండండి. అన్నారు. హీరోయిన్ నిధి అగర్వాల్ మాట్లాడుతూ ఇండియాస్ బిగ్గెస్ట్ స్టార్ ప్రభాస్ అభిమానులైన మీ అందరికీ ఈ సినిమా పండుగా లాంటిదని అన్నారు.

## అడివిశేష తాజా చిత్రం 'డెకాయిట్'




అడివి శేష్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'డెకాయిట్'. షానియల్ డియో దర్శకుడిగా పరిచయం కాబోతున్నారు. మృణాల్ ఠాకూర్ హీరోయిన్. బాలీవుడ్ ఫిల్మ్ మేకర్ అనురాగ్ కశ్యప్ కీలక పాత్ర పోషించారు. గురువారం ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. ప్రేమ, దోపిడీ ఈ రెండు ప్రధాన అంశాల చుట్టూ కథనంతో సాగే సినిమా ఇది. టీజర్‌లో సినిమాటోగ్రాఫర్ దనుష్ భాస్కర్ విజువల్స్ అద్భుతంగా వున్నాయి. యాక్షన్ సన్నివేశాలు చాలా గ్రాండ్‌గా ప్రజెంట్ చేశారు. జ్ఞానీ ఇంటెన్స్ స్కోర్ టీజర్‌లో ఉత్సాహాన్ని నింపుతుంది. బిజిఎంలో ఐకానిక్ సాంగ్ 'కన్నె పిట్టరో కన్ను కొట్టరో' పాటను రీమిక్స్ చేసి పెట్టారు. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో ఈ చిత్రాన్ని సుప్రియా యార్లగడ్డ నిర్మించగా, సునీల్ నారంగ్ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రం మార్చి 19, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. టీజర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో అడివి శేష్ మాట్లాడుతూ ఇది చాలా బిగ్ ఫిలిం. రెండు భాషల్లో తీశాం .ఇది ప్రాపర్ తెలుగు, హిందీ సినిమా. ఒక తెలుగోడు ఒక హిందీవోడు కలిసి చేసిన సినిమా. నేను షానియల్ కలిసి రాశాము. తను నా బెస్ట్ ఫ్రెండ్. మేమిద్దరం యుఎస్‌లో పెరిగాం. తను మన కల్చర్ అర్థం చేసుకొని నేను తన కల్చర్ అర్థం చేసుకుని ఒక హైబ్రిడ్ సినిమా చేశాం. తను టెక్నికల్ ఒక అమెరికన్ స్టైల్ లో తీశాడు. అనురాగ్ లాంటి వరల్డ్ క్లాసు ఫిలిం మేకర్‌తో ప నిచేయడం చాలా మంచి ఎక్స్‌పీరియన్స్. ఆయన మాకు ఎం తో మంచి గైడెన్స్ ఇచ్చారు. నిజంగా అది మా అదృష్టం. మృణాల్ అద్భుతంగా పెర్ఫార్మ్ చేసింది. ఇదంతా జరగడానికి మోస్ట్ ఇంపార్టెంట్ రీజన్ సుప్రియ. ఈ సినిమా ఇంటర్నేషనల్ స్టాండరడ్స్‌లో వచ్చిందంటే కారణం సుప్రియ అని చెప్పారు. ఈ కార్యక్రమంలో అనురాగ్ కశ్యప్, హీరోయిన్ మృణాల్ ఠాకూర్, డైరెక్టర్ షానియల్ డియో , ఎడిటర్ పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు

## మోహన్‌లాల్‌తో నటించడం జీవితంలో మరచిపోలేను



స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో నిర్మించిన చిత్రం 'ఛాంపియన్'. ఈ చిత్రం డిసెంబర్ 25న విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ అనస్వర రాజన్ మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. వైజయంతి మూవీస్, స్వప్న సినిమాస్ లాంటి గొప్ప సంస్థ చేస్తున్న సినిమాతో తెలుగుకి రావడం అదృష్టంగా భావిస్తున్నాను. నాకు తెలుగు స్పష్టంగా రాదు. అయినప్పటికీ నన్ను ఎంతో సపోర్ట్ చేశారు. నా పట్ల ఎంతో కేర్ తీసుకున్నారు. వారి నిర్మాణంలో నా తొలి తెలుగు సినిమా రావడం ఎంతో ఆనందంగా వుంది. నిజానికి తెలుగు భాష మీద నాకు పెద్ద అవగాహన లేదు. అయితే ఛాంపియన్ డైరెక్టర్ ప్రదీప్ అలాగే యూనిట్‌లో అందరూ కూడా నాకు భాష విషయంలో ఎంతగానో సపోర్ట్ చేశారు. వాళ్ల సపోర్ట్ తోనే నేను తెలుగు లో డైలాగ్స్ అంత చక్కగా పలకగలిగాను. ఇక్కడ ఫిలిం మేకర్స్, ప్రొడ్యూసర్స్ చాలా సపోర్ట్‌గా ఉంటారు. ఒక్కసారి ఇక్కడ పనిచేస్తే మళ్లీమళ్లీ తెలుగు సినిమాలే చేయాలనిపిస్తుంది. ఈ సినిమాలోని గిరగిరా సాంగ్‌కి వచ్చిన రెస్పాన్స్ చాలా ఆనందాన్ని ఇచ్చింది. రోషన్ అద్భుతమైన డాన్సర్. తన నుంచి కొన్ని డాన్సింగ్ మెలకువలు కూడా నేర్చుకున్నాను.ఈ కథ విన్నప్పుడు నాకు చాలా ఎమోషనల్‌గా అనిపించింది. ఇలాంటి కథ ప్రేక్షకుల మనసులో ఎప్పటికీ నిలిచిపోతుంది. ఒక మంచి సినిమాకి ఉండాల్సిన అన్ని ఎలిమెంట్స్ ఈ సినిమాలో ఉన్నాయి. ఇందులో చంద్రకళ పాత్ర ప్రేక్షకుల మనసులో నిలిచిపోతుంది.నేను మోహన్‌లాల్ కి పెద్ద ఫ్యాన్. ఆయనతో కలిసి నటించే అవకాశం రావడం నిజంగా చాలా గొప్ప అదృష్టం. ఆయనతో నటించడం అనేది ఒక లైఫ్ టైం మెమరీ.అలాగే రేఖా చిత్రం సినిమా చేయడం కూడా వెరీ మెమొరబుల్. ఎప్పటికీ గుర్తుండిపోయే క్యారెక్టర్ అది. ఆ సినిమా సమయంలో మమ్ముటీతో ఆటోగ్రాఫ్ తీసుకోవడం కూడా ఫ్యాన్ గర్ల్ మూమెంట్. నిజానికి నాకు వింటేజ్ పీరియడ్ సినిమాలు చేయడం అంటే చాలా ఇష్టం. చంద్రకళ క్యారెక్టర్ కోసం రెడీ అవ్వడం నాకు ఎంతగానో నచ్చింది.హైదరాబాద్ ఫుడ్ చాలా నచ్చింది. ఇట్లు మీ అర్జున చేస్తున్నాను. నిజానికి ఛాంపియన్ కంటే ముందే సైన్ చేసిన సినిమా అది. కాకపోతే ఛాంపియన్ ముందుగా రిలీజ్ అవుతుంది.

## దిల్ రాజు 59 సినిమా ప్రోమో రిలీజ్



స్టార్ హీరో విజయ్ దేవరకొండ ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ లో నటిస్తున్న క్రేజీ మూవీ 59. సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్స్ దిల్ రాజు, శిరీష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రవి కిరణ్ కోలా ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. రూరల్ యాక్షన్ డ్రామా నేపథ్యంతో తెరకెక్కుతున్న ఈ సినిమా టైటిల్ గ్లింప్స్ ఈ నెల 22న సాయంత్రం 7.29 నిమిషాలకు రిలీజ్ చేయబోతున్నారు. 'ఒక మనిషి గురించి ఎప్పటినుంచో ఈ కథ చెప్పాలనుకుంటున్నా, నా జ్ఞాపకాల్లో అతను ఉన్నాడు, చిన్నప్పటి నుంచి అతన్ని చూస్తూ పెరిగా, అతన్ని ఎంత ప్రేమించానో అంతే ద్వేషించాను. అతనిది అందరికీ చెప్పాల్సిన కథ. మీకు కూడా అతన్ని పరిచయం చేస్తాను..' అంటూ రిలీజ్ చేసిన డైరెక్టర్స్ నోట్ ప్రోమో ఆకట్టుకుంటోంది. రక్తం కారుతున్న హీరో విజయ్ దేవరకొండ హ్యాండ్ చూపిస్తూ ఈ ప్రోమోను ముగించడం ఆసక్తి కలిగిస్తోంది.

## అంబేద్కర్ విగ్రహం వద్ద లైవ్ బ్యాండ్ ప్రదర్శన



**ప్రజాపక్షం/హైదరాబాద్:** దేశవ్యాప్తంగా ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఆల్ ఇండియా పోలీస్ బ్యాండ్ పోటీలో భాగంగా దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్‌పిఎఫ్) ఆధ్వర్యంలో మౌలా–అలీ, హైదరాబాద్‌లోని ఆర్‌పిఎఫ్ ట్రైనింగ్ సెంటర్‌లో ఈ నెల 16 నుంచి 20 వరకు ఈ పోటీలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో గురువారం హైదరాబాద్ నగరంలోని ప్రసాద్ ఐమ్యాక్స్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అస్సాం రైఫిల్స్, మహారాష్ట్ర పోలీస్ బ్యాండ్ బృందాలు ప్రత్యేకంగా లైవ్ బ్యాండ డిస్‌ప్లే నిర్వహించాయి. తమ సంప్రదాయాలు, సంగీత నైపుణ్యాలను ప్రతిబింబించేలా ఈ బృందాలు ప్రదర్శించిన దేశభక్తి గీతాలు, సంప్రదాయ సంగీత కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమానికి కర్ణాటకకు చెందిన పద్మావతి విద్యార్థక్ సంస్థకు చెందిన సుమారు 200 మంది పాఠశాల విద్యార్థులు, తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలోని సెయింట్ స్టీఫెన్స్ హైస్కూల్ విద్యార్థులు హాజరై, బ్యాండ్ సంగీతాన్ని ఆస్వాదించారు. మొత్తం మీద 400 నుంచి 500 మందివరకు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని ఉత్సాహంగా వీక్షించారు. ఈ సందర్భంగా పలు ఉన్నతాధికారులు కార్యక్రమానికి హాజరై బ్యాండ ప్రదర్శనను తిలకించారు. వారిలో మిస్ ఆరోమా సింగ్ ఠాకూర్, ఐజీ కమ్ ప్రిన్సిపల్ చీఫ్ సెక్యూరిటీ కమిషనర్, అదనపు పోలీస్ కమిషనర్ స్థాయి డిఐజితో పాటు ఇతర అధికారులు పాల్గొన్నా రు. ఈ లైవ్ బ్యాండ్ ప్రదర్శన నగరవాసులకు వినోదాన్ని అందించడమే కా కుండా, దేశభక్తి భావాలను మరింత బలపరిచిందని పలువురు అభిప్రాయపడ్డారు.

## '100 వీకెండ్ వండర్స్ ఆఫ్ తెలంగాణ'తో రాష్ట్రంలోని పర్యాటక రహస్యాలు వెలుగులోకి

### టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండి వల్లూరి క్రాంతి



**ప్రజాపక్షం/హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలోని తెలియని పర్యాటక ప్రాంతాలను దేశం మొత్తానికి పరిచయం చేయడమే లక్ష్యంగా '100 వీకెండ వండర్స్ ఆఫ్ తెలంగాణ' అనే ప్రత్యేక కాంటెస్ట్‌ను రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందని తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టిటిడిసి) ఎండి వల్లూరి క్రాంతి తెలిపారు. హైదరాబాద్ ప్లాజా హోటల్‌లో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ కాంటెస్ట్‌కు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేసిన సందర్భంగా ఆమె మాట్లాడారు. తెలంగాణలో అద్భుతమైన ప్రకృతి సౌందర్యం, చారిత్రక కట్టడాలు, అడవి ప్రాంతాలు, జలపాతాలు, గిరిజన సంస్కృతి, గ్రామీణ పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని, అయితే వాటిలో చాలా ఇప్పటికీ విస్తృతంగా ప్రచారం పొందలేదని అన్నారు. ఈ లోటును భర్తీ చేయడానికే '100 వీకెండ్ వండర్స్ ఆఫ్ తెలంగాణ' కాంటెస్ట్‌ను రూపకల్పన చేసినట్లు వెల్లడించారు. ఈ పోటీలో రాష్ట్ర ప్రజలు, ఫోటోగ్రాఫర్లు, ట్రావెల్ బ్లాగర్లు, యువత తమ వీకెండ్ ప్రయాణాల్లో చూసిన ప్రత్యేక ప్రాంతాల ఫోటోలు, వీడియోలు, కథనాలను పంపవచ్చని తెలిపారు. ఎంపికైన 100 ప్రాంతాలను రాష్ట్ర టూరిజం అధికారిక ప్రచారంలో భాగం చేస్తామని చెప్పారు. పాల్గొనేవారికి స్పష్టమైన మార్గదర్శకాలు, టైమ్‌లైన్లు, ఆకర్షణీయమైన బహుమతులు ఉంటాయని, విజేతలకు నగదు బహుమతులతో పాటు రాష్ట్ర టూరిజం ప్రచార వేదికలపై గుర్తింపు కల్పిస్తామని వల్లూరి క్రాంతి తెలిపారు. మీడియా ఈ కార్యక్రమానికి విస్తృత ప్రచారం కల్పించాలని, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తెలంగాణ అందాలను ప్రపంచానికి చా టాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్‌రంజన్‌తో పాటు అధికారులు పాల్గొన్నారు.

## బిసిసిఐ, బాంబే కోర్టు ఆదేశాలు హెచ్‌సిఏ బేఖాతరు

### టి-20 టోర్నమెంట్లు నిర్వహించే హక్కు లేదు : టిసిఎ

**ప్రజాపక్షం/హైదరాబాద్:** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఎ) ప్రతిపాదించిన జి. వెంకట స్వామి మెమోరియల్ అంతర్‌జిల్లా టి20 లీగ్‌పై తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ (టిసిఎ) తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. బిసిసిఐ ఆదేశాలకు ఇది విరుద్ధమని, నిబంధనలకు వ్యతిరేకంగా ఈ లీగ్‌ను నిర్వహిస్తున్నారని టిసిఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరం గురువారెడ్డి ఆరోపించారు. ఈ మేరకు గురువారెడ్డి , బిసిసిఐ కార్యదర్శి దేవజిత్ సైకియా, హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఏక సభ్య కమిటి న్యాయమూర్తి నవీన్‌రావు, బిసిసిఐ ఒంబుడ్స్‌మన్ న్యాయమూర్తి అరుణ్‌మిశ్రలకు గురువారం ఫిర్యాదు చేశారు. బిసిసిఐ నియమావళిలోని 38 నిబంధనలను హెచ్‌సిఎ ఉల్లంఘించిందని అందులో పేర్కొన్నారు.హెచ్‌సిఎ ఇదే పేరుతో టోర్నమెంట్‌ను 2018లో నిర్వహించేందుకు ప్రయత్నించగా బిసిసిఐ అడ్డుకుందని తన ఫిర్యాదులో ఆయన గుర్తు చేశారు.జూలై 11, 20 21 నాడు బిసిసిఐ జారీ చేసిన ఆదేశాలు, 21 మార్చి , 2025 బాంబే హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను హెచ్‌సిఎ ఉల్లంఘించిందని టిసిఎ ఇచ్చిన ఫిర్యాదులో గురువారెడ్డి పేర్కొన్నారు. ఐపిఎల్ గవర్నింగ్ కౌన్సిల్ ఆమోదం లేకుండా, బిసిసిఐ అనుమతిలేకుండా హెచ్‌సిఎ ఈ పోటీలు నిర్వహించడం తగదన్ని ఫిర్యాదులో పేర్కొన్నారు.

## సేవకుడిగా ఉండండి

(మూడవ పేజీ తరువాయి)

ముందుకు సాగండి అని శిక్షణ పూర్తి చేసిన సివిల్ సర్వీస్ అధికారులకు ఆయన దిశానిర్దేశనం చేశారు. గురువారం మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో ఆల్ ఇండియా సర్వీసెస్, సెంట్రల్ సర్వీసెస్ అధికారులు 10 వారాల శిక్షణ కోర్సును విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎంసిఆర్‌హెచ్ ఆర్‌డి వైఎస్ చైర్ పర్సన్ శాంతకుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ, ప్రతిరోజు కార్యాలయాన్ని వదిలి వెళ్లే ముందు ఆరోజు మీ పని ద్వారా ఎవరి జీవితంలోనైన ఒక మంచి మార్పు, గౌరవాన్ని తీసుకువచ్చిందా ప్రశ్నించుకోండి? అవును అని సమాధానం వస్తే ఆరోజు మీరు ఎంత కఠినపరిస్థితుల్లో విధి నిర్వహణ చేసినా మీరు విజయం సాధించినట్టేనని డిప్యూటీ సిఎం ఉద్బోదించారు. ఎప్పటికప్పుడు మార్పులకు అనుగుణంగా రూపాంతరం చెందాలని అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. ఈ మారుతున్న ప్రపంచంలో మూడు అంశాలు మాత్రం ఎప్పటికీ మారకూడదని అవి చరిత్ర , నమ్మకత్వం, కరుణ , ఇవి మృదువైన విలువలు కావాని ఒక అధికారి సంపాదించగలిగే అత్యంత కఠినమైన ఆస్తులు అని అన్నారు. ఉద్యోగం ప్రారంభ దశలో అధికారం అంటే ప్రాముఖ్యత అని పొరపాటు పడటం సులభం,దయచేసి ఇది గుర్తుంచుకోండన్నారు. ఈ సందర్భంగా వారందరికీ ఉప ముఖ్యమంత్రి అభినందనలు తెలిపారు.

### పాలనలో ప్రజల భాగస్వామ్యం పెరిగినప్పుడే 'గుడ్‌గవర్నెన్స్' : మంత్రి శ్రీధర్ బాబు

పాలనలో ప్రజల భాగస్వామ్యం పెరిగినప్పుడే 'గుడ్‌గవర్నెన్స్' అవుతుందని ఆ దిశగా కృషి చేయాలని అని యువ సివిల్ సర్వెంట్లకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సూచించారు.ఈ దేశం మీ నుంచి కేవలం పర్ఫెక్షన్ మాత్రమే ఆశించడం లేదు... అంతకంటే ఎక్కువగా మీరు చేసే పనిలో సిన్సియారిటీని కూడా కోరుకుంటోందన్నారు. గవర్నెన్స్ అంటే కేవలం ఫైళ్లు, నిబంధనలు కాదని, అది ప్రజలతో మమేకమయ్యే ఒక మానవీయ బంధమని అన్నారు. అధికారం, హోదా, ప్రోటోకాల్స్ అన్నీ తాత్కాలికమని.. ప్రజల జీవితాల్లో మీరు తీసుకొచ్చే సానుకూల మార్పు మాత్రమే శాశ్వతమని తెలిపారు . నిర్ణయాలు తీసుకునే సమయంలో సమాజంలోని చిట్టచివరి వ్యక్తిని, నిరుపేదల ప్రయోజనాలనూ పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. అప్పుడే అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందరికీ అందుతాయన్నారు. కార్యాలయాలకు మాత్రమే పరిమితం కాకుండా నిత్యం ప్రజలతో మమేకం కావాలని ఉద్బోధించారు.

## రాష్ట్రానికే హక్కు

(మూడవ పేజీ తరువాయి)

రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న వైఖరినే సమర్థిస్తూ, గతంలో ఇచ్చిన ప్రతికూల ఉత్తర్వులను కోర్టు రద్దు చేసిందని రంగారెడ్డి జిల్లా డిఎఫ్ఒ రోహిత్ గోపిడి ఒక ప్రకటనలో తెలిపారు.మూడు రోజుల పాటు సాగిన విచారణ అనంతరం, సర్వే నెం.201/1లో ఉన్న సుమారు 102 ఎకరాల భూమి గుర్రంగూడ రిజర్వ్ ఫారెస్ట్‌లో భాగమేనని, అది రాష్ట్రప్రభుత్వ అటవీ భూమేనని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. నోటిఫై చేసిన అటవీ భూములపై చాలా ఆలస్యంగా ప్రైవేటు హక్కుల పేరిట దాఖలు చేసే దావాలు చట్టబద్ధంగా లేవని కూడా కోర్టు తేల్చిచెప్పింది.అటవీ భూములు జాతీయ సంపదని ఈ సందర్భంగా కోర్టు మరోసారి గుర్తు చేసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 48ఏ, 51ఏ(జి) ప్రకారం అటవీ భూములను పరిరక్షించడం రాష్ట్ర ప్రభుత్వం యొక్క బాధ్యతని పేర్కొంది. అటవీ శాఖ తీసుకున్న చర్యలు అటవీ చట్టానికి, పర్యావరణ పరిరక్షణ సూత్రాలకు అనుగుణంగానే ఉన్నాయని స్పష్టం చేసింది. ఈ తీర్పుతో రిజర్వ్ ఫారెస్ట్ భూములను అక్రమ ఆక్రమణలు, చట్టవిరుద్ధ హక్కుల నుంచి కాపాడే విషయంలో అటవీ శాఖకు మరింత బలం చేకూరింది. అటవీ సంరక్షణ, పర్యావరణ సమతుల్యత, సుస్థిర అభివృద్ధి పట్ల తెలంగాణ ప్రభుత్వం చూపుతున్న నిబద్ధతకు ఇది బలమైన మద్దతుగా నిలిచింది. ఈ కేసులో రాష్ట్ర తరఫున సమర్థంగా వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది సి.ఎస్. వైద్యనాథన్, జస్టిస్ (రిటైర్డ్ చల్ల కొడండరామ్, అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి, అడ్వకేట్ ఆన్ రికార్డ్ కర్ణం శ్రావణ్ కుమార్‌లకు అటవీ శాఖ కృతజ్ఞతలు తెలిపింది. అలాగే జిల్లా అటవీ అధికారులు, డివిజనల్ అటవీ అధికారులు, రేంజ్ అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది అనేక సంవత్సరాలుగా చేసిన నిరంతర కృషి వల్లే ఈ కీలక తీర్పు సాధ్యమైందని పేర్కొంది.

## పండుగొచ్చింది

(మూడవ పేజీ తరువాయి)

మొత్తం 11 రోజుల పాటు ప్రతి రోజు మధ్యాహ్నం 1 గంట నుంచి రాత్రి 9 గంటల వరకు బుక్ ఫెయిర్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పుస్తక ప్రదర్శనకు సుమారు 10 లక్షల నుంచి 15 లక్షల మంది పుస్తక ప్రియులు సందర్శిస్తారని, అందుకు తగిన ఏర్పాట్లు చేశామన్నారు. 38వ హైదరాబాద్ బుక్‌ఫెయిర్‌కు ప్రజాకవి అందెశ్రీ ప్రాంగణంగా నామకరణం చేశామని చెప్పారు. ఈ యేడాది ప్రత్యేకంగా 'పుస్తక స్ఫూర్తి పైలాన్' అనే ఎనిమిది అడుగుల స్తూపాన్ని ఏర్పాటు చేస్తున్నామని, పుస్తక పఠనాన్ని ప్రజల్లోకి, సాహిత్యకారుల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు సింబాలిక్‌గా ఈ పైలాన్‌ను నిలుస్తుందని అన్నారు. గౌరవ అతిథులుగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి, ఎమ్ఎల్‌సి కోదండరాం, కె. రామచంద్రమూర్తి, రమా మెల్కొటే, తెలంగాణ రాష్ట్ర బాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు ఏనుగు నరసింహారెడ్డి, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డా.రియాజ్ ప్రారంభోత్సవ సభలో పాల్గొంటారని తెలిపారు. బుక్ ఫెయిర్ జరిగే 11 రోజుల పాటు ప్రతి రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు బాలోత్సవ కార్యక్రమం, సాయంత్రం 5 గంటల నుంచి 6 గంటల వరకు భాషా సాంస్కృతిక శాఖ వారిచే సాంస్కృతిక కార్యక్రమాలు, సాయంత్రం 6 గంటల నుంచి 9 గంటల వరకు 'పుస్తక స్ఫూర్తి' కార్యక్రమాలు మూడు సెషన్లలో జరుగుతాయని తెలిపారు. మొదటి సెషన్‌లో ప్రముఖుల సందేశాలు, మిగతా రెండు సెషన్లలో పుస్తకం విలువ, ప్రాముఖ్యత, సాహితీవేత్తల ఇష్టమైన పుస్తకాలపై చర్చలు ఉంటాయన్నారు. గత సంవత్సరం 300 మందికి పైగా సాహితీవేత్తలతో ఈ కార్యక్రమం నిర్వహించగా, ఈ సంవత్సరం కూడా అదే విధంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బుక్ ఫెయిర్ ప్రాంగణంలో పిల్లల కోసం ప్రత్యేకంగా గేమింగ్ జోన్ ఏర్పాటుతో పాటు పెద్దలు విశ్రాంతి తీసుకునేందుకు కుర్చీల ఏర్పాటు చేస్తున్నామని, అలాగే ఫుడ్ కోర్ట్, టాయిలెట్స్ తదితర సౌకర్యాలను కల్పిస్తున్నామని చెప్పారు.

### విద్యార్థులకు ఉచిత ప్రవేశం..

హైదరాబాద్ బుక్ ఫెయిర్‌లో ఈ సారి విద్యార్థులకు ఉచిత ప్రవేశం ఉంటుందని, విద్యార్థులు తప్పనిసరిగా ఐడి కార్డు తీసుకురావాలని సూచించారు. జర్నలిస్టులు, ప్రభుత్వ అధికారులు, సాహితీ మిత్రులు, రచయితల కోసం 20 వేల పాసులను కేటాయించినట్లు నిర్వాహకులు తెలిపారు. పుస్తకం గొప్పతనం చాటిచెప్పేందుకు డిసెంబర్ 24న లోయర్ ట్యాంక్ బండ్ నల్లపోచమ్మ ఆలయం నుంచి బుక్ ఫెయిర్ ప్రాంగణం వరకు 'బుక్ వాక్' నిర్వహిస్తున్నామని నిర్వాహకులు వెల్లడించారు.

## కాంగ్రెస్ ర్యాలీ ఉద్రిక్తం

(మూడవ పేజీ తరువాయి)

కార్యకర్తలు నిరసన ర్యాలీని చేపట్టారు. ఈ ర్యాలీని పోలీసులు గాంధీభవన్ గేట్ వద్దే అడ్డుకోవడంతో కొద్దిసేపు తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. దీంతో అక్కడే బైఠాయించిన కాంగ్రెస్ శ్రేణులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ జిందాబాద్..కాంగ్రెస్ పార్టీ జిందాబాద్ అంటూ నినాదాలు చేస్తూ బిజెపికి, ఇడికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహేశ్ కుమార్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ, సోనియా గాంధీ పై బిజెపి అక్రమ కేసు లు పెడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఢిల్లీ కోర్టు లో ఈడి వేసిన చార్జ్‌షీట్ ని కొట్టివేసిందన్నారు. నేషనల్ హెరల్డ్ పేపర్ స్వాతంత్రం నుండే ఉందన్నారు.. దేశ కోసం ఆస్తులను త్యాగం చేసిన కుటుంబం గాంధీ కుటుంబాన్ని కావాలనే బిజెపి వేధింపులకు గురి చేస్తుందన్నారు. .ఇదే అంశాన్ని మేము ప్రజలోకి తీసుకెళ్లేందుకే శాంతియుతం నిరసన ర్యాలీ చేపట్టామని తెలిపారు. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జీ మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ ఎప్పటికైనా సత్యమే గెలుస్తుందని నేషనల్ హెరల్డ్ పేపర్ కేసు విషయం లో అదే జరిగిందని, రేపు కూడా అదే జరుగుతుందన్నారు. నేషనల్ హెలర్డ్ పేపర్‌కు సంబంధించి బిజెపి ఏమి తెలియదని పేర్కొన్నారు.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at Plot No 302, Venkata Sai Towers, Nehrunagar, KHAMMAM 507 002 Telangana State. RNI TELTEL /2018/76759, **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com